Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 47 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం13-2-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375



# మృగంలా మారుతున్న మనిషి..!

- నేరాలు-ఘోరాలకు కారణం ఏంటి..?
- నేరాలు-ఘోరాలకు కారణం ఏంటి..?
- రక్తసిక్తమవుతున్న జీవితాలు..!
- పైకి రాముడు.. లోపల రాక్షసుడు..!
- నమ్మిన వాళ్లే టార్గెట్..!
- పసిపిల్లలను సైతం వదలని సైకోయిజం..!
- స్పందించే గుణాన్ని కోల్పోయిన మనసులు
- గగుర్పాటుకు గురి చేస్తున్న గణాంకాలు!
- నిత్యకృత్యంగా మారిన అమానుష ఘటనలు
- పాతికేళ్ల కుర్రాడి నుంచి యాభై ఏళ్ల బామ్మదాకా..!

మాయమైపోతున్నాడమ్మ..మనిషన్నవాడు.. మచ్చుకైనా లేడు చూడు మానవత్వం ఉన్నవాడు అంటూ ఓ కవి ఈ స్వార్థపూరిత సమాజాన్ని ఎండగడుతూ తన హృదయ వేదనను తెలియజేశాడు. నిజమే.. మనిషి మానవత్వాన్ని మరిచిపోతున్నాడు. క్షణికావేశంలో, అనుమానపు పొరల్లో, పేగుబంధాన్ని సైతం చూడలేని కర్కశత్వంతో ప్రవర్తిస్తున్నాడు మనిషి. సమాజంలో ఈ పోకడలు కారణాలేంటో చెప్పుకుందాం.. చిన్నప్పుడు ఎత్తుకుని చాక్లెటిచ్చిన తాతకు.. కసితీరా కత్తిపోట్లు, ఇంటికి రాగానే ఆప్యాయంగా అన్నం పెట్టే ఇల్లాలికి రోకటిపోటు.. ముద్దుముద్దుగా అమ్మా, నాన్నా అని పిలిచే కన్నపేగుకు ఒంటిపై అక్రమ సంబంధాల వాతలు..! ఏరా సిట్టింగ్కు రెడీయా అని పిలిచే దోస్త్కు ఆ కొద్దిసేపటికే భూమిపై నూకలు చెల్లు..! అంతా మనుషులే.. రోజూ మన మధ్య తిరిగే వాళ్లే.. పైకే నవ్వులు.. కడుపు నిండా కత్తులు.. ఎప్పుడు ఎవడు ఏ కారణంతో ఎవరిని అంతం చేస్తారో తెలియని మాయా ప్రపంచం..! అమ్మాయి కోసం ఒకడు.. ఆస్తి కోసం మరొకడు.. అక్రమసంబంధం మోజులో ఇంకొకడు.. మానవసంబంధాలను మారణహోమంలో ముంచేస్తున్నారు.




2

## ఉచితాలతో ప్రజలను పరాన్నజీవులుగా మారుస్తున్నారు.. సుప్రీం కోర్టు

- ఉచిత రేషన్‌తో పనులు చేయడం లేదు
- ఓటర్లను ఈ ఉచితాలతో ప్రలోభపెడుతున్నారు
- దీనిని కట్టడి చేయాల్సిందే
- ఈసీకి, కేంద్రానికి నోటీసులు జారీ చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ :** ప్రజలకు ఉచితంగా రేషన్ , డబ్బులు ఇవ్వడంతో వారు పని చేయడానికి ఇష్టపడటం లేదని.. ఇటువంటి ఉచితాలతో వారిని పరాన్న జీవులు గా మారుస్తున్నారని సుపీం కోర్టు ఫైర్ అయింది. ఎన్నికలకు ముందు ఓటర్లను ప్రలోభ పెడుతూ రాజకీయ పార్టీలు ఇచ్చే వాగ్దానాలు తీవ్రమైన సమస్య అని కామెంట్ చేసింది. దీన్ని ఎలా కట్టడి చేస్తారో సమాధానం చెప్పాలని కేంద్ర ఎన్నికల సంఘం , కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. పట్టణాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం

మిగతా 2లో

## తెలంగాణ కుంభమేళా.. నేటి నుంచి మేడారం మినీ జాతర షురూ..



సమ్మక్క సారక్క దేవతలు కొలువుదీరిన మేడారంలో మినీ జాతర సందడి మొదలైంది.. ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం నిర్వహించుకునే పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.. మేడారంతో పాటు అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఆచార సాంప్రదాయ పూజ నిర్వహిస్తున్నారు.. మినీ జాతర విశిష్టత ఏంటి..? ఎలాంటి పూజలు నిర్వహిస్తారు.? నాలుగు రోజుల వేడుక విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..రెండేళ్లకోసారి మేడారం మహా జాతర నిర్వహించడం ఆనవాయితీ% కానీ క్రమక్రమంగా మినీ జాతర కూడా భక్తుల తాకిడి పెరుగుతూ వస్తుంది.. ఈ నేపథ్యంలోనే మినీ జాతర కూడా ప్రాశస్త్యంలోకి వచ్చింది.. ఫిబ్రవరి 12, 13, 14, 15 తేదీలలో నాలుగు రోజుల పాటు మినీ జాతర నిర్వహిస్తున్నారు.. ఆదివాసీల

మిగతా 2లో




## ప్రధాని మోదీ విమానానికి ఉగ్ర బెదిరింపులు

- నాలుగు రోజుల విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ
- ఈ పర్యటనలో భాగంగా ఫ్రాన్స్, అమెరికాలను సందర్శించనున్న పీఎం

**ముంబయి :** ప్రధాని ఫ్లైట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరగవచ్చని తమకు సమాచారం వచ్చిందన్న ముంబయి పోలీసులు ఈ మేరకు ఫిబ్రవరి 11న ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చినట్లు వెల్లడి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. సోమవారం నాడు నాలుగు రోజుల విదేశీ పర్యటనకు ఆయన బయలుదేరి వెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రధాని ప్రయాణిస్తున్న విమానానికి ఉగ్ర బెదిరింపులు రావడం కలకలం

మిగతా 2లో

## మార్చి 8న మహిళా శంఖరావం.. ఎమ్మెల్సీ కవిత



- పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ కవిత
- శంఖారావం పోస్టర్ విడుదల

2లో

## ఎపిలో పెట్టుబడులకు అవకాశాలు ఎక్కువ: నారా లోకేష్




**అమరావతి:** ఎపిలో పెట్టుబడులకు సిఫి చైర్మన్ సుముఖత వ్యక్తం చేశారని మంత్రి లోకేష్ తెలిపారు. సిఫి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుతో లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో లోకేష్ మాట్లాడారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై సమావేశం

మిగతా 2లో




## 12వ తేదీ వచ్చినా ఇంకా జీతాలు చెల్లించలేదు

- హరీశ్ రావు

- హోంగార్డులకు ఇంకా జీతాలు చెల్లించలేదన్న హరీశ్ రావు
- 16 వేలకు పైగా హోంగార్డులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన
- వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్

2లో

## కారుణ్య నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



- కుటుంబ పోషణ కష్టమనుకునే వాళ్లకే కారుణ్య నియామకాల ఉద్యోగాలు ఇవ్వాలన్న సుప్రీంకోర్టు
- కుటుంబ జీవన ప్రమాణాలు తగ్గుతాయని ఉద్యోగాలు ఇవ్వకూడదని వ్యాఖ్య
- ఉద్యోగి సంపాదనపైనే కుటుంబం ఆధారపడినప్పుడు మాత్రమే ఇవ్వాలన్న సుప్రీం

2లో

## ఆర్మీపై అనుచిత వ్యాఖ్యలు.. రాహుల్ గాంధీకి లక్నో కోర్టు సమన్లు



- భారత్ జోడో యాత్ర సందర్భంగా ఆర్మీపై రాహుల్ వ్యాఖ్యలు
- సైన్యాన్ని రాహుల్ అవమానించారంటూ బీఆర్‌వో మాజీ డైరెక్టర్ ఫిర్యాదు
- మార్చి 24న తమ ఎదుట హాజరు కావాలని కోర్టు ఆదేశం

2లో

# మృగంలా మారతున్న మనిషి..!

పాతికేళ్ల కుర్రాడి నుంచి యాభై ఏళ్ల బామ్మదాకా అందరిలో విలనిజం వెర్రితలలు వేస్తోంది. అంతేకాదు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలకు కారణం ఏంటని.. దాని మూలాలను వెతుకుతూ వెళ్తే కనిపిస్తున్న అడ్రస్ 'ఇల్లు'. నానమ్మ కళ్లలో ఆనందం కోసం చెల్లెలి భర్తనే చంపేశారు. వయసుమళ్లిన తరువాత శాంతంగా, ప్రశాంతంగా ఉండాల్సిన నాయనమ్మే.. మనవళ్లకు పగను నూరిపోయడం వల్ల జరిగింది కాదా ఆ ఘోరం..! వంద మంది అమ్మాయిలను అనుభవించడమే లక్ష్యమట. ఆ టార్గెట్ మరిచిపోకుండా ఉండేందుకు ఏకంగా పచ్చబొట్టు పొడిపించుకున్నాడు ఛాతి మీద. అంతటి ఉన్మాదం ఎక్కడి నుంచి వచ్చి ఉంటుంది? ఢిల్లీలో నిర్భయపై జరిగిన ఘోరం గానీ, హైదరాబాద్‌లో దిశపై జరిగిన అఘాయిత్యం గానీ.. ఆ నేరం చేసిన వాళ్ల మానసిక స్థితి, వాళ్ల నేపథ్యం, పెరిగిన వాతావరణాన్ని అధ్యయనం చేసే అవకాశం రాలేదు గానీ.. ఒకవేళ తెలుసుకునే ప్రయత్నం చేసుంటే గనక.. ఆ మూలాలు వాళ్ల ఇంటి దగ్గరకే వెళ్తాయి. చెబితే ఆశ్చర్యం వేస్తుంది గానీ.. మానసిక వైద్యులు, విశ్లేషకులు ఈ నేరాలు-ఘోరాలకు కారణం ఏంటని అడిగితే మేజర్‌గా ఏం చెబుతున్నారో తెలుసా. పిల్లల ముందే భార్యాభర్తల గొడవలు, పిల్లల ముందే భార్యను అవహేళన చేయడాలు, ఇలాంటి పనులు మగపిల్లలు చేయొద్దు ఆడపిల్లే చేయాలని చెప్పడాలు, 'స్కూల్లో మీ పిల్లాడి ప్రవర్తన కాస్త భిన్నంగా ఉందని టీచర్లు చెప్పినా.. మగ పిల్లలన్నాక అలాగే గొడవ చేస్తారు' అని సమర్థించడాలు.. ఈ చిన్నచిన్న కారణాలే సమాజాన్ని దారి తప్పించిన అతిపెద్ద కారణాలుగా మారుతున్నాయని చెబుతున్నారు. అసలు.. హత్య చేయడానికి, అత్యాచారం చేయడానికి, కన్నవాళ్లనే చిదిమేయడానికి, కట్టుకున్నవాళ్లనే అంతమొందించడానికి.. వీటన్నింటికీ కారణాలున్నాయ్. మనిషి మృగంగా ఎప్పుడు, ఎందుకు మారతాడనడానికి కొన్ని లెక్కలున్నాయి.

ఆస్తి ఇవ్వలేదని తాతను పొడిచాడు. ఒక్కసారి కాదు 73 సార్లు పొడుస్తూనే ఉన్నాడు కసిగా. తల్లి అని కూడా చూడకుండా అడ్డొచ్చిన ఆమెపైనా కత్తితో పొడిచేశాడు. మనిషిలో మానవత్వం మాయమవుతోందని చెప్పడానికి ఇదే అతిపెద్ద నిదర్శనం. అసలు.. మానవత్వం మానవత్వం అని గొంతుచించుకుంటూ అరుచుకుంటూ వెళ్తున్నాం గానీ.. కనీసం పశుత్వం అయినా మనిషిలో ఉందా అనేదే అనుమానం. భార్యను ముక్కలుముక్కలుగా నరికి, కుక్కర్‌లో ఉడికించి, ఎముకలు పొడి చేసి, చెరువులో పడేశాడట. మనసులో ఎంత పశుత్వం ఉంటే అంత పనిచేయగలడు. మానిప్యులేటర్స్ అనే పదాన్ని ఈమధ్య క్రైమ్‌లో కూడా వాడుతున్నారు. సైకాలజిస్టులు క్యాటగరైజ్ చేసిన సైకో మెంటాలిటీస్.. ఈ మానిప్యులేటర్స్. ఎలా ఉంటారంటే వీళ్లు. మాటలతోనే మత్తుజల్లుతుంటారు.

పైకి ఎంత మంచివాళ్లుగా ఉంటారంటే.. 'రాముడు మంచి బాలుడు' అనే ట్యాగ్ లైన్ కూడా సరిపోదు. తన మాటలతో, తమ మంచితనంతో ఎదుటివాళ్లని మానిప్యులేట్ చేస్తుంటారు. ఎప్పుడు టెస్ట్ చేసినా సరే.. మంచితనం కారిపోతుంటుంది వాళ్ల నుంచి. మస్తాన్‌సాయి అలాంటివాడే అంటుంటారు సైకాలజిస్టులు. అవకాశం రానంత వరకు మంచితనమే పైకి కనిపిస్తుంది. అవకాశమే చేతుల్లోకి వచ్చిన క్షణాన రాక్షసత్వం బయటపడుతుంది. అలా మానిప్యులేట్ చేశాడు కాబట్టే ఆడపిల్లల జీవితాలతో మస్తాన్ సాయి ఆడుకుంటూపోయాడని చెబుతున్నారు మానసిక వైద్యులు. ప్రభాకర్ అనే సైకోమెంటాలిటీ ఉన్నవాడిని ఈ మధ్యే చూశాం. వంద మంది అమ్మాయిలే టార్గెట్ అట. ఎంత మానిప్యులేటర్ కాకపోతే.. అంతమందిని లక్ష్యంగా పెట్టుకుంటాడు. మాటలు, మంచితనాన్ని అడ్డుపెట్టి ఎంతమంది అమ్మాయిలను నమ్మించి మోసం చేసి ఉంటాడు. మీర్‌పేటలో భార్యను కిరాతకంగా చంపిన గురుమూర్తినే చూడండి. ఆ చుట్టుపక్కల ఎవరిని అడిగినా సరే.. 'అరె.. అతను చాలా మంచివాడే, ఇలా ఎలా చేశాడు, అసలు అంత దారుణమైన పని చేస్తాడని ఊహించనే లేదు' అనే చెప్పారంతా. హీ ఈజ్ ఆల్సో ఏ వెరీ గుడ్ మానిప్యులేటర్.

ఎదుటివారిని నమ్మించగలిగినప్పుడే మోసం చేయొచ్చు. అత్యంత దారుణాలు జరిగేది కూడా నమ్మిన వాళ్ల దగ్గరే. ఇంజినీరింగ్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఓ అమ్మాయిని.. తనపై నమ్మకం పెరిగేంతగా నటించాడు ఓ యువకుడు. ఇంట్లో ఫంక్షన్ ఉందని చెప్పి, ఆ అమ్మాయిని రప్పించాడు. ఇంట్లో ఫంక్షన్ జరగడం లేదని తెలిసినా సరే.. అక్కడే తన కాలేజీలో చదువుతున్న మరో యువకుడిని చూసి ఏం కాదులే అని నమ్మిందా అభాగ్యురాలు. ఆ నమ్మకమే, అలా నమ్మడం వల్లే ఆ తరువాత నరకం చూసింది. పిలిచిన వ్యక్తి ప్లస్ ఆ తోటి విద్యార్థి.. ఇద్దరూ బయట కాపలాగా ఉంటే.. మూడో వ్యక్తి వచ్చి అత్యాచారం చేశాడు. పైగా ఆ అరుపులు బయటకు వినించకుండా సౌండ్ బాక్సులు పెట్టారట. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో జరిగిందీ దారుణం.

ఇదనే కాదు.. చిన్న పిల్లలపై, మైనర్లపై అఘాయిత్యాలు చేసేది అలా నమ్మించే వాళ్లే. అన్న కదా, అక్కా అని పిలిచాడు కదా, బాబాయ్, పెదనాన్న, తాతే కదా అని నమ్మకంతో వెళ్లినందుకు ఎంతమంది ఆడపిల్లలు బలైపోతున్నారో. ఆ పశుప్రవృత్తికి కారణం.. 'విషయం బయటకు తెలిస్తే తమ పరువే పోతుందని స్వయంగా తల్లిదండ్రులే భయపడడం'. కామాంధుల బలం కూడా అదే. బయటకు చెప్పుకోలేరు అనే అస్త్రాన్ని ప్రయోగించి.. అయినవాళ్లనే, వావివరసలు మరిచి ప్రవర్తిస్తుంటారు.

కొన్ని గణాంకాలు కూడా ఉన్నాయ్. %చీజ=దీ%-2016 రిపోర్ట్ ప్రకారం మైనర్ బాలికలపై జరిగిన అత్యాచార కేసుల్లో.. 94 శాతం దోషులు ఆ కుటుంబానికి బాగా తెలిసిన వాళ్లు, దగ్గర వాళ్లే. ఆ దోషులలో 29 శాతం మంది ఇరుగుపొరుగు వాళ్లు, 27 శాతం పెళ్లి చేసుకుంటామని హామీ ఇచ్చిన వాళ్లు, 6 శాతం బంధువులు, మిగతా 30 శాతం ఆ కుటుంబానికి చాలా దగ్గరగా ఉండేవాళ్లు. సో, ఒక్కోసారి నమ్మకమే ప్రమాదకరం.

ఈ భూమ్మీద అత్యంత క్రూరమైన జంతువుగా మారగలిగేది ఒక్క మనిషి మాత్రమే. రెండు కాళ్లతో పుట్టి నాలుగు కాళ్ల జంతువుగా మారేది మనిషి ఒక్కడే. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఇద్దరు పసిపిల్లలను కొట్టిన తీరు చూసి.. వైద్యం చేసిన డాక్టర్లే కన్నీళ్లు పెట్టుకున్నారు. అంతలా కొట్టడానికి మనసెలా వచ్చిందని. పిల్లల్ని అలా కొట్టడానికి కారణం ఏంటో తెలుసా. వివాహేతర సంబంధం. తన వ్యవహారానికి పిల్లలు అడ్డొస్తున్నారని ఫోన్ ఛార్జర్ వైర్‌తో కొడుతుంటే.. చర్మం చిరిగిపోయి, రక్తం బయటకు చిమ్మింది. అక్కడితో ఆగలేదు. ఆ గాయాలపై కారం పూశారట. 9 ఏళ్ల బాలుడు అనుభవించిన టార్చర్ వింటే ఎవరికైనా కన్నీళ్లొస్తాయ్. ఆ బాలుడి చెల్లెలు.. వయసు ఐదేళ్లుంటాయి.. ఆ చిన్నారిని కూడా వాతలు తేలేలా కొట్టాడు. ఆ అడ్డమైన సంబంధానికి పిల్లలు అడ్డొస్తున్నారన్న కోపంతో చేసిన దుర్మార్గం ఇది.

'జాతివైరాన్ని మరిచిన జంతువులు' అని ఒక్కోసారి కొన్ని వీడియోలు చూస్తుంటాం. లేడిపిల్ల దగ్గరకు వచ్చినా సరే పులి ఏమీ చేయకుండా దాన్ని నాకుతూ ఉంటుంది ఆప్యాయంగా. అలాంటిది కడుపున పుట్టిన వారినే దయా దాక్షిణ్యాలు లేకుండా ప్రవర్తిస్తున్న తల్లిదండ్రులున్నారు. 14 ఏళ్ల కొడుకుపై పిడిగుద్దులు కురిపించాడో తండ్రి. ఛాతిపై తట్టుకోలేనంత తీవ్రతతో పిడికిలి బిగించి మరీ బాదాడు. అంత దెబ్బ తగిలితే పిల్లాడు ఉంటాడా. అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఇంత దారుణంగా ప్రవర్తించడానికి కారణం.. తన కొడుకు రాత్రి 8 అయినా ఇంటికి రాకపోవడం. 'నాన్నా స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ జరిగింది.. కాస్త ఆలస్యం అయింది' అని చెబుతున్నా వినకుండా కొట్టడంతో తొమ్మిదో తరగతి చదివే ఆ బాలుడు అక్కడికక్కడే చనిపోయాడు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్‌లో జరిగిందిది. గుంటూరులో ఆమధ్య బీటెక్ స్టూడెంట్ రమ్యను నడిరోడ్డుపై చంపేశాడో శాడిస్టు. చుట్టూ పదుల మంది ఉన్నారు. ఏ ఒక్కరూ ఆ దారుణాన్ని ఆపలేదు. పొట్టలో, గొంతుతో, పొత్తికడుపులో కసితీరా పొడుస్తుంటే.. జనం వేడుక చూసినట్టు చూశారు. ఆ సీసీటీవీ ఫుటేజ్ చూసినప్పుడు.. 'ఏం..మనిషిలో మానవత్వం పూర్తిగా చచ్చిపోయిందా' అనిపిస్తుంది. స్పందించే గుణాన్ని కోల్పోయిన మనసు రాయిలా మారిందా అనిపించిన సందర్భం అది. కత్తి ఎత్తినప్పుడే మానవత్వంతో స్పందించి ఉంటే రమ్య.. కనీసం గాయాలతో బయటపడి ఉండేది. ఏమైంది మనుషులకి. కళ్ల ముందు నిండు ప్రాణం పోతున్నా చలనం లేదెందుకని..!2023లో బాలాసోర్‌లో ట్రైన్ యాక్సిడెంట్ జరిగింది. దాదాపు 300 మంది చనిపోయారు ఆ ఘోర ప్రమాదంలో. ఎటు చూసినా మాంసపు ముద్దలు కనిపిస్తున్న ఆ సమయంలో.. ఒక ఊరుకు ఊరే తరలివచ్చి సెల్ ఫోన్లనే టార్చిలైట్లుగా మార్చి, గాయపడ్డవారిని వెనువెంటనే బైకుల మీద కూర్చోబెట్టుకుని దగ్గర్లోని ఆసుపత్రులకు తీసుకెళ్లారు. నిచ్చెనలు వేసుకుని రైల్లో ఇరుక్కున్న వారికి మంచినీళ్లిచ్చి, ఏం కాదు అని ధైర్యాన్నిచ్చారు. కనీసం 300 మంది పిల్లలను తమ పొత్తిళ్లలో పెట్టుకుని రాత్రంతా కాపాడారు. ఆ క్షతగాత్రులకు రక్తం ఇవ్వడానికి బాలాసోర్ యువకులు రాత్రంతా క్యూలో వెయిట్ చేశారు. ఆ ఫోటో దేశమంతా వైరల్ అయింది. ఇదీ మానవత్వం అంటే.బెంగుళూరుకు భారీ వరదలొచ్చిన సందర్భంలో.. ఓసారి అండర్ పాస్‌లోకి నీళ్లుచేరి అందులో కారు ఇరుక్కుపోయింది గుర్తుందా..! కారులో ఆరుగురు ఉంటే అప్పటికే ఒకరు చనిపోయారు. ఎవరైనా కాపాడండి అని చుట్టూ ఉన్నవాళ్లు అరుస్తున్నారు. ఓ జర్నలిస్ట్ తాడు కోసం వెతుకుతున్నాడు. ఆలస్యమవుతున్న ప్రతిక్షణం ప్రాణాపాయమే. ఆ సమయంలో.. తన చీరను విప్పి బాధితులను ఆదుకోడానికి అందించిందో ఇల్లాలు..! ఆ చీర సాయంతో ఐదుగురిని ప్రాణాలు కాపాడారు. ఇదీ మానవత్వం అంటే.1200కు గాను 1017 మార్కులు సాధించిన ఓ అమ్మాయి.. తన తల్లిని వెంట పెట్టుకుని అగ్రికల్చర్ యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం కోయంబత్తూరు వచ్చింది. కాని, తను వెళ్లాల్సింది చెన్నైలోని క్యాంపస్‌కి. కోయంబత్తూర్-చెన్నై మధ్య దూరం 550 కిలోమీటర్లు. ఉదయం ఎనిమిదిన్నరకల్లా క్యాంపస్‌కి వెళ్లాలి. అప్పటికే సమయం ఉదయం ఏడు గంటలు. కనీసం మధ్యాహ్నం వరకు వెళ్తేగానీ అడ్మిషన్ దొరకదు. అందునా, ఆరోగ్యం బాగోలేని తల్లి, ఖర్చులకు కూడా డబ్బుల్లేని పేదరికం. ఆ సమయంలో మార్నింగ్ వాకింగ్ చేస్తున్న కొందరేం చేశారో తెలుసా..!

అప్పటికప్పుడు తలా కొంత పోగేసి ఫ్లైట్ టికెట్స్ బుక్ చేశారు. అందులో ఒకరు తినడానికి టిఫిన్ తెచ్చారు. ఆ యూనివర్సిటీ రిజిస్ట్రార్ తనకు తెలుసంటూ ఒకాయన ముందుకొచ్చి.. ఫలానా విద్యార్థిని ఆలస్యంగా వస్తుంది, అనుమతించండి అని రిక్వెస్ట్ చేశాడు. మరొకరు ఎయిర్‌పోర్టుకు కారు అరేంజ్ చేశారు. గంటన్నరలో చెన్నైలో దిగగానే.. వాళ్లను రిసీవ్ చేసుకోడానికి మరో కారును ఏర్పాటు చేశారు. 12.15 గంటల కల్లా యూనివర్సిటీకి చేర్చారు. ఇదీ మానవత్వం అంటే. ఈ లోకంలో మానవత్వం బతికే ఉంది. కాని, బతికున్న ఆ మానవత్వాన్ని చేజేతులా పీకపిసికి చంపేస్తున్నాడు మనిషి.

తెలంగాణనే చూద్దాం. ఒక్క ఏడాదిలోనే కుటుంబ కలహాలతో 229 హత్యలు జరిగాయి. వివాహేతర సంబంధాల కారణంగా 102 హత్యలు, చిన్నచిన్న గొడవల కారణంగా 82, ఆర్థిక వివాదాలతో 53 హత్యలు జరిగాయి. గతేడాది మహిళలపై జరిగిన నేరాలే.. 19వేల 922. వీటిలో సగం వరకట్న వేధింపులే. ఇక అత్యాచార కేసులలో 99.2 శాతం నిందితులు బాధితులకు తెలిసినవారే చేశారంటున్నారు తెలంగాణ పోలీసులు.

ఓవైపు.. కఠిన శిక్షలు ఉన్నా, మరణశిక్షలు విధిస్తున్నా సరే.. ఈ అత్యాచారాలు మాత్రం ఆగడం లేదు. 2012లో నిర్భయ ఘటన జరిగాక.. అత్యాచారాలకు అత్యధికంగా మరణశిక్ష కూడా విధించొచ్చు అంటూ చట్టంలో మార్పులు చేశారు. ఈ శిక్షతో నేరస్తులు భయపడిపోతారని అనుకున్నారంతా. కానీ జరిగిందేమిటో తెలుసా. %చీజ=దీ% రిపోర్ట్స్ ప్రకారం.. 2015లో 34వేల 651 అత్యాచార కేసులు, 2016లో 38వేల 947 అత్యాచార కేసులు రిజిస్టర్ అయ్యాయి. 2012లో.. అంటే నిర్భయ ఘటన జరిగిన ఏడాదిలో.. 24వేల 923 సంఘటనలే జరిగాయి. అంటే.. ఉరిశిక్ష పడుతుందన్న భయం కూడా లేదని తేలిపోయింది. పైగా ఇలా అత్యాచార బాధితుల్లో ఎక్కువగా పిల్లలే ఉన్నారు. పోక్సో లాంటి పవర్‌ఫుల్ చట్టం ఉన్నప్పటికీ.. కేవలం 3 శాతం కేసులలో మాత్రమే నేరాలుగా నిరూపించగలిగారు. %చీజ=దీ% రిపోర్ట్ ప్రకారం.. 2016లో పిల్లలపై అత్యాచారాలకు సంబంధించి 64వేల 138 కేసులు పోక్సో చట్టం కింద నమోదైతే.. కేవలం 3 శాతం కేసులనే నిరూపించగలిగారు. నేరమే నిరూపించలేకపోయినప్పుడు ఎవరిని ఉరి తీస్తారు?ఒకప్పుడు హత్య జరిగితే అదో సంచలనం అయ్యేది. అత్యాచారం జరిగితే.. ఎటు పోతోంది సమాజం అని నిలదీసే రోజులు కనిపించేవి. మరి ఇప్పుడు. హత్య జరిగిందన్న వార్త సర్వసాధారణ విషయంగా మారింది. అత్యాచార ఘటనలను సైతం లైట్ తీసుకుంటున్న రోజులొచ్చాయి. ఢిల్లీలో, కోల్‌కతాలో, హైదరాబాద్‌లో జరిగిన అమానుష ఘటనల విషయంలో తప్ప.. మిగతా వాటిని పెద్దగా లెక్కలోకి తీసుకోవడం లేదు జనం. సందర్భం ఏదైనా కావచ్చు గానీ.. సమాజంలో కొందరు మనుషులు మాత్రం మానవత్వం మరిచిపోతున్నారు. బంధాలు, బంధుత్వాలు మరిచి, అనుబంధాలు, అప్యాయతలను పక్కనపెట్టి పశువుల్లా కిరాతకంగా వ్యవహరిస్తున్నారు.క్షణికావేశంలో కట్టుకున్న భార్యను చంపేస్తున్నాడు భర్త. తన సుఖానికి అడ్డొస్తున్నాడని భర్తనే హత్య చేయిస్తోంది ఓ భార్య. తండ్రి చనిపోతే ఆ ఉద్యోగం వస్తుందని కనిపెంచిన నాన్ననే చంపేస్తున్న కొడుకులు, కూతుళ్లు కూడా ఉన్నారు ఈ సమాజంలో. ఆస్తి కోసం కొందరు, వృద్ధులైన తల్లిదండ్రులను పెంచలేక మరికొందరు.. పిల్లలే వాళ్లని కాటికి పంపుతున్నారు. మానవ విలువలు ఏ స్థాయిలో పతనమయ్యాయో చెప్పడానికి ఈ రెండు మూడు నెలల్లో జరిగిన ఘోరాలు చూసినా చాలు.. అర్థమైపోతుంది. మద్యం మత్తులో కొందరు, డ్రగ్స్‌కు బానిసై మరికొందరు, క్షణికావేశం, పథకం ప్రకారం హత్యలు చేసి తమలోని మృగత్వాన్ని చాటుకుంటున్నారు.వీటన్నింటికీ కారణం ఏంటని అడిగితే.. కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవడమే అనే సమాధానమే ప్రధానంగా వినిపిస్తోంది. పిల్లల్ని పెంచే పద్ధతిలోనే ఏదో లోపం జరుగుతోంది. అటుపైన ప్రతి ఇంట్లోకి వేగంగా దూసుకొచ్చిన ఇంటర్నెట్. ఏ నేరం ఎలా చేయాలో, ఎలా చేస్తే తప్పించుకోవచ్చో చెప్పే సినిమాలు సెల్‌ఫోన్ నిండా ఉన్నప్పుడు.. టెస్టోస్టెరాన్ స్థాయిని పెంచే ఘాటైన వీడియోలు కళ్లముందే కదలాడుతున్నప్పుడు.. ఇక నేరాలు జరక్కుండా ఉంటాయా? అయినా లోపం.. ఇంటర్నెట్‌తో, రెచ్చగొట్టే వీడియోలది మాత్రమే కాదు. సమాజాన్ని ముందుకు తీసుకెళ్తున్న తీరులోనే లోపం ఉంది. యూరప్‌లోని కొన్ని దేశాల్లో జైళ్లనే ఎత్తేశారు. కారణం.. అక్కడ నేరాలు జరక్కపోవడమే. అంటే ఏంటీ అర్థం. మనిషి సంతృప్తిగా జీవించినప్పుడు, ఆ మనిషి సంతృప్తికరంగా జీవించేలా ప్రభుత్వాలు సమాజాన్ని నిర్మించినప్పుడు మాత్రమే నేరాల కట్టడి సాధ్యం. ఉరివేయాలి, మెడలు కోయాలి, బహిరంగంగా తగలబెట్టాలి.. ఇలాంటి శిక్షలు సైతం మనిషిని మార్చలేవు. సో, సమాజం మారాలంటే.. అటు ప్రభుత్వాలు కూడా జీడీపీ ఆధారంగా కాకుండా హ్యాపీనెస్ ఇండెక్స్ కొలమానంగా పాలించాలంటున్నారు విశ్లేషకులు. మరి.. అలాంటి రోజులు ఎప్పుడొస్తాయో, ఎప్పుడు చూస్తామో..!

## తెలంగాణ కుంభమేళా.. నేటి నుంచి

# మేడారం మినీ జాతర షురూ..

ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి జాతర ప్రారంభించారు.. బుధవారం మేడారంతో పాటు, అనుబంధ గ్రామాలు, ఆలయాలలో ఊరుకట్టు నిర్వహిస్తారు.. ఆలయాలు శుద్ధిచేసి ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజలు నిర్వహిస్తారు.. మేడారం గ్రామంలోని సమ్మక్క ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆదివాసీల వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, వివిధ రకాల ధాన్యం తీసుకొచ్చి వనదేవతలకు సమర్పిస్తారు.. నిర్వహించారు..అనంతరం ఆదివాసి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహిస్తారు. అదే సమయంలో కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయంలోనీ పూజారులు గద్దెల ప్రాంగణానికి చేరుకొని సాంప్రదాయ పూజలు, మొక్కులు చెల్లిస్తారు.. కొండాయిలోని గోవిందరాజు ఆలయంలో, పూనుగొండ్లని పగిడిద్దరాజు ఆలయంలో కూడా అదే సమయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అదేవిధంగా బయ్యక్కపేట లో సమ్మక్క పూజారులు ఆదివాసి ఆచార సాంప్రదాయ పూజ నిర్వహిస్తారు. మరోవైపు నాయకపోడు పూజారులుకూడా ఘట్టమ్మ గుట్ట ఆనవాయితీ ప్రకారం పూజలు నిర్వహిస్తారు. అదే సమయంలో పొలిమేర దేవతలకు కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**బూడిద గుమ్మడితో బోలెడు లాభాలు..!**

**ఇలా వాడితే ఆ సమస్యలన్నీ పరార్..** అయితే రెండేళ్లకోసారి జరిగే మహా జాతరకు ఏమాత్రం తీసుకోకుండా మినీ జాతరకు కూడా భక్తులు దారపడుతున్నారు.. నాలుగు రోజులపాటు జరిగే ఈ వేడుకకు 25 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనాలు వేసిన అధికారి అంతరంగం అందుకు తగిన ఏర్పాటు చేశారు.. ప్రత్యేక బస్సు సౌకర్యం కూడా మినీ జాతర కల్పిస్తున్నారు.. విఐపిలు, వివిఐపీలు కూడా మినీ జాతరకు పోటెత్తే అవకాశాలు ఉన్న నేపద్యంలో కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లు చేశారు..

## ఆర్మీపై అనుచిత వ్యాఖ్యలు..

# రాహుల్ గాంధీకి లక్నో కోర్టు సమన్లు

**న్యూఢిల్లీ:** భారత ఆర్మీని అవమానించేలా వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై నమోదైన కేసులో లక్నో లోని ప్రత్యేక ఎంపీ-ఎమ్మెల్యే కోర్టు సమన్లు జారీచేసింది. మార్చి 24న తమ ముందు హాజరు కావాలని రాహుల్‌ను ఆదేశించింది. 'భారత్ జోడో యాత్ర సందర్భంగా డిసెంబర్ 2022లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ భారత ఆర్మీని అవమానించేలా వ్యాఖ్యలు చేశారని బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ ఫిర్యాదు చేశారు.

రాహుల్ గాంధీ తన వ్యాఖ్యలతో భారత ఆర్మీని అవమానించారని శ్రీవాస్తవ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జాతీయ సరిహద్దులను కంటికి రెప్పలా కాపాడుతున్న ఆర్మీపై రాహుల్ వ్యాఖ్యలు తగవని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో అడిషనల్ చీఫ్ జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ (ఏసీజేఎం) కోర్టు రాహుల్‌కు తాజాగా సమన్లు జారీ చేసింది. 2022 డిసెంబర్ 9న రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడుతూ.. చైనా గురించి మీడియా తనను ఏమీ అడగదని తన స్నేహితుడితో పందెం కట్టానని పేర్కొన్నారు. 2 వేల చదరపు కిలోమీటర్ల భారత భూమిని ఆక్రమించిన దేశం గురించి, మన సైనికులను చంపిన దేశం గురించి, అరుణాచల్ ప్రదేశ్‌లో మన సైనికులపై దాడి చేస్తున్న దేశం గురించి 'ప్రెస్' తననేమీ అడగదని పేర్కొన్నారు. తాను చెప్పింది నిజమేనని, దేశం గమనిస్తోందని, వేరేలా ఆలోచించవద్దని రాహుల్ పేర్కొన్నారు.

రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. సైన్యం కూడా తీవ్రంగా స్పందించింది. 2022 డిసెంబర్ 12న రాహుల్ వ్యాఖ్యలపై ఆర్మీ స్పష్టత నిచ్చింది. చైనా ఆర్మీ అరుణాచల్ ప్రదేశ్‌లోకి అక్రమంగా ప్రవేశించిందని, ఇండియన్ ఆర్మీ దానిని బలంగా తిప్పకొట్టిందని పేర్కొంది.

## ప్రధాని మోదీ విమానానికి

# ఉగ్ర బెదిరింపులు

సృష్టించింది. మోదీ ఫ్లైట్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరగవచ్చని తమకు సమాచారం వచ్చినట్లు ముంబయి పోలీసులు తెలిపారు. "ఫిబ్రవరి 11న ముంబయి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. విదేశీ పర్యటనలో ఉన్న మోదీ విమానంపై ఉగ్రదాడి జరగొచ్చని ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించాడు. సమాచారంలో ఉన్న తీవ్రత దృష్ట్యా మేం వెంటనే ఇతర దర్యాప్తు సంస్థలను అప్రమత్తం చేశాం. ఆ ఫోన్ కాల్ చేసిన వ్యక్తి ఎవరనే విషయమై దర్యాప్తు చేస్తున్నాం" అని ముంబయి పోలీసులు చెప్పారు. ఇక పోలీసులు తమ దర్యాప్తు తర్వాత ఫోన్ చేసిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అయితే, అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని, దీనిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా, మోదీ ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. ఈరోజు కృత్రిమ మేధ కార్యాచరణ సదస్సులో ఆయన పాల్గొననున్నారు. ఈ సదస్సు ముగిసిన అనంతరం ప్రధాని అమెరికా వెళతారు. రెండు రోజుల యూఎస్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ట్రంప్ ను ప్రధాని కలవనున్నారు.

## ఉచితాలతో ప్రజలను పరాన్నజీవులుగా

# మారుస్తున్నారు.. సుప్రీం కోర్టు

కల్పించాలని కోరుతూ పలువురు సుప్రీం కోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ పిటిషన్ జస్టిస్ బీఆర్ గవాయ్ , జస్టిస్ అగస్టీన్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం నేడు విచారణ చేపట్టిన సందర్భంలో ఉచిత స్కీమ్ లపై కీలక కామెంట్స్ చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత వాగ్దానాలతో ఓటర్లను ప్రలోభ పెడుతున్నాయని, ఇది ప్రజాస్వామిక విలువలను విఘాతం కలిగిస్తున్నదంటూ వ్యాఖ్యానించింది

సుప్రీం కోర్టు. ఉచితాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలు ఉచితాలు ప్రకటించడాన్ని ధర్మాసనం తప్పుబట్టింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టులో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఉచిత రేషన్, ఉచితంగా నగదు అందుతున్నందున ప్రజలు పనిచేయడానికి ఇష్టపడడం లేదని వ్యాఖ్యానించింది. ఉచితాలతో ప్రజలు ఏ పని చేయకుండానే ఆహారం, డబ్బు సంపాదిస్తున్నారన్న ధర్మాసనం పేర్కొంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచి విషయమే కానీ వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలని తెలిపింది. పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉందని, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరిస్తున్నామని అటార్నీ జనరల్ ఆర్ వెంకటమరణి ధర్మాసనానికి వివరించారు. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పని చేస్తుందని తెలిపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తరువాత విచారిస్తామని వాయిదా వేసింది.

## కారుణ్య నియామకాలపై

# సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కారుణ్య నియామకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఉద్యోగం లేకపోతే కుటుంబం గడవడం కష్టమనుకునే వాళ్లకే కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని వ్యాఖ్యానించింది. అవసరాలకు కనీస డబ్బు కూడా లేని వాళ్లకే ఈ ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపింది. అంతేకానీ... మరణించిన ఉద్యోగి కుటుంబ జీవన ప్రమాణాలు తగ్గిపోతాయనే కారణంతో ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పింది. మరణించిన ఉద్యోగి సంపాదనతోనే కుటుంబం నడుస్తున్న పరిస్థితుల్లోనే కుటుంబ సభ్యుల్లోని అర్హులకు ఉద్యోగం ఇవ్వాలన్నది కారుణ్య నియామక ఉద్దేశమని తెలిపింది. ఓ పిటిషన్ పై విచారణ సందర్భంగా ఈమేరకు జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాల ధర్మాసనం అభిప్రాయపడింది.

వివరాల్లోకి వెళితే... కెనరా బ్యాంక్ లో పని చేస్తున్న ఒక ఉద్యోగి పదవీ విరమణ కంటే ముందు 2001లో మరణించారు. కారుణ్య నియామకం కింద తనకు ఉద్యోగం ఇవ్వాలంటూ ఆయన కుమారుడు అజిత్ కుమార్ దరఖాస్తు చేసుకున్నారు. అయితే బ్యాంకు ఉన్నతాధికారి దాన్ని తిరస్కరించారు. దీన్ని సవాల్ చేస్తూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఆయనకు 2 నెలల్లోగా ఉద్యోగం ఇవ్వాలని, రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో బ్యాంకు అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ సమయంలో సుప్రీంకోర్టు ఆ వ్యాఖ్యలు చేసింది.

# 12వ తేదీ వచ్చినా ఇంకా జీతాలు చెల్లించలేదు: హరీశ్ రావు

**హైదరాబాద్:** ఈ నెలలో 12 రోజులు గడుస్తున్నా హోంగార్డులకు ప్రభుత్వం జీతాలు చెల్లించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ప్రభుత్వ తీరు వల్ల రాష్ట్రంలోని 16 వేలకు పైగా హోంగార్డులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు. పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని చెప్పారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా వాతలు అని ఎద్దేవా చేశారు. హోంగార్డులకు ఇంత వరకు జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని హరీశ్ రావు విమర్శించారు. చేతిలో చిల్లిగవ్వలేక హోంగార్డులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంకు వాళ్లు ఫోన్లు చేసి నిలదీసే పరిస్థితి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోందని చెప్పారు. దీనికి ముఖ్యమంత్రి ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన కాదని, ప్రజా వ్యతిరేక పాలన అని అన్నారు. హోంగార్డులకు వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఎపిలో పెట్టుబడులకు

# అవకాశాలు ఎక్కువ: నారా లోకేష్

జరిపామన్నారు. ఎపిలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మంత్రి లోకేష్ వివరించారు. దీంతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై సిఫీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజుకు వివరణ ఇచ్చామన్నారు. నూతన ఐటి పాలసీల తీసుకొస్తామని లోకేష్ స్పష్టం చేశారు.

## మార్చి 8న మహిళా


# శంఖరావం.. ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్‌తో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరాపార్కు వద్ద మహిళా శంఖారావం నిర్వహిస్తున్నట్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన జాగృతి సమావేశంలో మహిళా శంఖారావం పోస్టర్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకా గాంధీలను తీసుకొచ్చి ఆరు గ్యారంటీల పేరుతో హామీలు ఇప్పించారని, మహిళలకు నెలకు ₹2,500 ఇస్తామని చెప్పి ఇప్పటిదాకా ఒక్కొక్కరికి 35వేల రూపాయలు బాకీ పడ్డారన్నారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్ చేసి అమలు చేయనందుకు ప్రజలు ప్రశ్నిస్తారని తెలిసి భయంతో పారిపోయి రాహుల్ గాంధీ వరంగల్ పర్యటన రద్దు చేసుకున్నారని విమర్శించారు.

**ఏ ఒక్కటీ అమలు చేయడం లేదు..** కేసీఆర్ హయాంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చారని, మహిళలకు పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆడబిడ్డల అభివృద్ధి సంగతేమో గాని భద్రత కూడా కరువైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన సీసీ కెమెరాల్లో 70శాతం పనిచేయడం లేదన్నారు.ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు 18ఏళ్లు నిండిన ఆడబిడ్డలకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదన్నారు. మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు నిర్వహిస్తున్న మహిళా శంఖారావం సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.

## ఎడిటోరియల్

# బహుజనుల మద్దతు కోసం పిల్లిమొగ్గలు



బహుజనులను మురిపించడానికి బిజెపి ఎన్ని పిల్లిమొగ్గలేసినా అదంతా పైపై నాటకమే. ఎందుకంటే ఆ పార్టీ పుట్టుకతోనే కింది కులాలకు వ్యతిరేకం. అది దేశంలోని హిందూ మత ఛాందసులకు ప్రతినిధి. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థను సమర్థించి, దాన్ని కాపాడుతూ తమ పబ్బం గడుపుకునే వర్గాల కూటమి. ఆ మాటకొస్తే అదొక్కటే కాదు, దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్ని అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. తమకున్నంత జ్ఞానం, సమర్థత కింది కులాల వారికి ఉండదనే అహంకారం ఉన్నత కులాలకు ఉంటుంది. అందుకే నాయకత్వమైనా, పెద్దరికమైనా ఎన్నడూ చేజారిపోనీయరు. విగ్రహ స్థాపనలైనా, విప్లవ పోరాటాలైనా తమతోనే సాధ్యమనే ధోరణి సాగుతున్నది.

ఈ మధ్య ఓ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర శాఖకు అధ్యక్ష పదవిని మాదిగ వ్యక్తికి అప్పగిస్తే అదో గొప్ప త్యాగానికి సంకేతంగా ప్రచారం అవుతోంది. అంటే ఇప్పటికీ తక్కువ కులాల్లో కొన్ని జాతులు ఎంత వివక్షను అనుభవిస్తున్నాయో తెలుస్తోంది. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా.. పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశంలోని బిసిలు, దళితులు తమ జాతులకు చెందిన నేతల ఆధ్వర్యంలో విడి ఉద్యమాలు మొదలు చేశారు. ఇవే తమ వాస్తవ యుద్ధ క్షేత్రాలు అన్నట్లుగా ఆయా జాతుల ఉద్యోగులు, యువత వాటికి సంపూర్ణ మద్దతు నిలుస్తున్నారు. బిసి, దళిత సంఘాలకు ఇంధనం వీరే. వారి శ్రమ ఒక కొలిక్కి వచ్చే రోజులు కూడా ముందుకు వచ్చాయి. బిసిలు కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు.వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల గణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోదీ ఎన్నికల ప్రచార వేదికపై మంద కృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోబడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదు. వాటిని నెరవేర్చే ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి లేదు. పైగా వారిని ఎదగకుండా ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న దుర్బుద్ధి కూడా ఉంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. ఏళ్లుగా దేశంలోని వెనుకబడిన వర్గాలు జనాభా లెక్కల్లో 'కులం' కూడా చేర్చాలని కోరుతున్నారు. అసలు దేశంలో బిసిలు ఎందరున్నారో తెలియదానికైనా లెక్కించండి అని కోరుతున్నారు. దానికి అగ్రకులాలు అడ్డుపడుతున్నాయి. కులాల లెక్కలు దేశాన్ని ముక్కలు, చెక్కలు చేస్తాయని అగ్రకుల హిందువులు కొత్త రాగం అందుకుంటున్నారు. కుల గణన అడిగేవారిని దేశ విచ్ఛిన్నకర శక్తులుగా ప్రచారం చేస్తున్నారు. దీనివల్ల క్యాస్ట్ ఫీలింగ్ పెరుగుతుందని, మనుషుల మధ్య అఘాతం ఏర్పడుతుందని కొత్తగా గోడలు కడుతున్నారు. పదేళ్లకు ఒకసారి జరిగే జనాభా లెక్కలు 2021 కోసం ముందుకు సాగడంలేదు. జనగణన జరిగినా అందులో కులం చేర్చే ప్రసక్తే లేదని కేంద్రంలోని పెద్దలందరూ అంటున్నారు. అలా ఎందుకు అని బిజెపిలోని బిసిలు ఎవరూ ప్రశ్నించడం లేదు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టింది. అది ఏ మేరకు చట్టబద్ధతతో, ఎన్ని విధాలుగా ఉపయోగపడుతుందో కాలమే చెప్పాలి. ఇప్పటికే ఓట్ల కోసం బిసి లెక్కలు వేసిన కర్ణాటక, బీహార్, ఏపి రాష్ట్రాలు బిసి జనాభాకు కొత్తగా చేసిందేమీ లేదు. కేంద్రం చొరవలేకుండా జనాభా లెక్కలకు విలువ లేదని రాష్ట్రాలకు కూడా తెలుసు. ఎస్సి రిజర్వేషన్లలో విభజనను రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తేటతెల్లం చేసింది. ఆగస్టు 2024లో సుప్రీం ఈ మాట చెప్పినా బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక్కటి కూడా ఈ దిశగా అడుగు ముందుకు వేయలేదు. తెలంగాణ ప్రభుత్వం అధ్యయన కమిటీని వేసింది. 60 రోజుల్లో దళిత ఉపకులాల లెక్కల నివేదిక ఇవ్వాలని అక్టోబర్ 2024లో ఏకసభ్య కమిషన్ నియమించింది.దాని ఫలితాలు ఇంకా రానట్టే ఉన్నాయి. అంత ఇష్టం లేని నాటక ఘట్టాలే.తెలంగాణలో బిసిలను, మాదిగలను దువ్వేందుకు బిజెపికి తగిన సమయం ఇదే. వాటి నేతలను తమ దారిలోకి తెచ్చుకోవాలి. రాజ్యాంగబద్ధంగా రాష్ట్రాలకు ఎస్సి రిజర్వేషన్లను ఉపకులాలకు పంచవచ్చని కోర్టు చెప్పింది. తెలంగాణ ఈ విషయంలో రెండు అడుగులు వేసింది కాబట్టి ఆయా నేతలతో వాటి అమలు కోసం ప్రభుత్వం ఒత్తిడి పెంచాలి అనే వ్యూహం బిజెపిది. అందుకే ఒకరికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి, మరొకరికి పద్మశ్రీ ఇచ్చింది. ఇప్పుడు ఈ ఇద్దరు నేతలు బిజెపి గొంతులే. వారిని కాంగ్రెస్ ప్రభుత్వం కుల నేతలుగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా భావిస్తుంది. వారి డిమాండ్ల సాధన బిజెపి ఖాతాలోకి వెళతాయి. అందుకే సమస్య పరిష్కారం కన్నా కయ్యాలు పెరిగే అవకాశం ఉంది.పద్మ పురస్కారాలకు తీసుకున్న ప్రజాస్వామ్య మేధావులు, రచయితలున్నారు. అయితే వారెప్పుడు తమను గౌరవించిన ప్రభుత్వం, పార్టీ గొప్పది అని వ్యాఖ్యానించలేదు. తమ బాటను మార్చుకోలేదు. ఉద్యమ నాయకులకు కూడా ఈ దృక్పథం ఉండాలి. ప్రభుత్వ సత్కారాన్ని స్వీకరించి, దాన్ని పొందడం వ్యక్తిగత విజయంగా, ఇచ్చిన వారికి తలొంచి బతికితే ఆ నాయకుడు లక్ష్యం నుంచి దారి తప్పినట్లే. ఒకరికి పద్మశ్రీ, మరొకరికి రాజ్యసభ పదవి కట్టబెడితే ఆయా నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాలకు లభించేదేమిటి? ఇవ్వాళ్ళ ఈ గౌరవాలు ఇచ్చిన ప్రభుత్వం తమ డిమాండ్లను కూడా సానుకూలంగా తీసుకుంటుందని నమ్మవచ్చా! కానీ అలా జరగదు, ఎత్తిన గొంతులను చల్లబరచడానికే ఇవన్నీ. మరి నాయకులకు ఆ మాత్రం తెలియదా అంటే వారికి అన్ని తెలుసు.. ఇన్నేళ్ల ఉద్యమ అనుభవంతో వారు అలసి ఇంతకన్నా ఏమి సాధించలేమని అనుకోవడమో లేదా మా శ్రమకు ఇంతే ఫలితం దక్కింది అని సంతృప్తి పడడమో అయి ఉండాలి. వారి మూడు, నాలుగు దశాబ్దాల పోరాటం అజరామరమే. అయితే, ఇప్పుడు బిసిలకు గాని, మాదిగలకు గాని వారి డిమాండ్లపై నిజాయితీగా పోరాడే కొత్త నాయకత్వం కావాలి.

# మణిపూర్‌ను చక్కదిద్దే ముఖ్యమంత్రి కావాలి!

మణిపూర్ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ ఎట్టకేలకు రాజీనామా చేశారు. రెండేళ్లుగా భయభ్రాంతులతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ఆ రాష్ట్ర ప్రజల జీవితంలో ఈ పరిణామం ఇప్పటికిప్పుడు ఎలాంటి మార్పునూ తీసుకురాకపోవచ్చు. శాంతిభద్రతలు ఇప్పటికిప్పుడు గాడిన పడకపోవచ్చు కానీ, హింసాయుత వాతావరణం నెలకొన్నచోట ఓ శాంతి సుమం విచ్చుకునేందుకు దోహదపడవచ్చు. నెల రోజుల క్రితం కొత్త సంవత్సరం వేళ రాష్ట్ర ప్రజలనుద్దేశించి బీరెన్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని పరోక్షంగా అంగీకరించారు. జరిగిన దానికి ప్రజలను క్షమాపణ కోరారే తప్ప రాజీనామా చేస్తాననే మాట ఆయన నోటి వెంట రాలేదు. మరి, నెల రోజులు గడిచేసరికి ఆయనలో ఇంత మార్పు ఎలా వచ్చినట్టు? దీనికి కారణాలు లేకపోలేదు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్ష కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది. అదే సమయంలో సొంత పార్టీ ఎంఎల్ఎలే తమ నేతపై కారాలు మిరియాలు నూరుతున్నారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే వారంతా విప్‌ను సైతం ధిక్కరించి, తీర్మానాన్ని గట్టెక్కించేందుకు కూడబలుక్కుంటున్నారని అధిష్ఠానానికి ఉప్పందడంతో ముఖ్యమంత్రి బీరెన్ సింగ్‌ను హుటాహుటిన దేశ రాజధానికి పిలిపించి, నయానా భయానా ఆయనను ఒప్పించి, రాజీనామా చేయించింది. లేకపోతే, మరికొంత కాలం ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగి ఉండేవారేమో. మరింత మంది అమాయకుల ప్రాణాలు అల్లర్లకు బలయ్యేవేమో! అన్నింటికీమించి బీరెన్ సింగ్‌పై ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆడియో క్లిప్పులు ఆయన ప్రతిష్ఠనే కాదు, ఆయనకు కొమ్ము కాస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రతిష్ఠను కూడా మంటగలిపాయి. ఆడియో క్లిప్పుల వ్యవహారాన్ని కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ సంస్థ సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్ళింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధాలను దోచుకునేందుకు మైతేయిలకు అవకాశమివ్వండంటూ బీరెన్ సింగ్ ఆదేశిస్తున్నట్లుగా వినబడిన ఆ ఆడియో క్లిప్పులు దేశ ప్రజానీకాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి.ఆ గొంతు అక్షరాలా బీరేన్ దేనంటూ హైదరాబాద్‌కు చెందిన ఒక ప్రముఖ ఫోరెన్సిక్ ల్యాబ్ ధ్రువీకరించినా, బీరేన్ న్యాయవాదులు అభ్యంతరం చెప్పడంతో సదరు ఆడియో క్లిప్పులను కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాలంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ పరిణామంతో బిజెపి అధిష్ఠానానికి పచ్చివెలక్కాయ గొంతులో పడినట్లయింది. రెండేళ్ళుగా జాతుల సమరంతో ఒక రాష్ట్రం అతలాకుతలమవుతున్నా చూసీచూడనట్లు, అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్న కమలనాథుల వైఖరిని రాష్ట్ర ప్రజలు ఈసడించుకుంటున్నారు. విదేశీ పర్యటనలపై ప్రధానికి ఉన్న మక్కువ మణిపూర్‌పై లేదని, గత రెండేళ్ల కాలంలో ఆయన ఒక్కసారి కూడా మణిపూర్‌ను సందర్శించకపోవడం గర్హనీయమని దుమ్మెత్తిపోస్తున్న విపక్షాలకు కమలనాథులు ఏం సమాధానం చెబుతారు? మణిపూర్‌లో విపక్షం అధికారంలో ఉండి ఉంటే, కేంద్ర ప్రభుత్వం ఇలా మిన్నకుండేదేనా?



2023 మే నెలలో మైతేయిలు, కుకీల మధ్య మొదలైన వైరం ఇప్పటివరకూ 250 మందికి పైగా బలిగొంది.సుమారు 60 వేల మంది నిరాశ్రయులై, సహాయక శిబిరాల్లో మగ్గుతున్నారు. వారి పిల్లలు చదువుసంధ్యలకు దూరమయ్యారు. ఇరు జాతులకు చెందినవారు బాంబులు, తుపాకులే కాదు, రాకెట్లు సైతం ప్రయోగిస్తూ సాధారణ జనజీవితాన్ని అల్లకల్లోలం చేస్తున్నా, అక్కడి ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తూ కూర్చోవడం తప్పించి, అల్లర్లను అణచివేయడానికి ఇదమిత్థంగా తీసుకున్న చర్యలేమీ లేవు. బీరెన్ సింగ్ చేత రాజీనామా చేయించారు సరే. ఇప్పుడు ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది కీలకమైన ప్రశ్న. ముఖ్యమంత్రి పదవిని చేపట్టేవారెవరైనా ప్రస్తుత సంక్షోభానికి చరమగీతం పాడగలిగే సత్తా ఉన్న నాయకుడై ఉండాలి. అల్లర్లకు కారణమైన ప్రధాన వర్గాల నేతలను చర్చలకు రప్పించడమే కాదు, రాజకీయ నేతలు, ప్రభుత్వాధికారులతోపాటు పౌరహక్కుల నేతలకూ చర్చలలో ప్రాతినిధ్యం కల్పించడం ముఖ్యం. అంతకంటే ముందు, ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్లనుంచి అపహరించిన, అక్రమంగా కూడగట్టుకున్న ఆయుధాలన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మైతేయిలు, కుకీల మధ్య సోదరభావం పాదుగొని, ఇకపై కలసిమెలిసి జీవించేందుకు అవసరమైన చర్యలు చేపడితే, నిరాశ్రయులైన ప్రజలు ధైర్యంగా స్వస్థలాలకు చేరుకోగలుగుతారు. మణిపూర్‌లో శాంతిసుమాలు విరబూసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది.

# సుస్థిర వ్యవసాయానికి కృత్రిమమేధ



అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారిని వెనక్కు పంపుతుంటే భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. దేశం లోకి చొరబడిన అక్రమవలసదారులను వెనక్కు పంపకుండా కాలయాపన చేస్తున్నారని సర్వోన్నత న్యాయస్థానం అసోం ప్రభుత్వంపై ఇటీవల ఆగ్రహించడం గమనార్హం. వారిని పంపించడానికి ముహూర్తం కోసం చూస్తున్నారా అని వ్యాఖ్యానించింది. 'వారి దేశం ఏదో మీకు తెలుసు. వారి చిరునామా ఏదో తెలిసేవరకు మీరు ఎలా వేచి ఉంటారు? వారు ఎక్కడికి వెళ్లాలో ఆ దేశం నిర్ణయించుకుంటుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వారిని వెనక్కు పంపే విషయంలో విదేశాంగ మంత్రిత్వశాఖ సహాయం కోరుతూ ఎందుకు ప్రతిపాదనను సమర్పించలేదని నిలదీసింది.అక్రమవలసదారులను వెనక్కు పంపడంలో అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చూసైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మేల్కోవాల్సిన అవసరం ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన వారు, అక్రమ వలసదారులు లక్షల సంఖ్యలో ఉన్నారు. అటువంటివారిలో 18,000 మంది భారతీయులున్నారని అమెరికా ప్రభుత్వం గుర్తించి వెనకుసుస్థిర వ్యవసాయానికి కృత్రిమమేధప్రపంచ జనాభా రానున్న 25 సంవత్సరాల్లో 20 శాతానికి పైగా పెరగనుంది. అనగా 2050 నాటికి ప్రపంచ జనాభా సుమారుగా 9.7 బిలియన్ల వరకు పెరుగుతుందని అంచనా. జనాభాకు సరిపడా ఆహార భద్రత కల్పించడం అత్యవసరం. పెరుగుతున్న జనాభా అనేక సమస్యలకు దారి తీస్తుంది, ముఖ్యంగా పట్టణీకరణ అధికమై, సహజ వనరులు తగ్గనున్నాయి. దీనికి తోడు వాతావరణంలో మార్పులు పంటల దిగుబడులు తగ్గుదలకు కారణమవుతున్నాయి. అంతేకాకుండా, ప్రపంచంలో పట్టణీకరణ పెరిగి, పట్టణాలకు ప్రజల వలస పెరిగింది. 2007వ సంవత్సరం నుంచి ప్రజల నివాసం గ్రామాల్లో కంటే పట్టణాల్లో నివసించడం అధికమైంది.2050 నాటికి దాదాపుగా 68 శాతం ప్రపంచ జనాభా పట్టణాల్లో నివసించబోతున్నారు. ఈ విధంగా ప్రజలు పట్టణాలకు వలస వెళ్లడం వల్ల వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకొనే వారి సంఖ్య తగ్గనుంది. మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన మొదటి దశాబ్దంలో సుమారు 70 శాతం దేశ జనాభా వ్యవసాయాన్ని జీవన వృత్తిగా కొనసాగించే వారు తరువాతి దశాబ్దాల్లో వ్యసాయాన్ని వృత్తిగా ఎంచుకునే వారి సంఖ్య 2020 నాటికి 51. 8 శాతానికి తగ్గింది. జాతీయ నమూనా సర్వే కార్యాలయం–కాలానుగుణ కార్మికశక్తి సర్వే ప్రకారం 2023– 24 సంవత్సరంలో ఈ సంఖ్య 46.1 శాతానికి చేరింది. రాబోయే దశాబ్దాల్లో పంటలు పండించే వారి సంఖ్య మరింత తగ్గనుంది. మారుతున్న సమాజానికి, పెరుగుతున్న జనాభా అవసరాలకు తగు ఆహార భద్రత కల్పించుటకు ఉన్నా వనరులను సమర్థవంతగా వినియోగించుకొవాలి. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో నూతన అడుగులు వేసి సుస్థిర వ్యవసాయం వైపు ముందుకు సాగాలి.వ్యవసాయ రంగంలో క్లిష్టత, వైవిధ్యత పెరగడం వల్ల అనునిత్యం నవీనీకరణకు కృషి చెయ్యాలి. నిరంతరం మారుతున్న వాతావరణ మార్పులకు, మారుతున్న పురుగుల, తెగుళ్లకు, పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయాన్ని నవీకరించాలి. అయితే వ్యవసాయ రంగం విశాలమైనది, దాని నవీకరించడానికి వ్యవసాయ రంగంలోని అనేక శాఖలు, విభాగాలు, పనిముట్లు, యంత్రాలు, వ్యవసాయ పద్ధతులు, సస్యరక్షణ విధానాలు, వాతావరణం, నూతన వంగడాలు లాంటి అనేక అంశాలను అనుసంధానం చెయ్యాలి. అంతేకాకుండా, మన దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతున్న ఉత్పాదకత ఆశించిన రీతిలో లభించడం లేదు. ఈ తరుణంలో, ఉత్పాదకతను పెంచాలంటే వున్న అన్ని రకాల వనరులను సమర్థవంతగా వినియోగించుకోవాలి. అందులోను సాంకేతిక వనరులను విస్తృతస్థాయిలో ఉపయోగించుకోవాలి. వ్యవసాయరంగంలోని బహుళ అంశాలను పునర్నిర్మిచడానికి కృత్రిమ మేధస్సు చాలా విధాలుగా తోడ్పడుతుంది.కృత్రిమ మేధస్సు మనుషుల మాదిరిగా తన తెలివితేటలను రకరకాల పనులకు వాడుకోగలదు. కృత్రిమ మేధస్సు స్వయంచాలక కార్యకలాపాలైన మాటలను గుర్తించడం, భాషను అర్థం చేసుకోగలడం, అనువాదించడం, చిత్రాలను విశ్లేషించడం, నిర్ణయాలు తీసుకోవడం, అర్థం చేసుకోవడం, నేర్చుకోవడం లాంటి మనిషి ఆలోచించి చేసే పనులను కృత్రిమ మేధస్సు యంత్రాల సహాయంతో ప్రదర్శించగలదు. అదే విధంగా, వ్యవసాయ రంగంలో నేలల ఆరోగ్యం, సాటిలైట్ చిత్రాలను, పంటల దిగుబడి, ఉత్పత్తి, వినియాగం, నాణ్యత పరిమాణాలు, భూముల రికార్డులు, పురుగులు తెగుళ్ల అంచనా, నిర్వహణ, మార్కెట్ వివరాలు, పంటల ధరలు, ఎగుమతి , దిగుమతులు ధరలు పురుగుల మందులు, రసాయనిక ఎరువులు వెదజల్లడానికి వీటి దుర్వినియోగాన్ని తగ్గించడానికి, సరైన రీతిలో నీటి పారుదలకు, స్వయం చాలక తెగుళ్ల నిఘా, వ్యవసాయ రంగంలోని పరిశోధన అభివృద్ధి లాంటి అనేక వ్యవసాయ సంబంధిత చారిత్రాత్మక, కాలానుగుణ సమాచారాన్ని కృత్రిమ మేధలోనే సహజ భాషా ప్రాసెసింగ్, యంత్ర అభ్యాసం, ఆర్టిఫిషల్ న్యూరల్ నెట్‌వర్క్, ఫేజ్ సిస్టం, వర్చువల్ రియాలిటీ, అగుమెంటి వేరియాలిటీ, లోతైన అభ్యాసం, ఇమేజ్ ప్రాసెసింగ్, ఇంటర్నెట్ అప్ థింకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కృత్రిమ మేధలోని సాంకేతికా విభాగాల ద్వారా సమగ్రంగా విశ్లేషించి నిర్వహించగలదు.అగ్రిఫుడ్ రంగంలో కృత్రిమ మేధ నూతన ఆవిష్కరణల లెక్కలు చూసినట్లైతే చారిత్రాత్మకంగా అమెరికా ముందంజలో ఉండగా, గడిచిన కొద్ది కాలంలో అగ్రిఫుడ్ రంగంలో పరిశోధన, అభివృద్ధిలో అత్యధిక అగ్రిఫుడ్ పేటెంట్లు ఆసియాలోని చైనా, జపాన్, భారతదేశం ముందజలో ఉన్నాయి. గడిచిన 20 సంవత్సరాల్లో అగ్రిఫుడ్ రంగంలో సుమారుగా 3.5 మిలియన్ల పేటెంట్ కుటుంబాల నూతన ఆవిష్కరణలు ప్రచురించబడ్డాయి. అగ్రిఫుడ్ రంగంలో, పురుగులు, తెగుళ్ల నిర్వహణ శాఖలో అత్యధిక పేటెంట్లు ప్రచురించబడ్డాయివ్యవసాయ రంగంలో కృత్రిమ మేధను రైతులకు చేరవేడంలో ప్రభుత్వ, ప్రైవేట్, అగ్రిస్టార్ అప్లు, స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్రను పోషించనున్నాయి. మన దేశంలో అగ్రిస్టార్ అప్లు అయినా ఐబినో, ఫసల్, ఇంటెల్ ల్యాబ్, క్రాపఇన్, భారత్ అగ్రి, మారుతీ డ్రోన్స్ మొదలైన స్టార్ట్ అప్లు కృత్రిమ మేధను ఉపయోగించి రైతులకు డిజిటల్ సేవలు అందిస్తున్నాయి. అంతేకాకుండా, దేశ వ్యాప్తంగా వ్యవసాయానికి సంబంధించిన కృత్రిమ మేధ సేవలను వ్యవసాయానికి సంబంధించిన ప్రతి

జాతీయ స్థాయి సంస్థలు, కేంద్రాలు అనేక అప్లికేషన్స్, పోర్టల్స్, వెబ్‌పేజెస్, డెసిజన్ సపోర్ట్ సిస్టం, ఎక్స్‌ఫర్ట్ సిస్టంలను రూపొందించి రైతులకు పంటల నిర్వహణ, నెలల ముఖచిత్రలను, పురుగులు, తెగుళ్ల నివారణ లాంటి వివిధ రకాల అంశాలపై కృత్రిమ మేధ సహాయంతో రైతులకు తోడ్పడుతున్నాయి. కానీ వాటిని రైతులకు విస్తృత స్థాయిలో అందించడంలో విఫలమైవుతున్నాయి. అయితే పూర్తి స్థాయిలో కృత్రిమ మేధ ఫలితాలు రైతులకు చేరాలంటే ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి.నాల్గవ పారిశ్రామిక విప్లవంలోని సాంకేతిక పురోగతిని వ్యవసాయ రంగానికి అనుసంధానం చెయ్యడానికా ప్రపంచ ఆర్థిక వేదిక వ్యవసాయ రంగంలోని ఆవిష్కరణకు కృత్రిమమేధ (%ూ× 4 ూ×%) అనే అంకురార్పణను ప్రారంభించింది. ఇందులో భాగంగా, ప్రపంచ ఆర్థిక వేదిక, తెలంగాణ ప్రభుత్వం, బిల్–మెలిండా గట్స్, డిజిటట్ గ్రీన్లు కలిసి ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో 'సాగు –బాగు' అనే కార్యక్రమాన్ని పైలట్ –ప్రాజెక్ట్‌గా ప్రారంభించి వ్యవసాయ రంగానికి కృత్రిమ మేధ వినియోగించి మొదటి దశలో గణనీయమైన లాభాలను ఖమ్మ జిల్లాలోని సన్నకారు రైతులకు అందించారు. సాగు–బాగు కార్యక్రమంలో నాల్గవ వ్యవసాయ సంబంధిత విషయాలైన తెలివైన పంటల ప్రణాళిక, తెలివైన వ్యవసాయం, వ్యవసాయ క్షేత్రం నుంచి భోజన పల్లెం వరకు, డాటా ఆధారిత వ్యవసాయం లాంటి అంశాలను కృత్రిమ మేధ ద్వారా సమగ్రంగా అనుసంధానం చేసి రైతులకు సుస్థిరాభివృద్ధి వైపునకు నడపడంలో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించారు.

మన దేశంలో డిజిటల్ విప్లవాన్నీ వ్యవసాయానికి జోడించడానికి కేంద్ర ప్రభుత్వ కేబినెట్ డిజిటల్ అగ్రికల్చర్ మిషన్‌ను ఆమోదించింది. డిజిటల్ అగ్రికల్చల్ మిషన్ ద్వారా డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మించనుంది. అందులో అగ్రిస్టాక్ ద్వారా రైతుల పట్టిక, జియో రెఫరెన్స్‌తో కూడిన గ్రామ చిత్రాన్ని, పంటల విత్తిన పట్టిక రూపొందించి ప్రతి రైతుకు ఒక గుర్తింపు కార్డును ఇవ్వబోతున్నారు. వ్యవసాయ నిర్ణయ మద్దతు వ్యవస్థ ద్వారా రిమోట్ సెన్సింగ్ సహాయంతో పంటలు, నెలలు, వాతావరణం, నీటి వనరుల సమాచారాన్ని అనుసంధానం చేసి జియోస్పెషల్ వ్యవస్థను ఏర్పరచనున్నారు. దేశ వ్యాప్తంగా నేలల ముఖ చిత్రపటాన్ని నిర్మించనున్నారు. అంతేకాకుండా డిజిటల్ సాధారణపంట అంచనా సర్వే ద్వారా దేశంలోని వ్యవసాయ ఉత్పత్తులను కచ్చితంగా అంచనా వెయ్యబోతున్నారు.డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ వల్ల దేశ వ్యవసాయ రంగంలో గొప్పమార్పు రాబోతున్నది. దేశ వ్యవసాయాన్ని నాల్గవ పారిశ్రామిక విప్లవంలో భాగస్వామ్యం చేయాలంటే కృత్రిమ మేధ సమర్థవంతంగా ఉపయోగించాలి. కృత్రిమ మేధకు డేటా అనేది ఇంధనం లాంటిది. ఈ బృహత్తర డేటాను సమర్థవంతంగా నిర్వహించడం పెద్ద సమస్య. ఈ సమస్యను అధిగమించాలంటే తగు శ్రామిక శక్తిని కేటాయించి శిక్షణ ఇవ్వాలి. అంతేకాకుండా ఇంటర్‌నెట్ నిరంతరం తక్కువ ఖర్చుతో దేశంలో ప్రతి మారుమూల గ్రామానికి సేవలు చేకూర్చాలి. నూతన ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి చేరే విధంగా కృషి చేసి, రైతులకు సరైన శిక్షణ ఇవ్వాలి. జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వ, ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థలు ముందకు వచ్చి 'సాగుబాగు' లాంటి అనేక కార్యక్రమాలను చేపట్టినట్లయితే రైతులకు లాభాలు చేకూర్చి వ్యవసాయ రంగంలో సుస్థిరాభివృద్ధి సాధించవచ్చు.క పంపడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మన దేశంలో అక్రమ చొరబాటుదారులుగా గుర్తించిన వారిని వెంటనే వెనక్కు పంపకుండా తీరని జాప్యం చేస్తున్న అసోం ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కలిగిన పశ్చిమబెంగాల్, అసోం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉంది. తృణమూల్ కాంగ్రెస్ పాలనలో ఉన్న పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్‌కు చెందిన అక్రమవలసదారులను వెనక్కు పంపడం లేదు.ఎందుకనో వీరికి ఓటరు గుర్తింపు కార్డుతో సహా మిగతా ప్రయోజనాలన్నీ ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందుతుండడంలో రాజకీయ మతలబు ఏదో ఉందని విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని, మతోన్మాదంతో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని స్థానికుల నుంచి ఆందోళనలు వస్తున్నాయి. ఈ పరిస్థితిని గమనించి కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాల్లో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్ఆర్‌సి)ని తీసుకు వచ్చి అక్రమ చొరబాటుదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. అలా గుర్తించిన వారిని వెనక్కు పంపే ప్రయత్నంలో డిటెన్షన్ సెంటర్లలో చేర్చింది. అలాంటి గుర్తించిన 63 మందిని వెనక్కు పంపకపోవడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకసారి ఒక వ్యక్తిని అక్రమ చొరబాటుదారుగా గుర్తించాక, వెనక్కు పంపించాల్సిందే. ఆర్టికల్ 21 ప్రకారం సుదీర్ఘకాలం డిటెన్షన్ సెంటర్లలో నిర్బంధించి ఉంచడం చెల్లదు. అందుకనే రెండు వారాల్లో వారిని తిరిగి వెనక్కు పంపేయాలని, అలా పంపించినట్టు అఫిడవిట్ సమర్పించాలని అసోం ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.అయితే అసోం సీనియర్ అధికారి వర్గాలు ఈ విషయంలో తామే నిర్ణయం తీసుకోలేమని, వారిని వెనక్కు పంపాలన్న నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలి తప్ప అసోం రాష్ట్రం స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే హక్కులేదని స్పష్టం చేస్తున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేసామని, మళ్లీ దీనిపై రాస్తామని అసోం అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. అలాగే అక్రమవలసదారులను వెనక్కి పంపే ప్రక్రియను బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) చేపట్టవలసి ఉంటుంది. మరో ముఖ్యమైన విషయం.. ఎవరినైతే తిరిగి వెనక్కుపంపించడానికి మనం సిద్ధమవుతామో, వారిని చేర్చుకోడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం తప్పనిసరిగా అంగీకరించాల్సి ఉంటుంది. దేశంలోనే భారీ డిటెన్షన్ సెంటర్‌ను పశ్చిమ అసోం గోల్‌పరా జిల్లాలో 2023లో ఏర్పాటు చేయకముందు ఆరు జిల్లా జైళ్లు డిటెన్షన్ సెంటర్లుగా పనిచేసేవి. 2021 ఆగస్టులో అసోం ప్రభుత్వం ఈ కఠినమైన జైళ్ల వంటి డిటెన్షన్ సెంటర్లను మానవతా దృక్పథంతో తాత్కాలిక ఆశ్రయ శిబిరాలుగా మార్చింది.ప్రస్తుతం మటియా శిబిరంలో మాత్రమే విదేశీయులుగా ప్రకటించిన అక్రమ వలసదారులను ఉంచుతున్నారు. ఇక్కడ ఉండే మొత్తం 270 మంది అక్రమవలసదారుల్లో ఈ 63 మంది బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యా ముస్లింలుగా గుర్తించారు. ఇంకా మరో 750 మంది రెండేళ్లు డిటెన్షన్‌లో ఉండిన తరువాత బెయిలుపై బయటపడ్డారు. వీరిలో చాలా మంది కోర్టుల్లో కేసులతో పోరాడుతున్నారు. కొవిడ్19 మహమ్మారి సమయంలో.. రెండేళ్లకు మించి డిటెన్షన్ సెంటర్లలో ఉంటున్న అక్రమవలసదారులను కొన్ని షరతులపై తక్షణం విడుదల చేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అక్రమ వలసదారులు తాము వేరే దేశానికి చెందినవారమని నిరూపించుకున్నా లేదా సంబంధిత డాక్యుమెంట్లు చూపించినా వారిని వెనక్కు పంపడం సులువవుతుంది.అయితే అటాంటి ధ్రువపత్రాలు వారి వద్ద లేకుంటే అరెస్ట్ చేసే అవకాశం ఎక్కువ. అలాగే తాము భారతీయులమని వాదించినప్పటికీ, సరైన ధ్రువీకరణ పత్రాలు లేనందున విదేశీ ట్రిబ్యునల్స్ వీరిని విదేశీయులుగా ప్రకటించినప్పుడు వారిని స్వస్థలాకు తిరిగి పంపించే ప్రక్రియ చాలా కష్టం. బంగ్లాదేశ్‌లో వలసదారులు ఎవరైనా తాము బంగ్లాదేశీయులమే అని క్షేత్రస్థాయిలో నిరూపించే ధ్రువపత్రాలు లేకుంటే వారిని తమ దేశంలో చేర్చుకోవడానికి అంగీకరించరు. ఇదే విధంగా రోహింగ్యాలను చేర్చుకోవడానికి మయన్మార్ ఒప్పుకోవడం లేదు. అనేక ఉద్యమాల ఫలితంగా 1985లో కుదిరిన అసోం ఒప్పందం ప్రకారం 1971 మార్చి 24 తరువాత అసోంలోకి ప్రవేశించిన వారిని నిబంధనల ప్రకారం అక్రమవలసదారులుగా పరిగణిస్తారు. వారిని వెనక్కు పంపిస్తారు.

# కన్నతల్లి తల పగలగొట్టిన కసాయి కొడుకు







-వెంటనే అంబులెన్స్ సిబ్బందికి ఫోన్ చేయగా

వెంటనే సంఘటన చేరుకున్న 108 సిబ్బంది

-హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**సత్యమేవ జయతే- కంది**బుధవారం బుధవారం రాత్రి 7:50 నిమిషాలకు సంగారెడ్డి జిల్లా కంది మండలం కొయ్యగుట్ట తండా లో జ్యోతి అనే మహిళను తన కన్న కొడుకు తల్లి తల పగలగొట్టడం జరిగింది.తలకు తీవ్రమైన గాయమై తీవ్రమైన రక్తస్రావం కావడం జరిగింది .అక్కడ ఉన్నవాళ్లు 108 అంబులెన్స్ కు ఇన్ఫర్మేషన్ ఇవ్వడం వలన 108 అంబులెన్సు సిబ్బంది తక్షణమే హుటాహుటిన కోయగుట్ట తాండకు చేరుకొని తక్షణమే స్పందించి జ్యోతి అనే మహిళకు 108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స చేసుకుంటూ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.కుటుంబ తగాదాల వల్ల మహిళ తీవ్రంగా గాయపడడం జరిగింది .108 అంబులెన్స్ సిబ్బంది అయిన ఈఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ చిరంజీవి, పైలెట్ జగదీష్ వీరికి కుటుంబ సభ్యులు 108 అంబులెన్సు సిబ్బందికి తక్షణమే స్పందించడం వలన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు కేయం ప్రతాప్ గౌడ్ లతో మర్యాద పూర్వక కలయిక..





-చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం

**సత్యమేవ జయతే ఫిబ్రవరి 12:**కుత్బుల్లాపూర్నూతనంగా ఏర్పడ్డ చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గం బుధవారం కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్,రంగారెడ్డి జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు కేయం ప్రతాప్ గౌడ్ లను వేర్వేరుగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు..నియోజకవర్గంలో అన్ని సంఘాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరి విజయ్ గుప్తా ,ఉపాధ్యక్షులు జూలూరి వీరేంధర్ గుప్తా ,గోపారపు శ్రీనివాస్ గుప్తా ,ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్తా ,కోశాధికారి ఇల్లందుల కృష్ణ కుమార్ గుప్తా, సలహాదారులు శివశంకర్ గుప్తా , నారాయణ ప్రసాద్ గుప్తా ,సత్య ప్రసాద్,సిద్ధి రాములు గుప్తా ,భద్రయ్య గుప్తా ,రాజయ్య,నాంపల్లి విజయ్ కుమార్ గుప్తా , యెర్రం రమేష్ గుప్తా , శ్రీరామ్ రమేష్ గుప్తా ,గోపారపు మురళీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా అధికారులందరు అప్రమత్తంగా వుండాలి






### అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రమేష్

**సత్యమేవజయతే సంగారెడ్డి** 12.02.2025 నాడు జిల్లా పోలీసు కార్యాలయాంలో ఏర్పాటు చేసిన లోకల్ బాడీ, యం.పి.టి.సి. మరియు జెడ్.పి.టి.సి. ఎలెక్షన్స్ రివ్యూ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేల యస్.హెచ్.ఓ.లు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకోవాలి. ప్రతి గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి, అక్కడి పరిస్థితులను తెలుసుకోవాలని అన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన వారిని సత్: ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ రోజు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండవలసిన కనీస వసతులను చూసుకోవాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా డబ్బు, మద్యం, క్రికెట్ కిట్ల పంపిణీ మరేయితరములు అక్రమ రవాణా చేయకుండా జిల్లా వ్యాప్తంగా, సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేయాలని సూచించారు. ప్రజలెవరైన ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాక్యలు చేయరాదని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూప్ లలో ఫార్వర్డ్ మెసేజ్ పెట్టిన గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది జిల్లా ప్రజలతో సత్: సంబంధాలు కలిగి, ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సమాచారాన్ని సేకరించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి కృషి చేయాలని అన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది 24ని7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని సూచిస్తూ.. జిల్లా కేంద్రం నుండి ఎలాంటి సమాచారని అడిగిన త్వరితగతిన స్పందించాలని అన్నారు.

## కూల్చుడు తప్ప నిర్మించుడు చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం

**సత్యమేవజయతేబినారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనుల కోసం సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కోరకు శంకుస్థాపన చేసి ఏర్పాటుచేసిన శిలాఫలకాలను గత ప్రభుత్వం అభివృద్ధిని ఓర్చుకోలేని కొందరు మూరులు మూరపు ఆలోచనతో వాటిని ధ్వంసం చేశారు. శిలాఫలకాలు ధ్వంసం చేసి బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పనులు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి పనుల పేరు చెరిపేస్తామనుకోవడం మూరపు ఆలోచన. చెరిపితే చెరిగేది కాదు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి పని నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజల మదిలో చిరాస్థాయిగా నిలిచిపోయే పేరు ఆయనది ఆయన చేసిన అభివృద్ధి.మీరు చేసే



ఈ వికృత చేష్టలను నారాయణఖేడ్ మున్సిపాలిటీ ప్రజలు గమనిస్తున్నారు. మీకు తగిన సమయంలో గుణపాఠం చెప్పడానికి ప్రజలందరూ వేచి చూస్తున్నారు.

## నేడే రాజకీయ పార్టీల సమావేశం





**సత్యమేవ జయతే కొండాపూర్** సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ మండలంలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు గాను రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ నెల 11న అన్ని పోలింగ్ బూతులలో జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల కోసం పోలింగ్ బూత్ లో పబ్లికేషన్స్ చేశారు. గురువారం నాడు వివిధ రాజకీయ పార్టీలు చెందిన మండల పార్టీ అధ్యక్షులకు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు మండలా ఎంపీడీవో తెలిపారు. పోలింగ్ సంబంధించి ఏవైనా ఆక్షేపణలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వివిధ రాజకీయ పార్టీలకు కోరినట్లు వారు తెలిపారు. పోలింగ్ బూత్ సంబంధించి పబ్లికేషన్స్ లో ఏమైనా ఆక్షపాలను ఉంటే గురువారం నాడు జరిగే సమావేశంలో ఆక్షేపణలు ఉంటే రాతపూర్వకంగా తెలపాలని సమయానికి అన్ని పార్టీల మండల అధ్యక్షులు ఉదయం 11 గంటలకు హాజరుకావాలని వారు తెలిపారు.

## సంగారెడ్డి మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థలో కస్టమర్లకు బురిడీ



**సత్యమేవజయతే నారాయణఖేడ్**సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థలో ఉద్యోగులు కస్టమర్లను బురిడీ కొట్టించారు. చిట్స్ కు సంబంధించిన డబ్బులను మార్గదర్శిలో పనిచేస్తున్న బాలకృష్ణ అనే ఉద్యోగి కస్టమర్ల వద్ద 2024 అక్టోబర్, నవంబర్ మాసాల్లో వసూలు చేశాడు. ఈ క్రమంలో డబ్బులకు సంబంధించి రిసిప్ట్ లను ఇవ్వాల్సి ఉండగా చేతివాటం ప్రదర్శించాడు. వందల మంది కస్టమర్ల నుండి నెలవారీగా పొందిన డబ్బులను నొక్కివేసి పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న కస్టమర్లు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై మేనేజర్ శ్రీనివాసులు ను సంప్రదించగా తనకేమీ సంబంధం లేదని దాటవేస్తున్నాడు. ఈ క్రమంలో మేనేజర్ గా ఉన్న శ్రీనివాసులు కిందిస్థాయి ఉద్యోగి బాలకృష్ణ పై చర్యలు తీసుకోకుండా వత్తాసు పలకడం ఏమిటని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 30 ఏళ్లుగా మార్గదర్శి చిట్ఫండ్ పై నమ్మకం పెట్టుకొని చిట్స్ కడుతుండగా ఇలా మోసం జరుగుతుందని తాము అనుకోలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా డబ్బులు ఎగ్గొట్టిన బాలకృష్ణపై పోలీసులకు ఫిర్యాదు చేసి, చర్యలు తీసుకొని కస్టమర్లకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో మార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థపై పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కబ్జా భూమిని పరిశీలించిన ఎమ్మార్వో ఫర్వీన్ షేక్



**సత్యమేవజయతే/హత్నూర:**సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి అంటూ వార్తా పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు రెవెన్యూ యంత్రాంగం కదిలింది.స్థానిక రెవెన్యూ అధికారులు సదరు భూమి వద్దకు చేరుకుని పరిశీలించారు.తహసీల్దార్ ఫర్వీన్ షేక్, ఆర్ ఐ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి స్వప్న అట్టి భూమిని సందర్శించారు.కబ్జాకు గురవుతున్న భూమిని స్వాధీనం చేసుకుని అందులో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ ఫర్వీన్ షేక్ ఆర్ఐ శ్రీనివాస్ ను ఆదేశించారు.కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించి కబ్జాకు దిగుతున్నారని ఆమె అన్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరిక చేశారు.

### తాళం వేసిన ఇంట్లో చొరబడిన దొంగలు

### వెండి ఆభరణాలు,నగదు అపహరణ



**సత్యమేవ జయతే/హత్నూర:**అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడిన దొంగలు నగదు,వెండి ఆభరణాలను దోచుకెళ్ళిన సంఘటన హత్నూర మండలం తుర్కల ఖానాపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.బాదితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చెల్కల మల్లేశం ఈ నెల 10వ తేదిన ఉదయం తన భార్యతో కలిసి తమ బందువుల ఊరైన కంది మండలం బ్యాతోల్ కు వెళ్ళారు.అదే రోజు అందాజ రాత్రి 9గంటలకు తమ కుమారుడు భాను ప్రసాద్ సైతం ఇంటికి తాళం వేసి తాను కూడా బ్యాతోల్ వెళ్ళాడు.ఈ క్రమంలో తాళం వేసిన ఇళ్ళనే టార్గెట్ చేసిన దొంగలు అర్ధరాత్రి ఆ ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు.బీరువాను ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు వెండి ఆభరణాలను దోచుకెళ్లారు.అటుగా వెళ్ళిన గ్రామస్తుడు తలుపులు తెరిచి ఉండటాన్ని చూసి మల్లేశంకు సమాచారమిచ్చాడు.బీరువాలో ఉన్న నగదు వెండి ఆభరణాలు చోరీకీ గురయ్యాయని బాధితుడు మల్లేశం తెలిపారు.ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సత్యమేవ జయతే



## బిసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

### ఆర్ఎస్ పార్టీ దౌల్తాబాద్

### పట్టణాధ్యక్షుడు అజ్మత్ అలీ

**సత్యమేవ జయతే /హత్నూర:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బిసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బిఆర్ఎస్ దౌల్తాబాద్ పట్టణాధ్యక్షుడు అజ్మత్ అలీ అన్నారు. మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. రిజర్వేషన్ కేటాయింపులో బిసీలు ఎన్నో యేళ్ళుగా అన్యాయానికి గురవుతున్నారని వారన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొంతమంది రాజకీయ నాయకులు బిసీలను సామాజికంగా,ఆర్థికంగా, రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పరందాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద జర్నలిస్టుకు తీవ్ర గాయాలు

### సహాయం కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్ట్



**(సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి)** పుల్కల్ ఉమ్మడి మండలంలో ఉన్న గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అట్టి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం దినపత్రికలో ప్రచురించిన విలేకరి అయిన మధు మాణిక్యం గ్రామానికి చెందిన మేతరి బాలరాజ్ గత రెండు రోజుల క్రితం కాల కృత్యాల నిమిత్యం సొంత నివాసంలో ఉన్న మరుగుదొడ్డిలోకి వెళ్లాడు ఈ క్రమంలో ప్రమాదవశత్తు కాలుజారి కింద పడిపోయాడు దాంతో ఆయనకు కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి ఆ గాయాలను చూసి కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు అక్కడి వైద్యులు పరిశీలించి ప్రైవేటు ఆసుపత్రిని సాంప్రదించాలని అక్కడి వైద్యులు తెలిపారు దీంతో ఆ కుటుంబ సభ్యులు ఆయనను సంగారెడ్డి లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు ఈట్టి వైద్యానికి సుమారు మూడు లక్షల వరకు ఖర్చు అవుతుందని అక్కడి వైద్యులు చెప్పడంతో ఆ కుటుంబ సభ్యులు బోరుణ విలపించారు తమది నిరుపేద కుటుంబం అయినప్పటికీ రికార్డితే డొక్కానిండని తమ కుటుంబానికి పోషించాడానికి తీవ్ర ఇబ్బందిగా ఉంది రెక్క ఆడితే కానీ డొక్కానిండని పరిస్థితులలో ఉన్నాం అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి తమ కుమారునికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని ఆ కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు ఎవరైనా మనసున్న మారాజులు 9502774976 ఈ నెంబర్ కు ఫోన్ పే. గూగుల్ పే. ద్వారా ఎవరైనా తమకు తోచిన సహాయం అందించి ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు అంతేకాకుండా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా స్పందించి ఒక జర్నలిస్టు వైద్యానికి తమ వంతు సహాయం అందించాలని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు

## అనంతగిరి అడవిలో చిరుత పులి

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


### -వికారాబాద్ జిల్లా డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్




**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** అనంతగిరి అడవుల్లో చిరుతపులి సంతరిస్తూ సంచరిస్తుందని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్ సూచించారు అడవిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లకూడదని పేర్కొన్నారు. అనంతగిరికి వెళ్లే రోడ్డులో అధికారులు బ్యానర్లను ఏర్పాటు చేశారు. చిరుత పులి ఒక్క జాగాలోనే ఉండదు అది తిరుగుతూ ఉంటది ఎవరికైనా కనిపిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గతంలో కూడా వికారాబాద్ అనంతగిరి మరియు పరిగి కులక్చర్ల యలాల్ మండలాలలో కూడా చిరుత పులి సంచరించింది.

## హామీల అమలుకు ఆటో డ్రైవర్స్ సంఘాల

### డిమాండ్




డిమాండ్ల సాధన కోసం ఆటోడ్రైవర్లు పోరాటాలకు సమాయత్తమవుతున్నారు. ఇదివరకే తెలంగాణ ఆటో డ్రైవర్ల సంఘం సమ్మెకు పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, లేదంటే ప్రభుత్వానికి తమ నిరసన సెగ తప్పదని ఆటో డ్రైవర్ల సంఘాలు హెచ్చరించాయి. తెలంగాణ ఆటోడ్రైవర్ల జెఎసి కన్వీనర్ వెంకటేశం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. అందుకు నిరసనగా ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని,24న అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి మద్ధతు కోరతామని తెలిపారు. ఇదివరకే నాలుగు నెలల క్రితం తాము సమ్మెకు పిలుపునిచ్చామని, అప్పుడు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తమని ఇంటికి పిలిచి చర్చలు జరిపి, ఇపుడు పట్టించుకోవడం లేదన్నారు. రానున్న తెలంగాణ బడ్జెట్ లో ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు విడుదల చేయాలన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# డంప్ యార్డు ఎత్తివేయాలి


### బినర్సాపూర్ ప్రాంతానికి పొంచి ఉన్న ప్రమాదని తొలగించాలి.

### బి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** ప్యారానగర్, నల్లవలి గ్రామంలో ఏర్పాటు చేసిన డంప్ యార్డు ను వెంటనే ఎత్తివేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు బుధవారం నర్సాపూర్ లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కు అతిదేగార్లో ఉన్న నర్సాపూర్ అడివి ప్రాంతం అనేకమంది ప్రయాణికులకు సుందర అడవిగా ఉన్నదని ప్రతి సెలవుల కాలంలో అనేకమంది నర్సాపూర్ అడవిని సందర్శించడంకోసం వస్తువుంటారని అలాంటి అడవిలో హైదరాబాద్ నుండి చెత్త చేద్దరం తీసుకొచ్చి నర్సాపూర్ అడవిలో వేయడం మూలంగా ప్రయాణికులు, నర్సాపూర్ ప్రాంత ప్రజలకు తీవ్ర ప్రమాదంగా మారుతుందని గుర్తుచేశారు. ప్యారానగర్, నల్లవలి గ్రామాలలో పూర్తిగా రైతులు కూరగాయలు పండిస్తారని ఆ కూరగాయలు అనేక ప్రాంతాలలో అముత్తారని ఆ కూరగాయలు డంప్ యార్డు మూలంగా కలుషితమై తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితిస్తుందని గుర్తుచేశారు. నర్సాపూర్ రాయరావు చెరువు పూర్తిగా ప్యారానగర్, నల్లవలి ప్రాంతం నుండి వచ్చే వరదనీటితోనే చెరువు నిండుతుందని డంప్ యార్డు మూలంగా కూలిపోయిన వ్యర్థపు విషపురిత నీరు చెరువులో కలవడం మూలంగా భూగర్భ జలాలు కలుషితమై ఈ ప్రాంత ప్రజలకు పంటలు పండించలేక వలసలు వేలే దుస్థితి భవిషత్తు లో ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయరావు చెరువు అలుగు పరడం మూలంగా అనేక గ్రామ చెరువులలోకి నీరు వెళ్లడం కారణంగా ఇతర గ్రామాలలో కూడా చెరువులు కలుషితమైతయని గుర్తుచేశారు. రాయరావు చెరువు కట్ట నర్సాపూర్ పట్టణ ప్రజలందరికీ మంచి ఆక్సీజన్ ఇచ్చే కేంద్రంగా ఉదయం సాయంత్రం వాకింగ్ కేంద్రంగా ఉందన్నారు. మున్సిపల్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణానికి అనేక మండలాల నుండి ప్రయాణికులు, విద్యార్థులు వస్తుపోతుంటారని డంప్ యార్డు మూలంగా నర్సాపూర్ వెనుకపడటమే కాకుండా అన్ని రంగాలలో తీవ్రమైన ప్రభావం ఉంటుంది కాబ్బటి వెంటనే ప్రభుత్వం స్పందించి డంప్ యార్డు ను పూర్తిగా ఈ ప్రాంతంలో రద్దు చేసి ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న గ్రామ, వార్డు స్థాయిలో ప్రజా, కార్మిక, విద్యార్థి, రైతు, కూలి, ఉద్యోగ సంఘాలతో పెద్ద ఎత్తున్న ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, మల్లేశం, సురేష్, నరేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

# నర్సాపూర్ బిఆర్ఎస్ హాయంలోనే డంపు యాడ్ కు అనుమతి






**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు వారి ఉనికిని కాపాడుకోవడానికి ప్రజలను రెచ్చగేతే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక శాసన సభ్యురాలు గతాన్ని మర్చిపోయినారా లేదా ఈ ప్రాంత ప్రజలు గతాన్ని తెలుసుకోలేరనుకున్నారేమో ప్యారా నగర్ డంపింగ్ యాడ్ ఏర్పాటు కావడానికి కారకులు స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి అని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో అనుమతులు ఇచ్చినప్పుడు తమరు స్థానిక ఎమ్మెల్యేగా మాజీ మంత్రిగా పదవిలో కొనసాగుతూ అప్పుడు ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డంప్ యార్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చి నేడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ డంప్యార్డు ఏర్పాటుకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 31-10- 2015 సంవత్సరంలో 152 ఎకరాల భూమిని జిల్లా కలెక్టర్ గారు జిన్నారం తాసిల్దారు గారు పంచనామా చేసి జిహెచ్ఎంసి కి భూమిని కేటాయించారు. డంపింగ్ యార్డ్ లోపలికి రోడ్ వేయడానికి సుమారు 01 ఎకరా 23 గుంటలో అడవి భూమిలో రోడ్డు వేయడానికి సెంట్రల్ గవర్నమెంట్ నుంచి అనుమతులుతీసుకోవడానికి జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసి అనుమతులు తీసుకున్నారు. 01 ఆగస్టు 2023 %+ూ చీశీ%.73 గత బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది కలవకుండా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. అధికారంలో ఉన్న ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామని గుర్తు చేశారు. ఇప్పటికే డంపింగ్ యార్డ్ విషయాన్ని జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ గారికి సమాచారం ఇవ్వడం జరిగింది. సీఎం దృష్టికి తీసుకెళ్లి డంపు యార్డ్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్, రుస్తుంపేట మాజీ ఎంపిటీసీ అశోక్, మేఘమాల,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, వెల్దుర్తి మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ, రషిద్, రాధ క్రిష్ణ, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్, సాగర్, దేవిసింగ్, నరేష్, శ్రవణ్, సందీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు %చీూఖ×% నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కొలను హన్మంత్ రెడ్డి



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం డివిజన్ లోని ఆయన కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై శ్రీధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీధర్ రెడ్డిచే కేక్ కట్ చేయించి శాలువా, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన కార్యక్రమంలో పాల్గొన్న కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీధర్ రెడ్డి మున్ముందు మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకుని ప్రజాసేవకు అంకితమవుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయాలన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో సుభాష్ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల హరికిరణ్ పటేల్, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, కరణ్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, గురువా రెడ్డి, సత్తి రెడ్డి, నగేష్ రెడ్డి, రాజు చారి , నాగేంద్ర శ్యామ్, వెంకట్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్స్ కనీస వేతనాలు అమలు చేయాలి





**-సెక్యూరిటీ గార్డ్స్ కు పని భారం తగ్గించాలి**

**-సెక్యూరిటీ గార్డ్స్ కు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి**

**సత్యమేవ జయతే -సంగారెడ్డి** ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ లో , పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సెక్యూర్డ్ గార్డ్స్ కు పని భారం తగ్గించాలని పెండింగ్ లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డీ, సీ,ఎల్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూలి జిల్లా వ్యాప్తంగా ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ లో వివిధ పరిశ్రమలు, ఫంక్షన్ హాల్, హెూటల్స్, బేకరీస్ దగ్గర పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కి కనీస వేతనాలు ఇవ్వకుండా ఎక్సలెంట్ మేనేజ్మెంట్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు వేతనాలు అడిగిన సెక్యూరిటీ గార్డ్స్ కి బెదిరింపులకు పాల్పడుతున్న యాజమాన్యం పైన చర్య తీసుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు యాజమాన్యం వలన సెక్యూరిటీ గార్డ్స్ అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఇలాంటి యాజమాన్యం పైన చర్య తీసుకోవాలి జీవో ప్రకారం కనీస వేతనం 19 వేల రూపాయలు ఇవ్వాలి కానీ ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ వాళ్లు సెక్యూరిటీ గార్డ్ కి రూ,12000 ఇస్తామని చెప్పి ఇప్పుడు 10,000 ఇస్తున్నారని ఆయన అన్నారు సెక్యూరిటీ గార్డ్స్ కి 12 గంటల పాటు డ్యూటీ చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు ఇలా పని చేపిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కి ఇబ్బంది పెడుతున్న ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యం పైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అనేక సంవత్సరాల నుండి సెక్యూరిటీ గార్డ్స్ కి కనీసం ఈఎస్ఐ, గాని ,పిఎఫ్ గాని సౌకర్యం కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం పైన చర్య కేసులు నమోదు చేయాలని అన్నారు దాదాపు ఇందులో పనిచేస్తున్న 100 నుంచి 120 మంది సెక్యూరిటీ గార్డ్స్ పనిచేస్తున్నారు కానీ వారికి యూనిఫామ్ పేరు మీద 2000 రూపాయలు వసూళ్లు చేస్తున్నారు బెల్టు షూట్ కూడా డబ్బులు వసూళ్లు చేస్తున్న మేనేజ్మెంట్ పైన కఠిమైన చర్యలు తీసుకోవాలి ఆయన అన్నారు ఇందులో అనేకమంది సెక్యూరిటీ గార్డులకు వేతనాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకొని అందులో పని చేస్తున్న సెక్యూర్డ్ గార్డ్ లందరికీ కనీస వేతనాలు ఈఎస్ఐ, పిఎఫ్ అమలయ్యే విధంగా చూడాలని ఆయన అన్నారు సెక్యూరిటీ గార్డ్స్ కు పని భారం తగ్గించి జీవో ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని పని భారం తగ్గించాలని గాడ్స్ కి సెక్యూరిటీ గార్డ్స్ కు అనేక ఇబ్బందులు పెడుతున్న ఎక్సలెంట్ మేనేజ్మెంట్ సర్వీస్ యాజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో సెక్యూరిటీ గార్డ్స్ అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శివ, లక్ష్మణ్ యాదగిరి,రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారులి

# శివ పూజకుహాజరైన స్పీకర్.



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ వికారాబాద్ మండలం పీలారం గ్రామంలో నిర్వహించిన శివ పూజ కార్యక్రమం లో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు తీసుకున్నారు రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు . గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ జడ్పీటీసీ మహిపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.**

# ప్యారానగర్ డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలి

**- హైకోర్టు ఉత్తర్వులను అధికారులు అమలు చేయాలి....**

**- డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ఆపకపోతే పోరాటం తీవ్రతరం చేస్తాం.....**

**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం...**

**- జిల్లా ఆర్డీవో రవీందర్ రెడ్డికు సిపిఎం వినతి....**



**సత్యమేవ జయతే - గుమ్మడిదల** ప్యారానగర్ డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను వెంటనే ఆపేయాలని హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని లేనిపక్షంలో పోరాటం తీవ్రతం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం హైకోర్టు ఉత్తర్వులను అమలు చేసి డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను వెంటనే ఆపేయాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా ఆర్డిఓ రవీందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం మాట్లాడుతు.. గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ గ్రామ పరిసర ప్రాంతంలో జిహెచ్ఎంసి పరిధిలోని చెత్త వేయడానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు నిర్మాణ పనులను చేపట్టడం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకమని అన్నారు. ప్యారానగర్ గ్రామంలోని సర్వే నెంబర్ 40,41లో గల152 ఎకరాలు భూమిని 2015లో కేటాయించినప్పటికీ 13గ్రామాల ప్రజలు గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డ్ వద్దు అని తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపించారని అన్నారు. కొంతమంది రైతులు మా పట్టా భూములు ఉన్నాయని హైకోర్టును ఆశ్రయించగా గ్రామంలోని 750 ఎకరాల భూమిని సర్వే చేసి బౌండరీస్ పెట్టాలని అప్పటివరకు ఎటువంటి పనులు చేయొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. కానీ పిసిబి ఫారెస్ట్ అనుమతులు ఉన్నాయని సాకుతో డంపింగ్ యార్డ్ పనులు ప్రారంభించడం దారుణమని అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రమాదం గుణపాఠం తీసుకోకుండా ప్రజలకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టడం సరైనది కాదని అన్నారు నర్సాపూర్ ఫారెస్ట్ 1750 హెక్టార్లలో విస్తరించి ఉన్నదని ఈ ప్రాంతంలో పలు చెరువులు కుంటలు ఉన్నాయని, సైతం నర్సాపూర్ రాయ రావు పెద్ద చెరువు కాలుష్యం బారిననపడే అవకాశం ఉందని అన్నారు. నర్సాపూర్ పెద్ద చెరువు నుండి కాసాల చెరువు అక్కడి నుండి మంజీరా నది కూడా డంపింగ్ యార్డ్ తో కలుషిత చేరే ప్రమాదం ఉందని అన్నారు. ఇదే జరిగితే మంజీర నది ఎడారిగా మారే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. పశువులు పక్షులు జంతువులు ప్రకృతికి సంపద కనుమరుగయ్య ప్రమాదం ఉందని అన్నారు. డంపింగ్ యార్డ్ తో గుమ్మడిదల మండలంలోని 17 గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ఎయిర్ సర్వీస్ అధికారులు సైతం డంపింగ్ యార్డ్ వ్యతిరేకిస్తున్నారని అన్నారు. వీటన్నిటిని పట్టించుకోకుండా మొండిగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ పనులను వెంటనే ఆపేయాలని, హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కృష్ణ సిపిఎం నాయకులు పి అశోక్, బి దత్తు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి డిసిసిబి ప్రధాన కార్యాలయంలోని ఆత్మీయ సమ్మేళనం



**సత్యమేవ జయతే -సంగారెడ్డీ** సంగారెడ్డి డిసిసిబి ప్రధాన కార్యాలయంలోని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మరియు డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం గార్లు హాజరు కాగా వారిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలోని డైరెక్టర్లు,మెంబర్లు,బ్యాంక్ ఉద్యోగస్తులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## అర్చకుని పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న బైండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు.





**సత్యమేవ జయతే - సంగారెడ్డి బ్యూరో :**చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు సియాన్ రంగరాజన్ పై దాడిని ఖండిస్తున్నామని బైండ్ల భవనీయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏర్పుల భాస్కర్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు మత గురువులు ఆధ్యాత్మిక బోధనలు అందించేవారని, దేశ క్షేమం, ప్రజల క్షేమం కోరుకొనే పూజరి అనీ,మతాలు అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిగత విషయం అయినప్పటికీ సమాజంలో కొందరు మతోన్మాద ముసుగులో ఇతరులపై దాడి చేయడం అనేది సహించారాని నేరం అనీ రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు అర్చకులు రంగరాజన్ వారి దుర్మార్గతకు మద్దతు ఇవ్వడం లేదనే ఆక్రోషంతో దాడి చేయడం సరికాదన్నారు. ఇలాంటి దాడులు హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలతో పాటు ఇతర మతాలకు చెందిన మత బోధకులపై, వ్యక్తులపై కొన్ని ఆంక్షల పేరుతో దాడులు చేస్తే తాము ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమాజంలో నివసించే వ్యక్తులుగా భారత పౌరులుగా తాము ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుపుతూ అన్నీ మతాలవారు ముక్తా కంఠంతో దీనిని ఖండించాలని అన్నారు. రంగరాజన్ పై సుమారు 20 మంది దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు గుర్తించారని, వారిని త్వరగా పట్టుకొని చట్ట పరంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ. మత సామరస్యాన్ని కాపాడటంలో తెలంగాణ రాష్ట్రం ముందు ఉందని,దాన్ని భ్రష్టు పట్టించే ఎంతటి వారి అయినా ఉపేక్షించేది లేకుండా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మరియు సంగారెడ్డి జిల్లా నాయకులు నర్సింలు సురేష్ నాగరాజు గారు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సత్తా చాటిన ఇష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు



**సత్యమేవ జయతే - సంగారెడ్డి బ్యూరో :**ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ఐటీలలో ప్రవేశాలకోసం నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ(ఎన్టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలను సంగారెడ్డి పట్నంలోని ఇష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఫలితాల్లో ఇష్ట విద్యాసంస్థలో చదివే పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు.ఈ ఫలితాల్లో విద్యార్థి పి. కార్తీక్ 99.17% సాధించి ప్రతిభను కనబర్చాడు. అందుకు గాను ఇష్ట విద్యాసంస్థల యాజమాన్యం వినోద్ కుమార్ అధ్యాపక బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థి తల్లి దండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా ఇష్ట విద్యాసంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపక బృందం క్రమశిక్షణతో విద్యార్థులకు చదువుల్లో నైపుణ్యం అందించడంలో ఇష్ట కళాశాల ముందుంది అన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే ఎంతటి విజయమైన సాధించవచ్చునని అన్నారు. ప్రణాళిక బద్ధంగా విద్య ను బోధించడం మా కళాశాల ప్రత్యేకత అని తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, డాక్టర్ రవి కిరణ్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ . షేక్ ఇబ్రహీం, అకాడమిక్ ప్రిన్సిపాల్. ప్రభాకర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాల మరమ్మతులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయా వార్డులలో కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు వీధి దీపాలను మరమ్మతులు చేసినట్లు సిబ్బంది అమర్ అన్నారు.

## ఘనంగా జి మహేందర్ పుట్టిన వేడుకలు.



**సత్యమేవ జయతే** కొండాపూర్ కాంగ్రెస్ నాయకులు ఏం సమియొద్దీన్ గారి ఆధ్వర్యంలో జి మహేందర్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి మహేందర్ గారి యొక్క స్నేహితులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఉదయ్, మచేపల్లి ఇమామ్, ఖాజపాశ, డి అనిల్, డి బందయ , తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను కలిసిన వివిధ విద్యార్థి సంఘాల నాయకులు



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : ఓ ఎస్ డి పోస్టు నుంచి మల్లారెడ్డిని తొలగించాలని డిమాండ్ బుధవారం రోజు కాకతీయ యూనివర్సిటీ లో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ని కలిసి ఓ ఎస్ డి పోస్ట్ నుంచి మల్లారెడ్డిని తొలగించాలని కోరడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారు సానుకూలంగా స్పందిస్తూ ఓఎస్డి పోస్టును తనకు అప్పగించలేదు యూనివర్సిటీలో అనుభవం కలిగిన సీనియర్ ప్యాకల్టి, మరియు అకాడమిక్ అడ్మినిస్ట్రేషన్ పనితీరు గల నిజాయితీ నిబద్ధత కలిగిన ప్రొఫెసర్లను నియమిస్తామని,ఇలాంటి తప్పిదాలు ఇంకోసారి జరగవు అని తన మాటల్లో విద్యార్థి సంఘాల నాయకులకు మాట ఇవ్వడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీలో ఓఎస్డిని నూతనంగా ప్రవేశపెట్టడానికి ప్రధాన కారణం కేయూ లో అన్ని తెలిసిన ప్రొఫెసర్ ఉంటారు అనే ఒక ఉద్దేశంతోనే నూతనంగా ప్రవేశపెట్టడం జరిగింది మరియు అదే విధంగా అన్ని విధాలుగా అనుభవం కలిగిన వ్యక్తులకే ఇస్తామని మాట ఇవ్వడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీలో ఓ ఎస్ డి నుంచి మల్లారెడ్డిని తొలగించకపోతే కాకతీయ యూనివర్సిటీ లోపెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారికి హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.


## సంత్ రవిదాస్ జయంతి ఉత్సాహం



**సత్యమేవ జయతే - నారాయణఖేడ్** నారాయణఖేడ్ : నారాయణఖేడ్ నియోజవర్గం కంగ్టి మండలంలో ఈరోజు భీమ్ ఆర్మీ అధ్యక్షులు గౌతం ఆధ్వర్యంలో సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది కార్యక్రమానికి భీన్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం భీమ్ ఆర్మీ ఉమా సింగ్ మాట్లాడుతూసంత్ రవిదాస్ జీవితాంతం చర్మకార వృత్తిని అవలంబిస్తూనే అంటరానివారి కోసం ఆధ్యాత్మిక రంగంలో తన జీవితాంతం కృషిచేశారు. సామాజిక తత్వవేత్తగా అనేకమందిని ఆకట్టుకున్న ప్రబోధకుడు. డా బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి పొందిన భక్తి కవులలో సంత్ రవిదాస్, కబీరు లు ముఖ్యులు. కులం మానవత్వానికి అడ్డుగోడలు కడుతుంది అన్నాడు- సంత్ రవిదాస్మనిషి పిల్చుతున్న శ్వాస బ్రాహ్మణుడిది ఐనా, చండాలుడిది ఐనా ఒక్కటే అయినప్పుడు మనుషులలో ఎక్కువ తక్కువలు ఎందుకని ప్రశ్నించారు సంత్ రవిదాస్.సంత్ రవిదాస్ భక్తి ఉద్యమంలో కుల వ్యతిరేక పోరాట దృక్పథం ఉంది.మతాలు కులాలు దేవుళ్ల అన్నీ .... మానవత్వం తరువాతే- అన్నాడు ఈ కార్యక్రమంలో గౌతమ్ లాలు కిషన్ సింగ్ అశోక్ శ్రీకాంత్ ఉపేందర్ సింగ్ రాజు నవీన్ సంజీవులు ప్రభాకర్ మనోహర్ పాల్గొన్నారు.

# దమ్ముంటే అభివృద్ధి చేయండి లేదంటే గద్దె దిగండి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

సత్యమేవజయతే నారాయణఖేడ్ నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్, సత్యగామా, అంత్వర్, జుక్కల్, చందాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు వారి గ్రామాలకు సంబంధించిన రోడ్లను నిర్మించాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గౌరవ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు గారి కృషి వల్ల నారాయణఖేడ్ నియోజకవర్గానికి అనేక నిధులు రాబట్టి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అలాగే ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్ల కోసం జీవో కూడా తీసుకువచ్చి నప్పుడు ప్రారంభించే లోపం ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి నిర్లక్ష్యం అయినందువలన పనులు జరగలేదు అని నేను ఎమ్మెల్యేగా గెలుపొంది ఉంటే ఈపాటికి ఈ గ్రామాలకు సంబంధించిన రోడ్లు పనులు పూర్తి అయ్యేవని తెలిపారు. ఈ చేతకాని దద్దమ్మ ఎమ్మెల్యే మరియు ఎంపీ గెలుపొందిన సంవత్సరం గడిచిపోయిన ఇంకా వీటి పనులు ప్రారంభించక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.మీకు దమ్ముంటే అభివృద్ధి చేయండి లేదంటే రాజీనామా చేయండి అని సవాలు చేశారు..ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, తాజా మాజీ సర్పంచులు వెంకటేశం, రాజు, సల్మాన్, కృష్ణ,మాజీ ఎంపీటీసీ ముజామిల్, నాయకులు లక్ష్మణ్ రావు అడ్వకేట్, రాజిరెడ్డి, రాములు, మహేష్, శ్రీను, సురేష్, రాములు, రవి, షమీం పటేల్, యూసుబ్, గోపాల్, బీరుగౌండ, సంజీవరెడ్డి, లక్ష్మణ్, మల్లయ్య, అంజయ్య, రాజు, రాజేంద్రరావు, వినయ్, నర్సింలు, సాయిలు, అంజయ్య, తదితరులు ఉన్నారు.





# సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో నేమ్ బోర్డులను తొలగించి.. ఫ్లెక్సీలు కట్టి.






**సత్యమేవ జయతే - కొత్తగూడెం సింగరేణి** కొత్తగూడెం సింగరేణి : సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సెక్యూరిటీ విభాగం సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయాలకు సంబంధించిన పర్మినెంట్ నేమ్ బోర్డులను తొలగించి ఐఎన్టీయుసిఏఐటియుసి కార్మిక సంఘాలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ విభాగంకు సంబంధించిన పర్మినెంట్ నేమ్ బోర్డును తొలగించి కార్మిక సంఘ నాయకులు ఫ్లెక్సీలను కట్టినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. వివరాల్లోకి వెళితే సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని సెక్యూరిటీ విభాగం సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయాలకు సంబంధించిన పర్మినెంట్ నేమ్ బోర్డులను తొలగించి ఐఎన్టీయుసిఏఐటియుసి కార్మిక సంఘాలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్మిక సంఘాలు న్యూ ఇయర్, సంక్రాంతి పండుగకు సంబంధించిన శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినప్పుడు అడ్డుగా ఉన్నాయని ఎస్అండ్ పిసిజిఎం ఆఫీసును సూచించే పర్మినెంట్ బోర్డును తొలగించి కార్మిక సంఘాల నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నిబంధనలలో భాగంగా సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదురుగా ఉన్న కార్మిక సంఘాలు కుల సంఘాలకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించారు

**- హెడ్ ఆఫీస్‌కు కూత వేటు దూరంలో ఉన్నా..**

హెడ్ ఆఫీస్‌కు కూత వేటు దూరంలో ఉన్నా సెక్యూరిటీ విభాగం సివిల్ డిపార్ట్మెంట్‌కు సంబంధించిన ఆఫీసులను సూచించే నేమ్ బోర్డులను తొలగించి కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను తొలగించకపోవడం అధికారులకు వారిపై ఉన్న అమితమైన ప్రేమకు నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కార్మిక సంఘాల ఫ్లెక్సీలను తొలగించి ఎస్అండ్ పిసి పర్మినెంట్ బోర్డులను ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతుందని రాజకీయ నాయకులు చెప్పిన విధంగానే అధికారులు వింటూ డైరెక్టర్లతోపాటు జిఎంలను, సిబ్బందిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సంగతి తెలిసిందే. రాజకీయ నాయకుల ఒత్తిడి వల్లనే ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్‌లో ఫ్లెక్సీలు తొలగించలేదని పర్మినెంట్ నేమ్ బోర్డ్ ను తొలగించినప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కార్మికులు వాపోతున్నారు.సింగరేణి సంస్థలో ఎవరికి తోచిన విధంగా వారు వ్యవహరించడానికి సంస్థ సి అండ్ ఎండి బలరాం ఉదాసీన వైఖరి ముఖ్య కారణమని మేధావి వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఆయన సీరియస్ గా సంబంధిత అధికారులకు నిబంధనలు పాటించాలని సూచిస్తూ ఎవరు తప్పు చేసినా చర్యలు తీసుకోవాలని గట్టిగా హెచ్చరిస్తే తప్ప సింగరేణి పరువు మర్యాద నిలబడుతుందని అభిప్రాయపడుతున్నారు.లేకుంటే సింగరేణి చరిత్రలో లేనివిధంగా రాజకీయ జోక్యం మితిమీరి అధికారులు తీవ్ర ఇబ్బందులు పడడంతోపాటు కార్మికులు తమ విధులు సక్రమంగా నిర్వహించకుండా ఉండడం వల్ల సంస్థకు తీవ్ర నష్టం చేకూరుతుందని వాపోతున్నారు.

# నీటి విడుదలతో కర్కాల రైతుల హర్షం.. ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం

**సత్యమెవ జయతే - మహబూబాబాద్** మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కర్కాల గ్రామ రైతులు నీటి లేమితో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనీ, పాలేరు(బయ్యాన్న) వాగులో నీరు లేక పంటలు ఎండిపోతుండటంతో.. కర్కాల రైతులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు తక్షణమే కర్కాల గ్రామానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. పొలాలను, పాలేరు(బయ్యాన్న) వాగును సందర్శించిన ఆయన అధికారులతో చర్చించి వెంటనే వాగులోకి నీటిని విడుదల చేయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో రైతుల కళ్లలో ఆనందం వెల్లివెరిసింది. ఇందుకు కృతజ్ఞతగా రైతులు ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.
రైతులు మాట్లాడుతూ.. దయాకర్ రావు హయాంలో పాలేరు వాగుపై మూడు డ్యామ్‌లు నిర్మించడంతో గత పదేళ్లుగా నీటి సమస్య లేకుండా సాగు చేసుకున్నామని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాగులో నీటిని విడుదల చేయకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎర్ర రామరెడ్డి, మల్లారెడ్డి, వెంకట్




రెడ్డి,రాము,కుమార్ గౌడ్,వెంకన్న,అశోక్,రాజీ రెడ్డి, వెంకన్న, వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, వీర సోమయ్య, రాజయ్య, వెంకన్న, గోపయ్య, మల్లారెడ్డి, రాజలింగం, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే




# వీల్ చైర్ అందజేసిన హోప్ స్టెప్స్ ఫౌండేషన్...





**సత్యమేవ జయతే -మహబూబాబాద్** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలంలోని కొత్తూరు(సి) శివారు గుజిలీతండాకు చెందిన బాదావత్ ఉమ అనే దివ్యాంగ బాలికకు హోప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను అందజేసి తమ విశాల హృదయాన్ని చాటుకున్నారు. గుజిలీతండాకు చెందిన బాదావత్ ఉమ పుట్టుకతోనే దివ్యాంగురాలు, బాలిక తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో తల్లి పద్మ పోషణలోనే పెరుగుతుంది. నడవలేని స్థితిలో నేలపైనే పాకుతూ తీవ్రమైన ఇబ్బందిని ఎదుర్కుంటుంది. బాలిక పరిస్థితిని గమనించిన కొత్తూరు(సి) గ్రామనివాసి, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు హోప్ స్టెప్స్ ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ బాధ్యులు హోప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం గుజిలితండాకు వచ్చి టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ చేతులమీదుగా వీల్ చైర్ ను దివ్యాంగబాలికకు అందజేశారు. ఈ.. సందర్భంగా హోప్ స్టెప్స్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యంలో 150మందికిపైగా దివ్యాంగులకు ఇప్పటివరకు వీల్ చైర్ లు అందజేసామన్నారు. గుజిలీతండాలో ఇటీవలే పునఃప్రారంభం అయిన గుజిలీతండా పాఠశాలలోని అంగన్వాడీ కేంద్రానికి ఒక సీలింగ్ ఫ్యాన్ ను తమ సంస్థ తరుపున విరాళంగా అందజేస్తామన్నారు. ఈ..కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... హోప్ స్టెప్స్ ఫౌండేషన్ సేవలను, చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్-కళ్యాణి దంపతులను అభినందించారు. ఈ.. కార్యక్రమంలో నాగవెల్లి శ్రీనివాస్, కళ్యాణి దంపతులతోపాటు, సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, పడాల కృష్ణారెడ్డి, చిప్పరపల్లి వెంకన్న, ఆర్ఎంపీ వైద్యులు షేక్ యాకూబ్, జాటోత్ తులిస్యా, ఫౌండేషన్ సభ్యులు కుర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రామాలయ ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ ఇకలేరు..



అయోధ్య రామాలయ ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ ఇకలేరు.. ఫిబ్రవరి 4న, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఆచార్య సత్యేంద్ర దాస్ క్షేమ సమాచారం తెలుసుకోవడానికికి చేరుకున్నారు. శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ ఫిబ్రవరి 2న పక్షవాతం (స్ట్రోక్) కారణంగా మొదట అయోధ్యలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అక్కడి నుండి వైద్యులు ఆయనను కి సూచించారు.అయోధ్య రామాలయ ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ ఇకలేరు..%అయోధ్య రామాలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ కన్నుమూశారు. ఈ రోజు ఉదయం 8 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారు. చాలా కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. కొన్ని రోజుల క్రితం అతని ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించటంతో అతన్ని లక్నోలోని లో చేర్చారు. ఆసుపత్రి పరిపాలన ప్రకారం, ఆచార్య సత్యేంద్ర దాస్ మధుమేహం, అధిక రక్తపోటు వంటి తీవ్రమైన వ్యాధులతో కూడా బాధపడుతున్నారు. చికిత్స పొందుతున్న క్రమంలోనే ఆయనకు స్ట్రోక్ అటాక్ అయినట్టుగా ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. ఆ తర్వాత అతని పరిస్థితి విషమంగా మారిందని చెప్పారు. ఉదయం 8 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారని ప్రకటించారు.ఫిబ్రవరి 4న, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఆచార్య సత్యేంద్ర దాస్ క్షేమ సమాచారం తెలుసుకోవడానికి %ూ+ూ+×%కి చేరుకున్నారు. శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ ఫిబ్రవరి 2న పక్షవాతం (స్ట్రోక్) కారణంగా మొదట అయోధ్యలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అక్కడి నుండి వైద్యులు ఆయనను కి సూచించారు.ఆచార్య సత్యేంద్ర దాస్ రామ జన్మభూమి ప్రధాన పూజారి. ఆయన బాల్యం నుంచి అయోధ్యలోనే నివసించారు. దాస్ కు రాంలాలా ఆలయంతో దాదాపు 33 సంవత్సరాలు అనుబంధం ఉంది. 1992లో బాబ్రీ కూల్చివేతకు ముందు నుండే ఆయన ఈ ఆలయంలో పూజలు చేస్తున్నాడు. ఆయన రామాలయ ప్రధాన పూజారి.

# మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం కేసులో నిందితునికి
# 3-సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5 వేల రూపాయల జరిమాన

మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం కేసులో నిందితునికి 3-సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5 వేల రూపాయల జరిమాన న్యాయ స్థానం ముందు దోషులకు శిక్ష పడినప్పుడే, తిరిగి నేరాలు చేయడానికి వెనకడుగు వేస్తారునిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్నేరం సంఖ్య: 22/2021 సెక్షన్: 354-%ఐ% ఐపిసి, సెక్షన్ 11 %ఒ%12 ఆఫ్ పొక్సో యాక్ట్ కోహిర్ పోలీసు స్టేషన్: ఫిర్యాదిరాలు కోహిర్ మండలం, మనియార్ పల్లి గ్రామ నివాసితురాలు, వ్యసాయం చేసుకొని జీవనం సాగిస్తుంది. తేది 01.02.2021 నాడు వ్యవసాయ పనులకై బయటకు వెళ్ళగా, తన కూతురు వయస్సు 17 సంవత్సరాలు ఇంట్లో ఒక్కతే ఉందని గమనించిన పక్కింటి వ్యక్తి/ నిందితుడు బేగరి ఆంజనేయులు అందజా 2 గంటల సమయంలో ఇంటికి వచ్చి తన కూతురు చేయి పట్టి లాగి అత్యాచార ప్రయత్నం చేశాడని, తన కూతురు గట్టిగా అరవడంతో పారిపోయాడని, ఎవరికైనా చెపితే ఫోటోలు సోషల్ మీడియా పెడతానని భయభ్రాంతులకు గురిచేశాడని, తన కూతురిని శారీరకంగా అనుభవించాలనే దురుద్దేశ్యంతో అత్యాచార ప్రయత్నం చేశాడని, నిందితునిపై చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవలసిందిగా కోహిర్ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసిన అప్పటి యస్.హెచ్.ఒ. చెల్లా రాజశేఖర్ ఎస్ఐ గారు, ఇన్వెస్టిగేషన్ అనంతరం చార్జ్ షీట్ దాఖలు చేయగా కేసు పూర్వపరాలను విన్న గౌరవ సెషన్స్ పోక్సో జడ్జి శ్రీమతి కె.జయంతి నిందితునికి, 3-సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 5-వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.




నిందితుని వివరాలు: బేగరి ఆంజనేయులు తండ్రి ప్రభు, వయస్సు:19 సంవత్సరాలు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, కోట్ మర్పల్లి గ్రామం, మర్పల్లి మండలం, వికారాబాద్ జిల్లా


నిందితునికి శిక్షపడేలా ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.సూర్ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి చెల్లా రాజశేఖర్, ప్రస్తుత ఎస్ఐ జి. సతీష్, భరోసా లీగల్ సపోర్ట్ పర్సన్ సౌజన్య, కోర్ట్ డ్యూటీ హెడ్.కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్, శంకర్, కోర్ట్ లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐ. గార్లను ఎస్పీ అభినందించారు.

# ఆస్తి కోసం మరీ ఇంత బరితెగింపా..!?



మాజంలో మానవత్వం మంట కలుస్తోంది. జనగామ జిల్లా ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. ఆస్తి కోసం తండ్రి అంత్యక్రియలను కుమారుడు నిలిపివేశాడు. మూడు రోజులుగా తండ్రి శవాన్ని ఇంటి ముందు ఉంచి ఆస్తి కోసం పట్టుపడుతున్నాడు. జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏవడునూతల గ్రామంలో ఈ అమానుష ఘటన చోటు చేసుకుంది. వెలికట్టే యాదగిరికి ఇద్దరు భార్యలు. మొదటి భార్యకి ఒక కుమారుడు, రెండో భార్యకి ఒక కుమారుడు ఒక కూతురు అన్నారు. యాదగిరికి మొత్తం 15 ఎకరాల భూమి ఉండగా మొదటి భార్య కొడుకుకి ఐదు ఎకరాలు, రెండో భార్య కొడుకుకి ఐదు ఎకరాలు, కూతురికి ఐదు ఎకరాల ఆస్తి మూడు భాగాలుగా పంచాడు. కొద్ది రోజుల క్రితం యాదగిరి రెండో భార్య కుమారుడు చనిపోగా అతనికి భార్య, పిల్లలు ఎవరూ లేకపోవడంతో అతని వాటా ఐదు ఎకరాల ఆస్తిని ఆమె కూతురు పేరు మీద రాసింది.అయితే కూతురికి రాసిన ఐదెకరాల భూమిలో మూడు ఎకరాలు భూమిని అమ్ము కోగా రెండు ఎకరాలు మిగిలింది. తండ్రి యాదగిరి మూడు రోజుల క్రితం సోమవారం రోజు చనిపోయాడు. తండ్రి అంత్యక్రియలను కుమారుడు నిర్వహిం చాలి. రెండవ భార్య కుమారుడు చని పోగా మొదటి భార్య కుమారుడు ఉన్నాడు. దీంతో రెండవ భార్య కూతురు పేరు మీద రాసిన ఐదు ఎకరా ల్లో మిగిలి ఉన్న రెండు ఎకరాలు భూమి తన పేరు మీదకు చేసే వరకు అంత్యక్రియలు జరగనివ్వనని కుమారుడు అడ్డుకున్నాడు. దీంతో అన్న ,చెల్లెల మధ్య ఆస్తి తగాదాతో మూడు రోజుల నుండి తండ్రి అంత్యక్రియలు నిలిచిపోయాయి. ఇంటి ముందు తండ్రి శవం పెట్టుకొని కుమారుడు చెల్లి పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమి కోసం అన్న అడ్డు పడుతున్నాడు. గ్రామంలోని పెద్ద మనుషులు, బందువులు రాజీకి కుదిర్చిన వినకపోవడంతో మూడు రోజులు తండ్రి యాదగిరి దహన సంస్కారాలు నిలిచిపోయాయి. ముందు అంత్యక్రియలు నిర్వహిస్తే తర్వాత ఆస్తుల గురించి చూసుకుందామని చెబుతున్నా అతను వినడం లేదు. ఈ విషయం పోలీసులకూ వెళ్తే కానీ అతను స్పందించడని గ్రామస్తులు పోలీసుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు.

# : నైపుణ్యాభివృద్ధి శిక్షణ కు "మాచన" ఎంపిక - ప్యాడిప్రొక్యుర్మెంట్ ఛాలెంజెస్ లో శిక్షణ



**సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ :** ధాన్యం సేకరణ లో సవాళ్ల ను ఎదుర్కోవడానికి పౌర సరఫరాల శాఖ నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణ ఇస్తోంది. ఈ శిక్షణకు నల్లగొండ జిల్లా పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ ఎంపికయ్యారు. ఈ మేరకు తనకు మంగళవారం నాడు సమాచారం అందిందని రఘునందన్ బుధవారం వెల్లడించారు. ఈ శిక్షణను హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్ సి ఆర్ హెచ్ ఆర్ డి)లో గురువారం నుంచి 3 రోజుల పాటు నిర్వహిస్తారు. పౌర సరఫరాల శాఖ ఏసిఎస్వో లను , ఎన్ఫోర్స్ మెంట్ డి టి లను కొందరిని ఈ శిక్షణ కు గాను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. ఈ శిక్షణ కు ఎంపికవడం ఎంతో గర్వ కారణమని రఘునందన్ అభిప్రాయపడ్డారు. ప్యాడి ప్రోక్యూర్మెంట్ అండ్ ఛాలెంజెస్ ట్రైనింగ్ లో పాల్గొనడం ద్వారా ధాన్యం సేకరణ సవాళ్లను ధీటుగా ఎదుర్కోగలిగే నైపుణ్యాభివృద్ధి ఒనగూరుతుందన్న ఆశాభావాన్ని "మాచన" వ్యక్తం చేశారు.

# వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు : సీఈ జేఆర్ చౌహాన్



**సత్యమేవ జయతే - ఆదిలాబాద్** ఆదిలాబాద్ : జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్టు విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ జేఆర్ చౌహన్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 1. 902 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతుండగా 2.05 మిలియన్ యూనిట్ల సరఫరా ఉందన్నారు. రాబోయే రోజుల్లో వేసవి తీవ్రత దృష్ట్యా విద్యుత్తు వినియోగం పెరిగే అవకాశాలు ఉండడంతో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. మరో 15 రోజుల్లో వ్యవసాయ విద్యుత్ డిమాండ్ తగ్గనుందన్నారు జిల్లాలో విద్యుత్ సరఫరా మెరుగుపరచడంలో భాగంగా 100 కెవీ ట్రాన్స్ ఫార్మర్లు 20, సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్లు 85 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మరో 100 ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. జిల్లాకు కొత్తగా 33 కేవీ స్టాండ్ బై లైన్లు మంజూరు అయ్యాయని వివరించారు. నాలుగు లైన్ల పనులు జరుగుతుండగా, మరో రెండు లైన్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు. జిల్లాలో ఏడాది కొత్తగా 18 వందల వ్యవసాయ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. వానకాలం నాటికి మరో 1200 ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విద్యుత్తు వినియోగదారులు ఎలాంటి సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ 1912 నెంబర్ కు ఫోన్ చేసి పరిష్కరించుకోవాలని సూచించారు.ల

# కుంభమేళాకు వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్! ఇక ట్రాఫిక్‌తో నో టెన్షన్..

మహాకుంభమేళాలో కోట్ల మంది భక్తులు పాల్గొంటున్నారు. దీంతో ఉత్తరప్రదేశ్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఈ సమస్య నుంచి భక్తులను బయటపడేసేందుకు యూపీ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలు ప్రారంభించింది. మరి ఆ సర్వీస్ ధర, ఎలా బుక్ చేసుకోవాలనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. 12 ఏళ్లకు ఒకసారి మాత్రమే జరిగే మహాకుంభమేళా ఈ సారి కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు కోట్ల సంఖ్యలో వెళ్తున్నారు. ఇప్పటికే దాదాపు 42 కోట్ల మంది కుంభమేళాలో పాల్గొని.. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు సమాచారం. అయితే.. దేశవిదేశాల నుంచి భక్తులు కుంభమేళాలో పాల్గొనేందుకు వస్తుండటంతో.. ఉత్తరప్రదేశ్‌కు వెళ్లే దారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. కొన్ని చోట్ల అయితే.. వంద కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ముందుకు వెళ్లే పరిస్థితి లేదని.. దాదాపు 300 కిలో మీటర్లు ట్రాఫిక్ జామ్ అవ్వడంతో.. చాలా మందిని వెనక్కి వెళ్లిపోవాల్సిందిగా భక్తులకు పోలీసులు సూచినలు చేస్తున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంత భారీ ఎత్తున్న భక్తులు కుంభమేళా కోసం వెళ్తున్నారు.
చాలా మంది మార్గమధ్యలోనే ట్రాఫిక్‌లో గంటల తరబడి ఇరుక్కుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో ముందుకు వచ్చింది. ప్రయాగ్‌రాజ్ ఏయిర్ పోర్టు నుంచి త్రివేణి సంగమం వరకు హెలికాప్టర్ సేవలు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ ఎకో టూరిజం డెవలప్‌మెంట్ బోర్డు, ఫ్లై ఓలా భాగస్వామ్యంతో ఈ హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. విమానం ద్వారా.. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకునే భక్తులు.. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా త్రివేణి సంగమానికి చేరుకోవడానికి వీలు లేకపోవడంతో హెలికాప్టర్ సేవలు ప్రారంభించారు. రోడ్డు మార్గంలో వెళ్తే.. ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ కారణంగా గంటలకు గంటల సమయం పడుతోంది.ప్రయాగ్‌రాజ్ నుంచి నేరుగా త్రివేణి సంగమం వరకు ఏర్పాటు చేసిన ఈ హెలికాప్టర్ సేవలు మాత్రం చాలా ఖర్చుతో కూడుకున్న అంశం. ఎయిర్‌పోర్టులో దిగి 23.7 కిలో మీటర్ల దూరంలో ఉన్న త్రివేణి సంగమానికి హెలికాప్టర్‌లో డైరెక్టుగా వెళ్లాలంటే.. ఒక్కో ప్రయాణికుడు రూ.35 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందులోనే హెలికాప్టర్ ఛార్జీ, బోట్ ట్రాన్స్‌పోర్ట్, ఇతర సేవలు కూడా ఇస్తారు. ఈ హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవాలంటే ముందుగానే ఫ్లై ఓలా వెబ్‌సైట్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ సేవలు అప్ అండ్ డౌన్ ఉంటాయి. రూ.35 వేలతో టిక్కెట్ బుక్ చేసుకుంటే.. ఎయిర్ పోర్ట్ నుంచి త్రివేణి సంగమానికి తీసుకెళ్లి.. పుణ్యస్నానాలు ఆచరించి, ఇతర కార్యక్రమాలు ముగించుకున్న తర్వాత తిరిగి ఎయిర్ పోర్ట్‌కు తీసుకెళ్తారు.ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు పలు ఘాట్లు ఉన్నప్పటికీ భక్తులు ఎక్కువగా త్రివేణి సంగమంలోనే పుణ్యస్నానాలు ఆచరించేందుకు మక్కువ చూపుతున్నారు. అందుకు కారణం ఏంటంటే.. మూడు నదులు(గంగా, యమునా, సరస్వతి) కలిసే ప్రదేశాన్నే త్రివేణి సంగమం అంటారు. హిందూ ధర్మ ఆచారం ప్రకారం సాగర మథనం జరిగిన సమయంలో ఇదే ప్రదేశంలో అమృతం వచ్చినట్లు భక్తులు విశ్వసిస్తారు. ఆ కారణంగానే ఇక్కడ పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఆసక్తి చూపిస్తారు.

# దేశం పరిస్థితి ఇలా ఎందుకున్నది?



డబ్బు ఐదేండ్ల స్వాతంత్ర్యం. విదేశాల్లో ఎక్కడచూసినా భారతదేశ మేధావులు. దేశంలో 40 శాతం ఉత్సాహవంతులైన యువత. కన్నపిల్లల మీద అమిత ప్రేమ ఉండి వారికోసం తమ సమయం, ధనం ఏదైనా ఖర్చుపెట్టే అమ్మత హృదయులైన తల్లిదండ్రులు. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంత సారవంతమైన భూమి, జీవనదులు, కష్టపడే రైతులున్న దేశంలో ఇంకా సమస్యలెందుకున్నట్లో.యూట్యూబ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో మోసం చేసే బాబాలు, జ్యోతిష్యులు, ఉద్రిక్తతలు పెంచే వీడియోలు తప్ప యువతకు నిజంగా పనికివచ్చేవి 10 శాతం కూడా లేవు. తమ కాళ్ల మీద తాము నిలబడాలనే స్వాతంత్ర్యం కంటే ఇంట్లో పెద్దవాళ్ల మాట వినకూడదన్నదే స్వాతంత్ర్యం అనుకుంటున్నారు యువత. అటువంటి వాళ్లను అర్థం చేసుకోలేక పెద్దవాళ్లు బాధపడుతున్నారు.భారత దేశంలో అన్ని రకాల ప్రకృతి, మానవ వనరులు ఉన్నాయి. అయి నా మరెందుకు దేశం ఇంకా సమస్యలతో సత మతమౌతున్నది. చదువుకున్నవారికి సరైన ఉద్యోగాలు లేవు. రైతులకు వసతులు లేవు. తల్లిదండ్రులకు పిల్లల ఆదరణ లేదు. ఉద్యోగాలున్నా సరైన జీతాల్లేవు. ఈ పదేండ్లలో పెరిగిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, విస్తరించిన వ్యాపారాలతో భారతీయులు రెండు వర్గాలుగా చీలిపోయారు. ధనవంతులు, పేదవాళ్లు. ఉన్నవాళ్లు లీటర్ 3 లక్షల హిమాలయాల మంచినీళ్లు తాగుతుంటే, కటిక పేదవాళ్లు కుంటలలో నీళ్లు పట్టుకుంటున్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తిండి ఇవ్వకపోయినా కనీసం ప్రాణం నిలిపే తాగునీరు ఇవ్వలేకపోయిందా? అసలు ఈ దుస్థితికి కారణాలు కనుక్కుంటే, పరిష్కారాలు చూసుకోవచ్చు.వెయ్యేండ్ల తర్వాత స్వాతంత్ర్యం వచ్చిన దేశంలో ముఖ్య అవసరాల గురించి అప్పటి నాయకులు ఆలోచించారా? 1947 వరకు తొక్కిపెట్టబడిన ప్రజలకు ఏం కావాలి? సరిపోయినంత ఆహారం, తెలివిని ఉపయోగించటానికి విద్య, ఆరోగ్యానికి వైద్యం. మరి మొదటి ప్రధాని ఏం చేశారు? దేశమంతా కావలసిన సాగునీటికి ప్రణాళికలు వేశారా? లేదు. 90 శాతం నిరక్షరాస్యులుగా ఉన్న ప్రజలకు నిర్బంధ విద్య 12వ తరగతి దాకా విధించి, పాఠశాలలు తెరిచారా? లేదు. ఐఐటీలు, ఐఐఎంలు తెరిచి అప్పటికే విద్యార్థతలున్నవారు ఇంకా పైకి చదవటానికి దోహదం చేశారు. ఆ ప్రయత్నం దేశం కోసమైతే బాగుండేది కానీ, ఆ విద్యార్థులు ప్రజాధనంతో చదువుకొని డిగ్రీ రాగానే అమెరికా వెళ్లిపోయారు. వైద్య వృత్తిలోనూ అదే జరిగింది. ఇంజినీర్లు, మేనేజర్లు, డాక్టర్లు ఇలా తెలివైనవారి మేధోవలస జరిగి మన ప్రధాని నె హ్రూ అమెరికాకు 'జాతిపిత' అయ్యారు. అంత విలువైన విద్య గరిపినవాళ్లకు కనీసం ఐదేండ్లు దేశంలోనే పని చేయాలన్న నిబంధన పెట్టాలని అప్పటి మన ప్రధానికి తట్టలేదు. ఎరిత్రియా అన్న తూర్పు ఆఫ్రికా దేశంలో బీఏ చేసినవాడు కూడా పదేండ్లు దేశంలోనే పనిచేయాలనే నిబంధన ఉన్నది నేటికీ. మరి విదేశాల్లో చదివిన నెహ్రూకు ఆ తెలివి ఎందుకు లేదో ఆశ్చర్యమే! లేక కావాలనే అలా చేశారా?ఇక ఆహారం అందించే రైతుకు కావలసిన నీరు, విద్యుత్తు, పెట్టుబడి ప్రభుత్వం ఏర్పాటు చేసిందా అంటే అదీ లేదు. నేటికీ 75 శాతం వ్యవసాయదారులు వర్షం మీదే ఆధారపడుతున్నారు. ఇక సునామీ లాగ విరుచుకుపడ్డ ప్రపంచీకరణలో బాగుపడ్డది వ్యాపారస్థులు. నష్టపోయినది సామాన్య ప్రజలు. గాంధీజీ ఒక మాటన్నారు 'వ్యాపారం విజృంభిస్తే మానవ విలువలు నశిస్తాయి'. (వేర్ కామర్స్ డామినేట్స్, దేర్ మోరల్స్ డిగ్రేడ్) అని. ఇప్పుడు అదే చూస్తున్నాం. అధిక సమయం పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము, తమ రాజకీయ నాయకుల అవినీతిని కాపాడుకుంటే, ఇప్పుడు ఒక దశాబ్ద కాలం నుంచీ పాలిస్తున్న భారతీయ జనతా పార్టీ తన గుంపును గుజరాతీ కార్పొరేట్లకి కుదించింది. తమది అవినీతి రహిత పార్టీ అని గొప్పలు చెప్పుకొంటున్నది. ఇప్పుడు అందరికీ వస్తున్న సందేహం అవినీతి ఎక్కువ ప్రమాదకరమా? ఆశ్రిత పక్షపాతం అంతకంటే ప్రమాదకరమా అని! రెండోదే ఎక్కువ ప్రమా దం అనిపిస్తున్నది. ఆ వ్యాపారస్థులు ప్రపంచ కుబేరులవుతుంటే దేశంలో తలసరి ఆదాయం క్షీణించిపోతున్నది. ఈ తొమ్మిదేండ్ల కాలంలో కొన్ని కోట్ల మంది దిగువ, మధ్య తరగతివారు పేదరికంలోకి, మధ్య మధ్యతరగతివారు దిగువకి, ఎగువ మధ్య తరగతివారు తమ కిందివర్గమైన మధ్య మధ్య తరగతికి జారిపోయారు. ఉద్యోగాలు, ఉపాధిలేని యువతలో నేర ప్రవృత్తి పెరుగుతున్నది. ఆర్థిక వనరులు సరిగా లేక సంసారాలు విసుగు, నిరాశతో అవిచ్ఛిన్నమవుతున్నాయి. డబ్బుకు తప్ప ఇంక దేనికీ విలువ ఇవ్వకుండా తయారవుతున్నారు దాదా పు 100 కోట్ల మంది. ఇంక భవిష్యత్తు ఊహించాలంటేనే భయంకరంగా కనిపిస్తున్నది.ఇక ఇండియా షైనింగ్ అని బీజేపీ ఎప్పటినుంచి మొదలుపెట్టిందో సగటు భారతీయులు అదే నిజమని నమ్మి గొప్పలు చెప్పుకోవడమే తప్ప, నిజమైన విలువలేమిటో తెలుసుకోవటం లేదు. రామాయణం, మహాభారతం, భగవద్గీత మనదనే ప్రవచనాలు వింటున్నారు కానీ, అసలు విలువలు పాటించటం లేదు. భగవంతుడంటూ నైరూప్య (అబ్‌స్ట్రాక్ట్) ప్రవచనాలు యువతకు రుచించటం లేదు. ఏ పనీ లేనివాళ్లు ప్రేమలని వెంటపడి వాళ్లని వీళ్లు, వీళ్లని వాళ్లు మోసం చేసుకుంటూ చంపేదాకా వెళ్తున్నారు. శాస్త్రీయమైన విజ్ఞానం అం దించేవాళ్లే లేరు. యూట్యూబ్ ఇతర సామాజిక మాధ్యమాల్లో మోసం చేసే బాబా లు, జ్యోతిష్యులు, ఉద్రిక్తతలు పెంచే వీడియోలు తప్ప యువతకు నిజంగా పనికివచ్చేవి 10 శాతం కూడా లేవు. తమ కాళ్ల మీద తాము నిలబడాలనే స్వాతంత్ర్యం కంటే ఇంట్లో పెద్దవాళ్ల మాట వినకూడదన్నదే స్వాతంత్ర్యం అనుకుంటున్నారు యువత. అటువంటి వాళ్లను అర్థం చేసుకోలేక పెద్దవాళు ్ళ బాధపడుతున్నారు.ర్థికంగా తృప్తి కాక, సంసారంలో బాధలతో కోట్ల కుటుంబాలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. అసూయ, ద్వేషాలతో ప్రజలు దిగజారిపోతున్నారు. సంయమనం, నిజాయితీ, నిబద్ధత, పక్కవాడి ప్రగతి చూసి సంతోషించటం, బీదవారికి దానం చేయటం లాంటి గుణాలు మాయమవుతున్నాయి. మరి ప్రజలను ఎలా బాగుచేయాలో ఆలోచించవలసిన అవసరం, బాధ్యత ప్రతి భారతీయుడి మీద ఉన్నది.




చికెన్ కర్రీస్ కాదు.. చికెన్ వర్రీసే ఇప్పుడు ట్రెండీ టాపిక్. చికెన్ తింటే అంతేనా..! గుడ్డు కూడా వెరీ బ్యాడా !! అనే భయాలే ఎటుచూసినా.. కోళ్లే కదా అని తేలిగ్గా తీసుకుంటే మన కిందకీ నీళ్లొచ్చేస్తాయి. ప్రజారోగ్యాలకు ప్రమాదాలు పొంచి ఉంటాయ్. బర్డ్ ఫ్లూ ఎంత లోతుల్లోకెళ్లి కెలికేస్తుందంటే.. లక్షలాది కోళ్లు మృత్యువాత పడి పౌల్ట్రీ రంగం కుదేలైపొయ్యి.. బ్రాండెడ్ చికెన్ కంపెనీల్లోనే వందలాది ఔట్‌లెట్లు మూసుకుపోయేంతలా.. అంత పెద్ద కేఎఫ్‌సీ వాళ్లే చికెన్ రేట్‌కార్డుల్ని మార్చుకునేంతలా..%దీఱతీస ఖీశ్రీబ%: చికెన్ తింటే ఇక అంతేనా? తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ టెర్రర్.. %ఒక్కసారిగా తల వాచిపోతుంది.. కనురెప్పలు మూతబడతాయి.. తీవ్ర అలసటతో కదల్లేని పరిస్థితి. కనీసం కూత వెయ్యడానిక్కూడా శక్తి ఉండదు. ఒక్కటొక్కటిగా ఈకలు పెకలించుకుపోతాయ్. కానీ.. బాధను పైకి చెప్పుకోలేని మూగజీవాలు..! ఏవియన్ ఫ్లూ.. కోళ్ల అరోగ్యాన్ని ఎంత తీవ్రంగా దెబ్బతీస్తుందంటే ఒక్కోసారి గంటల్లోనే ప్రాణం పోవచ్చు. అవి పెట్టే గుడ్లు కూడా షేపులు మారిపోయి.. పైపెంకు లేకుండా ఉంటాయి. ఇవన్నీ నిశితంగా పరిశీలిస్తే తప్ప తెలీదు.. ఆ కోళ్లకు ఫ్లూ సోకిందని. మరి.. కోళ్లనుంచి మనకు సోకితే.. బర్డ్‌ఫ్లూతో మనిషికి ఎంత ముప్పు..?చికెన్ కర్రీస్ కాదు.. చికెన్ వర్రీసే ఇప్పుడు ట్రెండీ టాపిక్. చికెన్ తింటే అంతేనా..! గుడ్డు కూడా వెరీ బ్యాడా !! అనే భయాలే ఎటుచూసినా.. కోళ్లే కదా అని తేలిగ్గా తీసుకుంటే మన కిందకీ నీళ్లొచ్చేస్తాయి. ప్రజారోగ్యాలకు ప్రమాదాలు పొంచి ఉంటాయ్. బర్డ్ ఫ్లూ ఎంత లోతుల్లోకెళ్లి కెలికేస్తుందంటే.. లక్షలాది కోళ్లు మృత్యువాత పడి పౌల్ట్రీ రంగం కుదేలైపొయ్యి.. బ్రాండెడ్ చికెన్ కంపెనీల్లోనే వందలాది ఔట్‌లెట్లు మూసుకుపోయేంతలా.. అంత పెద్ద కేఎఫ్‌సీ వాళ్లే చికెన్ రేట్‌కార్డుల్ని మార్చుకునేంతలా.. చివరికి.. పెళ్లిళ్ల డిన్నర్ మెనూల్లో సడన్‌గా కనిపించకుండా పోయేంతలా.. తెలుగురాష్ట్రాల బార్డర్‌లో టెన్షన్లు పుట్టించేంతలా.. అమెరికా హెల్త్ ఎమర్జెన్సీ విధించేంతలా.. వరల్డ్ హెల్త్ ఆర్గనేజేషనే చేతులెత్తేసేంత సీరియస్‌గా మారబోతోంది సిట్యువేషన్..వియన్ ఇన్‌ఫ్లుయెంజా.. కోళ్లకు, వాటి ద్వారా మనుషులకు వ్యాపించే ప్రాణాంతకమైన బర్డ్‌ఫ్లూ వైరస్.. తొలిసారిగా ఇండియాలో 2006లో మహారాష్ట్రలోని నవాపూర్ అనే గ్రామంలోని ఒక పౌల్ట్రీ ఫామ్‌లో బైటపడింది. అప్పటినుంచి ఏటా మన దేశంలో బర్డ్‌ఫ్లూ అలారమ్ మోగుతూనే ఉంది. మహారాష్ట్ర, కేరళ, బెంగాల్, ఒడిషా, జార[illegible]ండ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో దాదాపు 25 సీజన్లలో విరుచుకుపడింది ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా. ఇంతవరకూ బర్డ్‌ఫ్లూ ఫియర్‌తో 90 లక్షల కోళ్లు వధకు గురయ్యాయి. వాటితో పాటు పౌల్ట్రీ రంగానికి వేల కోట్లలో నష్టాలు కూడా. లేటెస్ట్‌గా మళ్లీ దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల్లో మోత మోగిస్తోంది బర్డ్‌ఫ్లూ మహమ్మారి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్నికుదిపేస్తోంది బర్డ్ ఫ్లూ వైరస్..పశ్చిమగోదావరి జిల్లా తణుకు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, భీమడోలు, కొల్లేరు సమీప ప్రాంతాల్లోని కోళ్లఫారాల్లో మరణ మృదంగం.. చూస్తుండగానే లక్షలాది కోళ్లు కుప్పకూలిపోతున్నాయి. కానూరు, వేల్పూరులో ఏకంగా ఐదు లక్షల కోళ్లు మృత్యువాత పడ్డాయి. 15 రోజులుగా వణికిస్తున్న అంతుబట్టని వైరస్‌పై కొంత క్లారిటీ ఐతే ఉంది. ఐనా.. కోళ్ల నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని భోపాల్‌లోని యానిమల్ డిసీజెస్ ల్యాబ్‌కు పంపితే%ౌ% ఇది మరేదో కాదని.. ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజా-%ౖ5చీ%1 అని తేల్చేశారు. ల్యాబ్ రిపోర్ట్ రాగానే రాజమండ్రిలో అత్యవసర సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ప్రశాంతి.పౌల్ట్రీ ఫామ్ చుట్టుపక్కన కిలోమీటరు దూరం వరకు రెడ్‌జోన్‌గా.. పది కిలోమీటర్లు సర్విలెన్స్ జోన్‌గా ప్రకటించారు. మనుషుల సంచారాన్ని కూడా నియంత్రించారు. బర్డ్ ఫ్లూ పాజిటివ్ అని తేలిన కోళ్లను బతికుండగానే పూడ్చిపెట్టాలని, కోడిగుడ్లనూ నిర్మూలించాలని ఆదేశాలొచ్చేశాయ్. పూడ్చిపెట్టే ఒక్కో కోడికి 90 రూపాయల చొప్పున పరిహారం కూడా అందిస్తోంది ప్రభుత్వం. లక్షలు పెట్టి దాణా వేసి, పెంచుకున్న కోళ్లు కళ్లముందే నిమిషాల్లో చచ్చిపోతుంటే లబోదిబోమంటున్నారు పౌల్ట్రీ యజమానులు..కొల్లేరు సరస్సుకు వలస పక్షులు ఎక్కువగా రావడం వల్ల వాటి ద్వారా కోళ్లకు వైరస్ వ్యాపించి ఉంటుందా? చనిపోయిన కోళ్లను శాస్త్రీయంగా ఖననం చేయని పౌల్ట్రీ యజమానుల అలసత్వమే కారణమా..? అని ఆరా తీస్తున్నారు. కానీ.. ఉష్ణోగ్రతలు 32 నుంచి 34 డిగ్రీల మధ్య ఉంటేనే బర్డ్‌ఫ్లూ వైరస్ బతికుంటుంది. ప్రస్తుతం సగటున 34 డిగ్రీల పైనే టెంపరేచర్ నమోదౌతోంది కనుక.. బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నియంత్రణలో ఉంటుంది అనేది ఒక భరోసా. కానీ.. ఉమ్మడి గోదావరి జిల్లాలనుంచి పక్కనే ఉన్న ఎన్టీఆర్‌జిల్లాకూ పాకింది బర్డ్ ఫ్లూ. చనిపోయిన కోళ్లను గొయ్యి తవ్వి ఎక్కడికక్కడే పాతిపెట్టేస్తున్న దృశ్యాలైతే హృదయ విదారకం.కొన్నేళ్ల కిందట ఒకసారి బర్డ్‌ఫ్లూ వైరస్ కనిపించింది. కానీ అలా వచ్చి ఇలా వెళ్లిపోయింది. ఈసారి మాత్రం పౌల్ట్రీ పరిశ్రమను నాశనం చేసేదాకా వదిలేలా లేదు.చనిపోయిన కోళ్లను భూమిలో పూడ్చిపెట్టాలి.. లేదా జనావాసాలకు దూరంగా డిస్పోజ్ చేయాలన్నది అధికారుల ఆదేశం. కానీ.. పంటకాలవల్లో పడేస్తూ జనారోగ్యంతో చెలగాటమాడితే..!పశుసంవర్ధక శాఖ ఎంత అప్రమత్తమైనా.. ఎన్ని చర్యలు తీసుకున్నా అధికారుల కళ్లు గప్పి కోళ్లను మాయం చేస్తున్నారు పౌల్ట్రీ ఓనర్లు. పశ్చిమగోదావరి జిల్లాలో కొన్నిచోట్ల బర్డ్ ఫ్లూ వైరస్‌ను గుర్తించిన పౌల్ట్రీల్లోంచి గుట్టుచప్పుడు కాకుండా కోళ్లను తరలిస్తున్నారు. కనిపిస్తే కోళ్లను చంపేస్తారనే భయంతో రాత్రికి రాత్రే ఇతర ప్రాంతాలకు సర్దేస్తున్నారు. దీంతో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి సులభంగానే జరిగిపోతోంది. అటు.. ముందే మేలుకున్న పొరుగురాష్ట్రం తెలంగాణ సరిహద్దుల్లో 24 ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ఏపీ నుంచి రవాణా ఔతున్న కోళ్లను తిప్పి పంపుతున్నారు తెలంగాణ రవాణా శాఖ అధికారులు.చెక్ పోస్టుల్లో మూడు షిఫ్టుల్లో పనిచేస్తూ పూర్తి నిఘా పెట్టారు. బర్డ్ ఫ్లూ పూర్తిగా కంట్రోల్లోకి వచ్చేవరకు ఇలా నిషేధాజ్ఞలు కొనసాగుతాయ్. సో.. కోళ్ల వ్యాన్లకు తెలంగాణలో నో ఎంట్రీ అన్నమాట. ఆ రేంజ్‌లో ఉంది తెలుగురాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ టెర్రర్.గత ఏప్రిల్‌లో అమెరికానూ వణికించింది బర్డ్‌ఫ్లూ. కోళ్ల నుంచి 70 మంది మనుషులకు సోకింది. కానీ.. మనిషి నుంచి మనిషికి బర్డ్‌ఫ్లూ వ్యాపిస్తుందా.. ప్రజారోగ్యం నిజంగానే ప్రమాదంలో పడుతుందా అనే స్పష్టతైతే లేదు.. సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇది. ఐనా.. బర్డ్‌ఫ్లూ అనగానే ఎందుకంత టెర్రర్.. పౌల్ట్రీ ప్రొడక్ట్స్ తింటే మనకూ బర్డ్‌ఫ్లూ సోకుతుందా.. ?

కోళ్ల ఫారమ్‌లో పనిచేసేవాళ్లకు, కోళ్లకు దగ్గరగా మెలిగేవాళ్లకు మాత్రమే బర్డ్‌ఫ్లూ సులభంగా సోకే అవకాశముంది. మరి.. చికెన్ తింటే అంతేనా.. గుడ్డు కూడా వెరీ బ్యాడా !! అనే డౌట్లకు సమాధానమెక్కడ? వైరస్ సోకని కోడి మాంసాన్ని, గుడ్లను బాగా ఉడికించి భేషుగ్గా తినొచ్చు. కానీ.. వైరస్ సోకిన కోడి ఏది.. సోకని కోడి ఏది స్పష్టంగా తెలిసేదెలా..? అందుకే.. కొన్నిరోజుల పాటు చికెన్‌కు దూరంగా ఉండడమే మంచిది. జిహ్వచాపల్యాన్ని తట్టుకోలేక చికెన్ తింటే ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే.

**చికెన్‌ను 160 ఫారన్ హిట్‌లో వండుకోవాలి..**
**హాఫ్ బాయిల్డ్ ఎగ్, ఆమ్లెట్ అస్సలు తినొద్దు..**
**చికెన్ కడిగేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి..**
**గ్రిల్డ్ చికెన్ , ఉడికి ఉడకని చికెన్ తినొద్దు**

%ఇవీ డాక్టర్లు జారీ చేసే హెచ్చరికలు. బ్రాయిలర్ కోళ్లకు మాత్రమే కాదు.. నాటు కోడికి సైతం బర్డ్ ఫ్లు ఎఫెక్ట్ ఐనట్టు ఆధారాలున్నాయి. ఒకవేళ కోళ్లకు దగ్గరగా ఉండడం వల్లో.. కోళ్లను తినడం వల్లో బర్డ్‌ఫ్లూ సోకిందే అనుకుందాం.. వెంటనే గుర్తించేదెలా? ఊపిరి పీల్చుకోడానికి ఇబ్బంది పడ్డం. డయేరియా, పొత్తికడుపులో విపరీతమైన నొప్పి.. వాంతులు, నాడి సంబంధింత సమస్యలు.. ఇలా అనేక రూపాల్లో బర్డ్‌ఫ్లూ సంకేతాలు కనిపిస్తాయి.బర్డ్‌ఫ్లూతో కోళ్లు చనిపోయిన ప్రాంతాల్లో.. పది కిలోమీటర్ల దూరం వరకు చికెన్ షాపులు ఉండొద్దని, చికెన్ గానీ, గుడ్లను కానీ తినొద్దని దండోరా వేస్తున్నారు. అమ్మడం, కొనడం, తినడం కాదు.. ట్రాన్స్‌పోర్ట్ చేసినా నేరమేనట. ఫలితం.. రెండు తెలుగు రాష్ట్రాల్లో చికెన్ అమ్మకాలు దారుణంగా పడిపోవడం.బర్డ్‌ఫ్లూ వైరస్ ఏపీ నుంచి తెలంగాణకు పాకిందా లేదా తెలీదు. జనంలో మాత్రం వణుకు మొదలైంది. కరీంనగర్ జిల్లాలో సమ్మక్క, సారక్క వేడుకలు జరుగుతున్నాయి. కోడినే మొక్కుగా చెల్లించడం ఆనవాయితీ. ఐనాసరే కోళ్ల వైపు చూడ్డానికే జంకుతున్నారు అక్కడి జనం. హైదరాబాద్‌లో ప్రతిరోజు సగటున ఆరు లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరిగేవి. ఇప్పుడవి సగానికి సగం పడిపోయాయి. గత వారంలో 210 రూపాయలమ్మిన కిలో చికెన్ ఇప్పుడు 150కిచ్చినా కొనేవాళ్లు లేరు.బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో కోడిగుడ్డు పెట్టొద్దని విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. వారం రోజులపాటు కోనసీమ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు కోడిగుడ్ల సప్లయ్ ఆగిపోయింది.ఇంకో షాకింగ్ న్యూస్ ఏంటంటే.. కోళ్ల నుంచి మనకే కాదు.. జంతువులకు సైతం బర్డ్ ఫ్లూ సోకే ప్రమాదముందట. ఇళ్లలో పెంచుకునే పిల్లులు, కుక్కలతో కూడా అంటీముట్టనట్టు ఉంటేనే బెటర్. సో.. బివేర్ ఆఫ్ బర్డ్‌ఫ్లూ.

# పదో తరగతి మార్కులతో తపాలా శాఖలో భారీగా ఉద్యోగాలు!




తెలుగు రాష్ట్రాల్లోని పదో తరగతి పాసైన వారికి తపాలా శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే కేవలం పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. మొత్తం పోస్టుల సంఖ్య, దరఖాస్తు విధానం వంటి ఇతర వివరాలు ఇక్కడ తెలుసుకోవచ్చు..దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిళ్లలో భారీగా ఉద్యోగాల భర్తీకి తాజాగా ఇండియా పోస్ట్ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 21,413 గ్రామీణ డాక్ సేవక్ (జీడీఎస్) ఖాళీలను ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేయనున్నారు. ఈ పోస్టుల భర్తీకి ఎలాంటి రాత పరీక్ష లేకుండానే.. పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా ఈ నియామకాలు చేపడతారు. ఈపోస్టులకు ఎంపికైనవారు బ్రాంచ్‌పోస్టు మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ (ఏబీపీఎం), డాక్ సేవక్ హోదాలతో విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం ఖాళీల్లో ఆంధ్రప్రదేశ్‌లో 1215, తెలంగాణలో 519 చొప్పున ఖాళీలు ఉన్నాయి. ఈ పోస్టులకు ఎంపికైనవారు రోజుకు నాలుగు గంటలు పనిచేస్తే సరిపోతుంది. వీటితోపాటు ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకుకు సంబంధించిన సేవలకు గానూ ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో బీపీఎం/ ఏబీపీఎం/ డాక్ సేవక్‌లకు ప్రోత్సాహం అందిస్తారు.

రాష్ట్రాల వారీగా ఖాళీల వివరాలు..
ఆంధ్రప్రదేశ్ పోస్టుల సంఖ్య: 1,215
అస్సాం పోస్టుల సంఖ్య: 555
బీహార్ పోస్టుల సంఖ్య: 783
ఛత్తీస్‌గఢ్ పోస్టుల సంఖ్య: 638
ఢిల్లీ పోస్టుల సంఖ్య: 30
గుజరాత్ పోస్టుల సంఖ్య: 1,203
హరియాణా పోస్టుల సంఖ్య: 82
హిమాచల్‌ప్రదేశ్ పోస్టుల సంఖ్య: 331
జమ్మూ అండ్ కశ్మీర్ పోస్టుల సంఖ్య: 255
జారండ్ పోస్టుల సంఖ్య: 822
కర్ణాటక పోస్టుల సంఖ్య: 1,135
కేరళ పోస్టుల సంఖ్య: 1,385
మధ్యప్రదేశ్ పోస్టుల సంఖ్య: 1,314
మహారాష్ట్ర పోస్టుల సంఖ్య: 1,498
నార్త్ ఈస్ట్రన్ పోస్టుల సంఖ్య: 1,260
ఒడిశా పోస్టుల సంఖ్య: 1,101
పంజాబ్ పోస్టుల సంఖ్య: 400
రాజస్థాన్ పోస్టుల సంఖ్య: 2718
తమిళనాడు పోస్టుల సంఖ్య: 2,292
తెలంగాణ పోస్టుల సంఖ్య: 519
ఉత్తర్ ప్రదేశ్ పోస్టుల సంఖ్య: 3,004
ఉత్తరాఖండ్ పోస్టుల సంఖ్య: 568
పశ్చిమ్ బెంగాల్ పోస్టుల సంఖ్య: 923

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎవరైనా పదో తరగతిలో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. అయితే మ్యాథ్స్, ఇంగ్లిష్, స్థానిక భాష తప్పనిసరిగా సబ్జెక్టులుగా చదివి ఉండాలి. వీరికి కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఉండాలి. సైకిల్ తొక్కటం కూడా వచ్చి ఉండాలి. అభ్యర్థుల 18 నుంచి 40 ఏళ్ల మధ్యలో ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో మార్చి 3, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్థులు రూ.100 చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ట్రాన్స్‌ఉమెన్‌లకు మాత్రం ఎలాంటి ఫీజు చెల్లింపులు ఉండవు. ఎలాంటి రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఉండదు. కేవలం పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా మాత్రమే నియామకాలు చేపడతారు. ఎంపికైన వారికి నెలకు బీపీఎం పోస్టులకైతే రూ.12000 నుంచి రూ.29,380, ఏబీపీఎం/ డాక్ సేవక్ పోస్టులకు రూ.10000 నుంచి రూ.24,470 వరకు జీతంగా చెల్లిస్తారు. ఎంపికైన వారిని ఖాళీగా ఉన్న బ్రాంచీలు, హోదా ఆధారంగా ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.

ముఖ్యమైన తేదీలు ఇవే..
ఆన్‌లైన్ దరఖాస్తులకు ప్రారంభ తేదీ: ఫిబ్రవరి 10, 2025.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మార్చి 03, 2025.
దరఖాస్తు సవరణలకు అవకాశం: మార్చి 6, 2025 నుంచి మార్చి 8, 2025 వరకు

# మళ్లీ కులగణన



**ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రీ సర్వే**
**టోల్‌ఫ్రీ, ఆన్‌లైన్, నేరుగా మండల కార్యాలయంలో నమోదు చేసుకునే అవకాశం మూడు పద్ధతుల్లో కొనసాగనున్న రీ సర్వే**
**గతంలో నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొనని జనాభా 3.1శాతం వారందరికీ ఇది మంచి అవకాశం**
**బిసిలకు పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తాం అసెంబ్లీలో తీర్మానం పెట్టి ఆమోదిస్తాం కులగణన బిల్లు కేంద్రానికి పంపి పార్లమెంట్ ఆమోదానికి కృషి చేస్తాం : డిప్యూటీ**

హైదరాబాద్: రాష్ట్రంలో మరోసారి కు ల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సిఎం మల్లు భ ట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుం చి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని వెల్లడించారు. శాసనసభలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు ఆమోదంతో చట్టబద్ధం చే యాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కులగణన బిల్లును కేంద్ర ప్ర భుత్వానికి పంపి, ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో ఆమోదానికి కృషిచేస్తామని తెలిపా రు. ఒబిసిల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకుల అభిప్రాయాలను తీసుకుని, రి జర్వేషన్లపై కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని పోతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సిఎస్ శాం తికుమారి, ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాలతో కలిసి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు.అం తకు ముందు స్థానిక సంస్థల రిజర్వేషన్లపై సిఎం రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో భేటీ అయి చర్చించారు. బిసి కులగణనలపై ఆయా సంఘాలు, నాయకులు వ్య క్తం చేసిన సూచనలు, సలహాలను సిఎం కూలంకషంగా చర్చించారు. అలాగే ఎన్నికల మ్యానిఫెస్టోలో బిసి రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు అయ్యే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తదనంతరం సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మీడియాకు వెల్లడించాల్సిన బాధ్యతలను డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు అప్పగించారు. ఆ మేరకు భట్టి, పొన్నం మీడియా సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, రాష్ట్రంలో గతం లో నిర్వహించిన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొన లేదని, వారి కోసమే మరోసారి సర్వే నిర్వహిస్తున్నట్లు పే ర్కొన్నారు. ఈసారి కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెం బర్, ఆన్‌లైన్‌తో పాటు మండల కార్యాలయాల్లోపజా పాలన అధికారులు ఈ కలుపుకుని పోతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాలతో కలిసి డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో గతంలో నిర్వహించిన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొన లేదని, వారి కోసమే మరోసారి సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసారి కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్, ఆన్‌లైన్‌తో పాటు మండల కార్యాలయాల్లో ప్రజా పాలన అధికారులు ఈ పది రోజులు అందుబాటులో ఉంటారని, అక్కడ వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఇప్పటివరకు నమోదు చేసుకొని వారికి మూడు పద్ధతుల్లో అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ఇంటింటి సర్వేలో వివరాలు వెల్లడించకపోగా, మరికొందరు అందుబాటులో లేకపోవడం వల్ల సర్వేలో పాల్గొనలేదని, వారందరి కోసం మరోసారి అవకాశం ఇస్తున్నట్టు తెలిపారు. కెసిఆర్, కెటిఆర్ వంటి వాళ్లు ఉద్దేశపూర్వకంగా సర్వేలో పాల్గొనలేదని, ఈసారైనా వారు సర్వేలో పాల్గొనాలని సూచించారు. %-%ఒబిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, దశాబ్దాల బిసిల కల నిజం చేస్తామని వెల్లడించారు. సర్వే పూర్తయిన తర్వాత మార్చి మొదటి వారంలో కేబినెట్‌లో తీర్మానం పెట్టనున్నట్లు వెల్లడించారు.అనంతరం అసెంబ్లీలో ఒబిసి రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించి, పార్లమెంట్‌లో బిల్లు పెట్టించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. బిసిల దశాబ్దాల కలను నిజం చేసే అంశంలో తమతో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి ప్రతినిధి బృందం వెళ్లి, ప్రధానితోపాటు అన్ని పార్టీల నేతలను కలిసి బిసి బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. పార్లమెంట్లో ఒబిసిల రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించేందుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను కూడగడతామని, రాజకీయ శక్తులను ఏకం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో కుల గణన విజయవంతం అయితే దేశమంతా చేయాల్సి వస్తుందని అనుకునేవారు రీ సర్వే కోరుతున్నారని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బిసిల దశాబ్దాల కల నెరవేర్చేందుకు రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి..రాజకీయ పక్షాలు,సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాలు, మేధావులు ప్రజా ప్రభుత్వంతో కలిసి రావాలని కోరారు. రాష్ట్రంలో ఒబిసిలకు రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు.దశాబ్దాల బిసిల కలను నిజం చేస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా లక్ష మందికి పైగా సిబ్బందితో పూర్తిగా శాస్త్రీయంగా సమగ్ర ఇంటింటి సర్వే రాష్ట్రంలో జరిగిందని చెప్పారు. రాష్ట్రంలో ఏ ఏ వర్గాల జనాభా ఎంతో శాసనసభలో లెక్కలతో సహా సిఎం రేవంత్ రెడ్డి వివరించారని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో ఒబిసిలు 56 శాతంగా ఉన్నట్టు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడం వల్ల కేంద్రం నుంచి ఫైనాన్స్ కమిషన్ నిధులు రావడం లేదని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కను విలేకరులు అడుగగా, ప్రజల కోసం కొన్ని నెలల ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.

## స్థానిక సమరం మరింత ఆలస్యం



హైదరాబాద్ : మరోసారి కులగణన జరగనున్న కారణంగా స్థానిక సంస్థల ఎ న్నికలు వాయిదా పడే అవకాశం ఉంది. కులగణన సర్వే మళ్లీ చేయాలన్న ప్ర భుత్వ నిర్ణయంతో స్థానిక ఎన్నికలు ఆల స్యం కానున్నాయి. స్థానిక ఎన్నికల్లో బిసిల కు 42 శాతం రిజర్వేషన్లు ఇ స్తామని డిప్యూ టీ సిఎం భట్టి స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్ల పెంపునకు మార్చిలో కే బినెట్ ఆమో దం పొందిన అనంతరం అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేయాల్సి ఉంటుంది. మా ర్చి లో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సంద ర్భంగా బిసి బిల్లు పెట్టేందుకు ప్రభుత్వం సి ద్ధమైంది. అయితే అసెంబ్లీలో బిల్లు ఆమో దం పొందినంత మాత్రాన రిజర్వేషన్లకు చ ట్టబద్దత లభించదు.అందుకు పార్ల మెంట్‌లో కూడా రాష్ట్ర శాసనసభ చేసిన చ ట్టం ఆమోదం పొందవలసి ఉంటుంది. అ యితే ఇప్పటికే కేంద్ర బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ముగిసే నాటికి పార్లమెంట్ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడతాయి. తిరిగి వర్షాకాల సమావేశాల సందర్భంగానే పార్లమెంట్ సమావేశం కానున్నది. ఆ సమావేశాలు ఆరు నెలల వ్యవధి తర్వాత జులై, సెప్టెంబర్ మధ్యన జరుగనున్నాయి. ఒకవేళ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిసి రిజర్వేషన్ల పెంపు బిల్లుకు పార్లమెంట్ ఆమోదం లభించాలంటే అప్పటిదాకా ఆగాల్సిందే.బిసి రిజర్వేషన్ల పెంపు అంశం ఇలాంటి అనేక సాంకేతిక సమస్యలతో ముడిపడి ఉన్న నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుంటే కేంద్రం నుంచి రావలసిన నిధులు ఆగిపోతాయని తెలిసినప్పటికీ రిజర్వేషన్ల ఆమోదానికి సాంకేతిక కారణాలు ముడిపడి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు కూడా సిద్ధపడినట్లు కనిపిస్తోంది. విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క దృష్టికి తీసుకురాగా, ఆయన కూడా ఆ విషయాన్ని ధృవీకరించారు.ప్రజలకు కొంతకాలం పాటు ఆర్థిక నష్టాన్ని కూడా భరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ కారణాలన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసి ఇప్పటికే ఏడాది పూర్తయినప్పటికీ కనీసం మరో ఆరు నెలలైనా ఆగకతప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అయితే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు ప్రతిపాదనలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపింది. దీంతో ఎన్నికలు నిర్వహించేందుకు ఎస్ఇసి సిద్ధమవుతున్న సమయంలో మళ్లీ కులగణన, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తెరపైకి వచ్చింది.


## రేషన్‌కార్డుల రద్దీ

**వేల సంఖ్యలో క్యూ కట్టిన జనం,**
**మొరాయించిన సర్వర్లు దాదాపు**
**18లక్షల రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులకు**
**అవకాశం కొత్త కార్డుల కోసం**
**కులగణనలో 7 లక్షలు, ప్రజావాణిలో**
**12.5లక్షల దరఖాస్తులు ఛార్జీలు**
**పెంచిన మీసేవ నిర్వాహకులు నిరంతర**
**ప్రక్రియ అంటున్న పౌరసరఫరాల శాఖ**



హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులపై ఉత్కంఠ నెలకొంది. దాదాపు నా లుగు సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డుల ద రఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావడంతో ప్రజలు ఒక్కసారిగా మీసేవా కేంద్రాల ముందు క్యూ క ట్టారు. దాంతో మీ సేవా నిర్వహకులకు, స్థానిక పోలీసుల యంత్రాంగానికి తలనొప్పిగా మారింది. రేషన్ కార్డుల ధరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్ర క్రియ అని ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రజ లు మీసేవ కేంద్రాలకు చేరుకున్నారు.వాస్తవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం 2021లో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణను రద్దుచేసింది. దాంతో అ ప్పటి నుంచి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇటీవల ప్రభుత్వ నిర్ణయం ఎంతో ఊరటనిచ్చింది. కొత్త రేషన్ కార్డులపై పౌరసరఫరాల శాఖ జారీచేసిన ఆదేశాల మేరకు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు కొత్త రేషన్ కార్డుల ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభించడంతో బుధవా రం మీ సేవా కేంద్రాల్ల వద్ద జనం కిక్కిరిసిపోయా యి. కొన్ని రోజులుగా పౌరసరఫరాల శాఖ నుంచి డైరెక్టర్,మీసేవ కు రాసిన లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంతో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారు. ప్రజావాణిలో,కులగణనసందర్భంగా, ప్ర జా పాలన కార్యక్రమాల్లో కొత్త రేషన్ కార్డుల కో సం వేలాది మంది పేదలు దరఖాస్తులు చేసుకున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా రేషన్ కా ర్డులు కలిగిఉన్న కుటుంబాలు వారి రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు నోచుకోలేకపోయారు. దాంతో ప్రజానీకం కొత్త రేషన్ కార్డుల కోసం, ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల్లో మార్పుల కోసం మీసేవ కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో 2016 సంవత్సరం నుంచి రేషన్ కార్డులు కలిగి ఉన్న కుటుంబాల సభ్యులకు పుట్టిన పిల్లల వివరాలు చేర్చే అవకాశం లేకుండా పోయింది. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 18లక్షల రేషన్ కార్డుల్లో మార్పుచేర్పులు జరగాల్సి ఉంది. ఇదిలా ఉండగా ప్రజావాణిలో, కులగణన సందర్భంగా, ప్రజా పాలన కార్యక్రమాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్న వారు తిరిగి మీ సేవ కేంద్రాల్లో చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు.

## మహిళ ప్యాంట్ జేబులో పేలిన సెల్ ఫోన్...



కొన్నిసార్లు సెల్ ఫోన్లు కూడా పేలతాయన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఛార్జింగ్ సమయంలో ఫోన్లు పేలిన ఘటనలు చూశాం. అయితే, బ్రెజిల్ లో ఓ మహిళ ప్యాంటు జేబులో సెల్ ఫోన్ పేలిపోయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ మహిళ భర్తతో కలిసి సూపర్ మార్కెట్ లో షాపింగ్ చేస్తోంది. ఆ సమయంలో సెల్ ఫోన్ ను బ్యాక్ పాకెట్ లో పెట్టుకుంది. ఒక్కసారిగా ఫోన్ పేలడంతో మంటలు వచ్చాయి. ఈ ప్రమాదంలో ఆమె నడుము భాగానికి, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సూపర్ మార్కెట్లోని సీసీటీవీ కెమెరాల్లో ఈ ఘటన రికార్డయింది.

# బంగారంపై రుణాలు.. కేంద్రం కొత్త నిబంధనలు.. వారికి వార్నింగ్



బంగారం తాకట్టు విషయంలో కేంద్రం తాజా హెచ్చరికలు చేసింది. కొందరు తమ అవసరం కోసం బ్యాంకులు, పాన్ షాపుల్లో తమ బంగారాన్ని తాకట్టు పెడుతుంటారు. అయితే, వారు తీసుకున్న మొత్తాన్ని తిరిగి చెల్లించలేని పక్షంలో ఆ బంగారాన్ని వేలం వేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదేశాలు కీలకంగా మారాయి.

గోల్డ్ లోన్ చెల్లించలేని కారణంగా బ్యాంకులు ఇష్టారీతిన ప్రజల సొమ్మును వేలం వేయడానికి వీల్లేదని కేంద్రం ప్రకటన చేసింది. బంగారం వేలం వేసే విషయంలో బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరించింది. ఈ మేరకు లోక్ సభలో ప్రకటన చేశారు.కమర్షియల్ బ్యాంకులు సామాన్యుల సొమ్మును వేలం వేసే పక్షంలో కచ్చితంగా ఆర్బీఐ నిబంధనలను పాటించి తీరాలనే రూల్స్ ఉన్నాయి. అయితే, కొందరు సాధారణ పాన్ షాపుల్లో తమ బంగారాన్ని తాకట్టు పెడుతుంటారు. అయితే వీరు ఎలాంటి రూల్స్ పాటించరు. కస్టమర్లకు గడువు ముగిసిన తర్వాత ఎలాంటి హెచ్చరికలు లేకుండా వారి బంగారాన్ని వేలం వేసేస్తుంటారు. ఇకపై ఎవరైనా ఇలా చేస్తున్నట్టు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హెచ్చరించారు.లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు ఒకేలాంటి నియమాలు పాటించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ బ్యాంకులు ఆర్బీఐ పరిధిలోకి రాకున్నప్పటికీ బిడ్డింగ్ విషయంలో వీరు కచ్చితంగా నియమాలు పాటించాల్సి ఉంటుంది. ఇలా కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారం వేలం వేసే ముందు వారికి నోటీసులు పంపించాల్సి ఉంటుంది.

ఆభరణాల సొమ్మును రుణ గ్రహీతలు తిరిగి చెల్లించడంలో విఫలమైతే బ్యాంకు లేదా ఎన్ ఎఫ్ బీసీ వేలానికి వెళ్లవలసి వస్తుంది. కానీ దానిని కస్టమర్ కు సరిగ్గా తెలియజేయాలి. ఈ ప్రక్రియలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. లేదంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ఆర్థిక శాఖ చర్యలు తీసుకుంటుంది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలు, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు ఈ విషయంలో ఒకే విధమైన నిబంధనలను పాటించాల్సి ఉంటుందని నిర్మలాసీతారామన్ గుర్తుచేశారు.

## వ్యాపారం

### ఆన్ లైన్ గేమింగ్ అంటే మీకు ఇష్టమా..? ఈ మానిటర్లను ట్రై చేయాల్సిందే..!




ఆధునిక కాలంలో ఆన్ లైన్ గేమ్ లకు ఎంతో ఆదరణ పెరిగింది. ఒత్తిడి నుంచి ఉపశమనం, కాలక్షేపం, సరదా కోసం చాలామంది ఆన్ లైన్ గేములు ఆడుతూ ఉంటారు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ వాటిని ఇష్టపడతారు. అయితే ఆన్ లైన్ గేమింగ్ ను ఆస్వాదించాలంటే, దానికి అనుగుణంగా ఉండే మానిటర్లు కావాలి. సాధారణంగా కంప్యూటర్లలో ఉండే మానిటర్లు గేమింగ్ కోసం పనికిరావు. ఈ నేపథ్యంలో పలు కంపెనీల గేమింగ్ మానిటర్లు మార్కెట్ లోకి విడుదల అయ్యాయి. అయితే అమెజాన్ లో అత్యంత తక్కువ ధరకే ఇవి అందుబాటులో లభిస్తున్నాయి. వాటి వివరాలు, ప్రత్యేకతలను తెలుసుకుందాం.గేమింగ్ కోసం నంబర్ వన్ మానిటర్ కావాలనుకునేవారు ఎల్ జీ అల్ట్రా గేర్ ఐపీఎస్ గేమింగ్ మానిటర్ ను ఎంపిక చేసుకోవచ్చు. 60.45 అంగుళాల స్క్రీన్, 3.94 కిలోల బరువు, 178 డిగ్రీల వీక్షణ కోణం, ఏఎండీ ఫ్రీసింక్ తో ఆకట్టుకుంటోంది. డిస్ ప్లే పోర్టు, హెచ్డీఎంఐ పోర్టు, హెడ్ ఫోన్ అవుట్ తో వివిధ పరికరాలను కనెక్ట్ చేసుకోవచ్చు. ఎర్గోనామిక్ స్టాండ్ తో మానిటర్ ఎత్తు, టిల్ట్, పివోట్ లను సద్దుబాటు చేసుకోవచ్చు. సుదీర్ఘ గేమింగ్ సెషన్లలో కూడా ఎలాంటి అవాంతరాలు ఉండవు. అమెజాన్ లో రూ.11,111కి ఈ మానిటర్ అందుబాటులో ఉంది.గేమింగ్ కోసం నంబర్ వన్ మానిటర్ కావాలనుకునేవారు ఎల్ జీ అల్ట్రా గేర్ ఐపీఎస్ గేమింగ్ మానిటర్ ను ఎంపిక చేసుకోవచ్చు. 60.45 అంగుళాల స్క్రీన్, 3.94 కిలోల బరువు, 178 డిగ్రీల వీక్షణ కోణం, ఏఎండీ ఫ్రీసింక్ తో ఆకట్టుకుంటోంది. డిస్ ప్లే పోర్టు, హెచ్డీఎంఐ పోర్టు, హెడ్ ఫోన్ అవుట్ తో వివిధ పరికరాలను కనెక్ట్ చేసుకోవచ్చు. ఎర్గోనామిక్ స్టాండ్ తో మానిటర్ ఎత్తు, టిల్ట్, పివోట్ లను సద్దుబాటు చేసుకోవచ్చు. సుదీర్ఘ గేమింగ్ సెషన్లలో కూడా ఎలాంటి అవాంతరాలు ఉండవు. అమెజాన్ లో రూ.11,111కి ఈ మానిటర్ అందుబాటులో ఉంది.గేమింగ్ ఎంతో ఉపయోగంగా ఉండే మానిటర్లలో అసర్ నిట్రో వీజీ271యూ ఎం3 ముందు వరుసలో ఉంటుంది. దీనిలోని 27 అంగుళాల స్క్రీన్ తో విజువల్ చాలా స్పష్టంగా ఉంటుంది. 0.5ఎంఎస్ ప్రతి స్పందన సమయం, హెచ్ డీఆర్ 10 మద్దతు, సినిమా నాణ్యత కలిగిన విజువల్స్, ఏఎండీ ఫ్రీసింగ్ టెక్నాలజీ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. 2హెచ్ డీఎంఐ పోర్టులు, ఒక డిస్ ప్లే పోర్టు, అంతర్నిర్మిత స్పీకర్లు, యాంటీ గ్లేర్ ఐపీఎస్ ప్యానెల్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. కేవలం 4.6 కేజీల బరువైన ఈ గేమింగ్ మానిటర్ ను అమెజాన్ లో రూ.14,998కి కొనుగోలు చేయవచ్చు.గేమింగ్ ఎంతో ఉపయోగంగా ఉండే మానిటర్లలో అసర్ నిట్రో వీజీ271యూ ఎం3 ముందు వరుసలో ఉంటుంది. దీనిలోని 27 అంగుళాల స్క్రీన్ తో విజువల్ చాలా స్పష్టంగా ఉంటుంది.

## క్రీడలు

### ఐపీఎల్ ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్‌కు భారీ ఎదురు దెబ్బ.. స్టార్ ప్లేయర్ ఔట్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రారంభానికి ఇంకా కొద్ది రోజుల సమయం మాత్రమే ఉంది. కానీ అంతకు ముందే టైటిల్ హాట్ ఫేవరెట్, మాజీ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ముంబై కీలక ప్లేయర్ ఒకరు ఐపీఎల్ సీజన్ 18 నుంచి తప్పుకున్నాడు.%ఈ ఏడాది ఐపీఎల్ మెగా వేలంలో ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు అల్లా గజన్‌ఫర్‌ను ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రూ.4.80 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే ఇప్పుడీ స్టార్ ప్లేయర్ ఐపీఎల్ 18 నుంచి తప్పుకున్నాడు. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో అల్లా గజన్‌ఫర్ ఎముక విరిగింది. ఈ గాయం కారణంగా రాబోయే 4 నెలలు ఆటకు దూరంగా ఉంటాడు. అందువల్ల, అల్లా గజన్‌ఫర్ రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లకు అందుబాటులో ఉండడం లేదు. ఇంతలో, అల్లా గజన్‌ఫర్ జట్టు నుంచి తప్పుకోవడంతో, ముంబై ఇండియన్స్ జట్టుకు ప్రత్యామ్నాయంగా విదేశీ ఆటగాడిని ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. ఇటీవల ముగిసిన దక్షిణాఫ్రికా టీ20 లీగ్ లేదా ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ప్రత్యేకంగా రాణించిన ఆటగాళ్లను ఎంపిక చేసుకునే అవకాశం ముంబై ఇండియన్స్‌కు ఉంది. అందువల్ల, ముంబై జట్టులోకి బలమైన ఆటగాడి ప్రవేశం కోసం మనం ఎదురు చూడవచ్చు

అల్లా గజన్‌ఫర్ ఇప్పటివరకు 19 %ట%20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 397 బంతులు వేసి 30 వికెట్లు పడగొట్టాడు. అది కూడా 6.12 సగటుతో. అందుకే ఈ ఏడాది ఐపీఎల్ మెగా వేలం ద్వారా ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఏకంగా రూ.4.80 కోట్లకు అమ్ముడుపోయింది. అయితే ఇంతలోనే గాయం నుంచి తప్పుకోవడంతో ముంబై టీమ్ కు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్టేనని చెప్పుకోవచ్చు.

ముంబై ఇండియన్స్ జట్టు: హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, నమన్ ధీరే, రాబిన్ మింజ్, కర్ణ్ శర్మ, దీపక్ చాహర్, రీస్ టోప్లీ, ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్, మిచెల్ సాంట్నర్, కర్ణ్ శర్మ, రాజ్వా శర్మ, సత్యనారాయణ రాజు, రాజ్ బావా, కృష్ణన్ శ్రీజిత్, అశ్వని కుమార్, బెవాన్ జాకబ్స్, అర్జున్ టెండూల్కర్, లిజ్ విలియమ్స్.

### లేటు వయసులో టీమిండియా తలుపు తట్టిన ప్లేయర్లు వీరే..



33 ఏళ్ల వరుణ్ చక్రవర్తి వన్డే క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన 2వ వన్డేలో మైదానంలోకి వచ్చిన వరుణ్ 10 ఓవర్లలో 54 పరుగులు ఇచ్చి 1 వికెట్ తీసుకున్నాడు. దీంతో, టీం ఇండియా తరఫున వన్డే అరంగేట్రం చేసిన రెండవ సీనియర్ ఆటగాడిగా నిలిచాడు.కటక్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి టీమ్ ఇండియా తరఫున వన్డే అరంగేట్రం చేశాడు. అది కూడా 33 ఏళ్ల వయసులో. దీనితో, అతను భారతదేశం తరపున వన్డే అరంగేట్రం చేసిన 2వ పెద్ద వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. వరుణ్ చక్రవర్తి 2021లో తన %ట%20 అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అతను ఇప్పటివరకు 18 టీ20 మ్యాచ్‌ల్లో కూడా కనిపించాడు. అయితే, ఆ మిస్టరీ స్పిన్నర్ కు భారత వన్డే జట్టులో అవకాశం దక్కలేదు. కానీ ఈసారి, ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో 14 వికెట్లు పడగొట్టడం ద్వారా వరుణుడు భారత వన్డే జట్టు తలుపు తట్టాడు. భారత వన్డే జట్టులో స్థానం సంపాదించుకున్న వరుణ్ చక్రవర్తి, కటక్‌లోని బారాబతి స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో మైదానంలోకి అడుగుపెట్టాడు. 33 సంవత్సరాల 164 రోజుల వయసులో టీం ఇండియా తరఫున వన్డేల్లో అరంగేట్రం చేసిన రెండవ పెద్ద వయస్కుడిగా వరుణ్ నిలిచాడు. భారతదేశం తరపున వన్డేల్లో అరంగేట్రం చేసిన అతి పెద్ద వయసు ఆటగాడు ఫరూఖ్ ఇంజనీర్. 36 ఏళ్ల ఫరూఖ్ ఇంజనీర్ 1974లో లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో తన వన్డే క్రికెట్ కెరీర్‌ను ప్రారంభించాడు. దీనితో, అతను భారతదేశం తరపున వన్డే క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అతి పెద్ద వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు.వన్డే క్రికెట్ చరిత్రలో అరంగేట్రం చేసిన అతి పెద్ద వయసు ఆటగాడిగా రికార్డు నెదర్లాండ్స్‌కు చెందిన నోలన్ ఎవాట్ క్లార్క్ పేరిట ఉంది. 1996లో న్యూజిలాండ్‌పై అరంగేట్రం చేయడం ద్వారా నోలన్ క్లార్క్ ఈ రికార్డును నెలకొల్పాడు. ప్రత్యేకత ఏమిటంటే అతను 47 సంవత్సరాల వయసులో వన్డే క్రికెట్ లోకి రంగ ప్రవేశం చేశాడు.

## శారీరక అవసరాలు, నీతి సూత్రాల మధ్య

# నలిగిపోతున్న ఆధునిక స్త్రీ కథ నాతి చరామి

స్త్రీ జీవితాలను, జీవన అనుభవాలను, అవసరాలను ప్రధాన అంశాలుగా తీసుకుని ఎన్నో సినిమాలు వచ్చాయి. కాని మన దేశంలో స్త్రీ శారీరిక అవసరాలను కండిషనింగ్ చేస్తున్న సమాజం గురించి సినిమా ద్వారా చర్చించడానికి ఆసక్తి చూపిన దర్శకులు చాలా కొద్దిమందే. కారణం, ఇది చాలా సున్నితమైన విషయం అవడం. ఈ విషయంపై స్త్రీ ఆలోచనలను నిజాయితీగా వ్యక్తీకరించేటప్పుడు ఏ మాత్రం చిన్న తప్పు జరిగినా ఆ పాత్ర ద్వారా స్త్రీ వ్యక్తిత్వమే మారిపోయి ఆమె కేవలం సెక్స్ మానియాక్‌గా ప్రేక్షకుల దృష్టిలో నిలిచిపోతుంది. కొన్ని సినిమాలు ఈ విషయాన్ని ప్రస్తావించినా, ఆ పాత్రలు ప్రేక్షకుల సానుభూతిని, అభిమానాన్ని సమాన స్థాయిలో సంపాదించలేకపోయాయి. సెక్స్ అనే విషయం పట్ల ముఖ్యంగా స్త్రీకి సంబంధించినప్పుడు అది ఒక అవసరంగా కాక బాధ్యతగా మాత్రమే అంగీకరించే సంస్కృతి మన సమాజంలో నాటుకుపోయింది. ఇదే సమాజం పురుషుని విషయంలో సెక్స్ ఒక అత్యవసరమైన విషయంగా అంగీకరిస్తుంది. అందుకే భార్య చనిపోయిన భర్తకు వెంటనే మరో వివాహం చేసుకునే అవకాశం కల్పించింది. భార్య సంసార సుఖానికి పనికి రాకపోతే ఆ భర్తకు మరో వివాహం చేసుకునే వెసలుబాటుని ఈ సమాజం ఇచ్చింది. వేశ్యా వ్యవ్యస్థను ఈ విషయంగానే సమాజం బతికించుకుంటూ వస్తుంది. పురుషుని జీవితంలో సెక్స్‌ను ఓ అతి పెద్ద అవసరంగా, సహజమైన ప్రక్రియగా భావించే సమాజం, అదే శారీరిక సుఖాన్ని స్త్రీ విషయానికి వస్తే ఓ భాధ్యతగా, నైతికతకు చిహ్నంగా ఉంచి ఆమెపై ఎన్నో అంక్షలను విధించింది. నైతికత అనే విషయాన్ని కాసేపు ప్రక్కన పెట్టి స్త్రీ విషయంలో కూడా ఇదే ఉదార భావాన్ని చూపే పరిస్థితులు సమాజంలో లేకపోవడం వెనుక ఉన్న రాజకీయం గురించి మాట్లాడుకోవలసిన అవసరం ఇప్పటికన్నా ఉంది. ఈ సంభాషణను ప్రస్తావించకుండా జెండర్ సెన్సిటివిటి గురించి పూర్తిగా చర్చించలేం. ఇది నిజంగా చాలా సున్నితంగానూ లోతుగాను చర్చించవలసిన విషయం. ఇది విచ్చలవడితనాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో చేయవలసిన చర్చ కాదు. స్త్రీ పరంగా ఎన్నో మానసిక సమస్యలు, రోగాలు, స్త్రీ స్వభావాలలోని మార్పుల గురించి అర్ధం చేసుకుని కొన్ని సంస్కరణలు దిశగా సమాజాన్ని నడిపించడానికి జరపవలసిన చర్చ. అప్పటికీ అణచబడిన శారీరిక అవసరాలు స్త్రీ మెదళ్ళపై పని చేసే విధానం, వారిలో ఎన్ని మానసిక రుగ్మతలకు కారణమవుతుందో ఫ్రాయిడ్ లాంటి మానసిక విశ్లేషకులు చెప్పే ప్రయత్నం చేసారు. చలం లాంటి రచయితలు తెలుగులో ఈ విషయం పై పెద్ద చర్చలనే లేవనెత్తారు. అయినా ఇటువంటి విషయాలపై గంభీరమైన చర్చలు మన సమాజంలో ఎప్పుడూ జరగవు. స్త్రీ శారీరక అవసరాలు, కోరికల విష యానికి వస్తే చాలా అసహ్యంగానూ, చులకనగానూ స్త్రీలను ప్రస్తావించే పురుషులే అధికం. ముఖ్యం గా ఈ విషయంగా స్త్రీని ఉప యోగిం చుకునే పరిస్థితులే సమాజంలో ఎక్కువగా ఉన్నాయి. కాని స్త్రీ అవసరాల పట్ల ఓ పాజిటీవ్ దృక్పథంతో చర్చ జరపాలనే ఉద్దేశంతో చాలా బోల్డ్ గానూ సున్నితంగానూ ఎక్కడా స్త్రీ వ్యక్తిత్వాన్ని కించ పరచకుండా, ఆమెను చులకన చేయకుండా కన్నడ భాషలో వచ్చిన సినిమా "నాతిచరామి"

2018 లో వచ్చిన ఈ సినిమాకు దర్శకత్వం వహించింది మన్సోరే. శృతి హరిరన్, సంచారి విజరు, శరణ్య, ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమాకు ఐదు జాతీయ పురస్కారాలు లభిం చాయి. గౌరీ అనే ఓ స్త్రీ భర్త ఆక్సిడేంట్ లో మరణిస్తాడు. ప్రేమించి వివాహం చేసుకున్న భర్త మరణం ఆమెను కృంగదీస్తుంది. ఆ భర్త జ్ఞాపకాలను ఆమె దూరం చేసుకోలేకపోతుంది. అతనికి సంబంధించిన ప్రతి చిన్న వస్తువును కూడా తన ఇంట్లో అదేస్థానంలో ఉంచి

అతనున్న ట్టుగానే

జీవిస్తూ ఉంటుంది. ప్రతి రోజూ అతని కిష్టమైన పూలను అతని ఫోటో దగ్గర పెట్టడం ఏ సందర్భంలోనూ ఆమె మరచిపోదు. అతని స్థానంలో మరెవ్వరినీ దగ్గరకు రానివ్వలేకపోతుంది. పోయిన భర్తపై ఆమె చూపే ఈ శ్రద్ధ వల్ల ఆమె జీవితంలో ముందుకు సాగలేకపోతుందని శ్రేయోభిలాషులు ఆమె గురించి అనుకుంటూ ఉంటారు.

గౌరి తల్లిదండ్రులు ఆమెకు మళ్ళీ వివాహం చేయాలనుకుం టారు. కాని ఆమెను వివాహం చేసుకోవాలనుకునే బంధువు ఆమె ఆర్ధిక స్టేటస్‌ను, ఉద్యోగాన్ని కోరుకుంటున్నాడని, గౌరికి అర్ధం అవుతుంది. అందుకే తాను వివాహం చేసుకోనని తల్లిదండ్రులతో చెబుతుంది. రెండో వివాహం విషయంలో స్త్రీ కుండే ఆప్షన్స్ ఎంత తక్కువో ఆమెకు తెలుసు. ఓ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ, అదే స్థాయి జీవితాన్ని, ఆలోచనలను పంచుకోగల వ్యక్తి స్త్రీకి రెండో భర్తగా రావడం సాధారణంగా చాలా మంది స్త్రీల జీవితాలలో జరగదు. వివాహం అనే బంధం కోసం తనకే మాత్రం సరిపోని వ్యక్తితో జీవించడానికి గౌరి సిద్ధపడదు. ఇక ఆమె ఉద్యోగం చేసే చోట ఆమె ఒంటరితనాన్ని ఉపయోగిం చుకుని ఆమెకు శారీరికంగా దగ్గరవ్వాలని చూసే వ్యక్తులు చాలా మంది ఉంటారు. తననో శరీరంగా మాత్రమే చూడాలనుకునే ఆ మగవారికి ఎదురు తిరిగి వారిలోని ద్వంద్వ బుద్ధిని బైటపెట్టి వారికి బుద్ధి చెపుతుంది గౌరి.


కాని ఆమె శరీరం తోడు కోరుకుంటూ ఉంటుంది. శరీరం కోరే కోరికల కారణంగా చాలా అలజడికి ఆమె గురవుతూ ఉంటుంది. తల్లిదండ్రులు చూపే వారిని వారి స్వార్ధాన్ని గ్రహిస్తూ పెండ్లి చేసుకుని జీవితంలోని ఆహ్వానించడానికి ఆమె సిద్ధంగా ఉండదు. అలా అని తన శరీరాన్ని ఆకలితో చూసే వ్యక్తులకు లొంగిపోవ డానికి ఆమె ఇష్టపడదు. కాని ఆమె శరీరం ఓ తోడు కోసం కలవరిస్తూ ఉంటుంది. ఈ బాధ తప్పించుకోవడానికి ఆమె స్నేహితులు ఆమెకో డేటింగ్ యాప్ చూపించి, దాని ద్వారా తన బాధ తీర్చుకొమ్మని చెబుతారు. గౌరి ఓ వ్యక్తిని ఆన్‌లైన్‌లో ఈ యాప్ ద్వారా పరిచయం చేసుకుని అతన్ని ఇంటికి ఆహ్వానిస్తుంది కూడా. కాని అలా వచ్చిన అతను గౌరి జీవిస్తున్న విధానాన్ని గమనించి ఆమె భర్తను ఇంతగా తన స్మృతులలో ఉంచుకుని మరో వ్యక్తిని కోరుకోవడం వెనుక సెక్స్ కన్నా మించిన మరో అవసరం ఉందని, తాను ఆమెకు ఆ కాసేపు కూడా భర్తగా మారలేనని చెప్పి వెళ్ళిపోతాడు.

శారీరిక కోరకలని నియంత్రించుకోలేని తన అశక్తత, భర్తను మరచిపోవడానికి ఇష్టపడని తన ప్రేమ వీటి మధ్య నలిగిపోతున్న గౌరి సైక్రియాటిస్టుని సంప్రదిస్తుంది. సమాజం నియంత్రించలేని అవసరాల మధ్య మనిషి నిత్యం పోరాడుతూనే ఉంటాడని అతనితో జరిపిన సంభాషణతో ఆమె అర్ధం చేసుకుంటుంది. తన అవసరాలు, సమాజం విధించే నైతిక సూత్రాల మధ్య సంయమనం కుదుర్చుకోవడం కోసం మనిషి చేసే కృషి ఎంత ఒత్తిడికి గురి చేస్తుదో అర్ధం అయిన తరువాత తాను ఈ ఒత్తిడిని, నీతికి కట్టుబడి ఉంటూ, తన స్వాతంత్ర్యం, ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఎలా జయించాలో ఆమెకు అర్ధం కాదు.

ఇదే సమయంలో ఆమెకు సురష్ అనే ఓ ఇంజనీర్‌తో పరిచయమవుతుంది. ఇతను వివాహితుడు. జీవితంలో పైకి రావాలని కలలుకనే ఓ సగటు మానవుడు. విధి లేని పరిస్థితులలో ఓ పల్లెటూరి పిల్లను వివాహం చేసుకున్నానని నిత్యం కుమిలిపోతూ సమాజంలో ఆర్ధికంగా, సామాజికంగా ఓ మెట్టు ఎదగాలని నిరంతరం అర్ధం కాని కోపంతో రగిలిపోతూ ఉంటాడు. సురేష్ భార్య, భర్త దగ్గర ప్రేమ దొరకక, భర్త తనను కనీసం మనిషిగా గుర్తించకపోవడంతో తీవ్రమైన ఒంటరితనంలో జీవిస్తూ ఉంటుంది. భార్య మనసు అర్ధం చేసుకోలేని సురేష్ ఆమెలోని నిరాశను గుర్తించక, తన జీవితంలోని చీకటికి ఆమే కారణం అని ఆమెపై కోపాన్ని చూపుతూ ఉంటాడు. తన అవసరాలు తీర్చుకోవడానికి ఆమెను ఓ వస్తువులా ఉపయోగించుకుంటూ ఉంటాడు.

కాని పరస్త్రీ పొందు కోసం జంతువులా సురేష్ ఆశపడక పోవడం గౌరిని ఆకర్షిస్తుంది. అతనిలోని ఆ మంచితనాన్ని ఆమె ఇష్టపడుతుంది. భార్య దగ్గర అతను ప్రదర్శించే కఠినత్వం బైట అతను చూపకపోవడం కారణంగా గౌరి సురేష్‌లో మరో మనిషిని చూస్తుంది. అతన్ని ఇష్టపడుతుంది. తన శారీరక కోరిక తీర్చమని నిసిగ్గుగా అడుగుతుంది. ఓ స్త్రీ దగ్గర నుంచి ఈ ప్రతిపాదన రావడంతో దిమ్మతిరిగుతాడు సురేష్. ఇలాంటి కోరికను మనసులో పెట్టుకుని స్నేహం ముసుగు వేసుకుని జీవించే మనుషులను అంగీకరించినట్లు తనను సురేష్ అంగీకరించలేక పోవడం వెనుక అతని హిపోక్రసిని గౌరి ఎత్తి చూపుతుంది. గౌరి ప్రస్తావన విని సురేష్ ఆమెకు దూరం అవుతాడు. కాని ఇద్దరికీ ఒకరి పట్ల మరొకరికి ఓ ఇష్టం, గౌరవం ఉంటాయి. గౌరితో పరిచయం అతనిలో ఎప్పుడో చనిపోయిన సున్నితత్వాన్ని, ప్రేమను బైటకు తీసుకువస్తే సురేష్ తో పరిచయం గౌరిలో తాను తన జీవితంలో గతం నుండి బైట పడాలనే అవసరాన్ని గుర్తించేలా చేస్తుంది. ఓ రాత్రి ఇద్దరూ కలిసి గడిపుతారు. గౌరితో ఓ రాత్రి గడిపడానికి ఆమె ఇంటికి వెళ్ళిన సురేష్, తన భార్యకీ గౌరికి ఉన్న ఒకే రకమైన ఇష్టాలను గుర్తిస్తాడు. గౌరి తన ఇంటిని అలంకరించుకునే తీరులోనే తన భార్య కూడా ఉండే ప్రయత్నం చేస్తుందని, కాని తాను చూపే నిర్లక్ష్యం చేసే అవమానాల వల్ల ఆమె అన్నిటిని వదులుకుని ఓ బండరాయిలా జీవిస్తుందని అతనికి అర్ధమవుతుంది. గౌరి భర్తను ప్రేమించినట్లే తన భార్య కూడా తనను ప్రేమిస్తుందని, ఆమెను అవమానించి తాను ఆమెను ప్రెమరాహిత్యంలోకి నెట్టి పడేస్తున్నానని అతనికి అర్ధం అవుతుంది. ఆ అనుభవం తరువాత అతను తిరిగి తన భార్యను చేరుకుంటాడు. తన కన్నీళ్ళతో ఆమె క్షమను సంపాదిస్తాడు. గౌరి తాను భర్త జ్ఞాపకాలను మదిలో దాచుకుని జీవితంలో ముందుకు సాగాలని నిర్ణయించుకుంటుంది. భర్త జ్ఞాపకాలు గతం అని, తన వర్తమానాన్ని, భవిష్యత్తును తాను నిర్మించు కోవడానికి కృషి చేయాలని అర్ధం చేసుకుని ఆ రకంగా జీవించడానికి సిద్ధపడుతుంది. గతించిన భర్తను ఓ జ్ఞాపకంగా మాత్రమే మిగుల్చుకోవడానికి సురేష్‌తో ఆమె పొందిన అనుభవం ఆమెని సిద్ధపరుస్తుంది. గౌరి, సురేష్‌ల కలయిక వారికి వారి వారి జీవితాలలో ముందుకు సాగడానికి సహాయపడుతుంది. ఈ సంబంధాన్ని వారు కొనసాగిస్తారని దర్శకులు చెప్పరు. కాని ఒక చోట ఇరుక్కుపోయిన వారి జీవితాలు ముందుకు సాగడానికి ఈ అనుభవం వారిని సిద్ధపరిచింది అన్న దిశగా సినిమాను ఆయన ముగించారు.

ఈ సినిమా ద్వారా దర్శకులు చర్చకు తీసుకువచ్చిన విషయాలను, ఏ మాత్రం ప్రెజిడీస్ లేకుండా గమనించవలసిన అవసరం ప్రేక్షకులది. స్త్రీకి శారీరిక అవసరాలు ఉంటాయి. అవి ఆమెను కలవర పెడుతూ ఉంటాయి. వాటిపై నియంత్రణ పురుషున్ని బాధించినట్లే స్త్రీని బాధిస్తూ ఉంటుంది అన్నది ప్రధానంగా పరిగణలోకి తీసుకోవలసిన విషయం. వివాహేతర సంబంధాలు గురించి చర్చించేటప్పుడు కొంత సున్నితంగా ఆలొచించ వలసిన అవసరం ఉంటుందనే విషయాన్ని అంగీకరించవలసిన అవసరం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా శారీరిక అవసరాల దిశగా నైతికత పేరుతో సమాజం స్త్రీ పైనే ఎంతో భారాన్ని ఉంచడం వెనుక రాజకీయాన్ని అర్ధం చేసుకునే క్రమంలో ఈ సినిమాను చూడాలి.



## ఇటెటు రమ్మంటే ఇల్లంత నాదే అన్నడట



కొందరి స్వభావాలు గమ్మతి ఉంటయి. మనమేదో సహాయం చేస్తాం అనుకుంటాం. పాపం ఆపదలో ఉన్నడు గదా అని ఏదైనా చేతనైన పని లేదా అవసరమైన రీతిగ ఆదుకుంటాం. దీనిని ఆసర చేసికొని తన పని తాను చేసుకోకుండా మన పనిలో వేలు పెడుతడు లేదా మనమీదనే ఆధిపత్యం చలాయిస్తడు. తనకు సహాయం చేసిన దానికి కృతజ్ఞతపూర్వకంగా కూడా ఉండకుండా ఇదంతా నాదే అట్ల కాదు ఇట్ల చేయాలి అని మనలో ఇన్వాల్వ్ అయ్యే వాళ్ళను 'ఇటెటు రమ్మంటే ఇల్లంత నాదే అన్నట్టు' వ్యవహరిస్తున్నడు అనే సామెత వాడతరు. ఒక్క సామెతతోనే ఎదుటి వాళ్ళ మనస్తత్వం పూర్తి చెప్తది. ఇట్లాంటోల్లను చూస్తే ఇంకెవ్వరికీ సహాయం చేయబుద్ధిగాని పరిస్థితి వస్తుంది. అంటే ఇట్ల అందరు ఉండరు. అక్కడక్కడ అందరికి తారపడుతరు. అట్లని ఎవరికి ఎవరం ఆపతి సంపతిల సహాయం చేసుకోకుండా ఉండలేదు కదా! ఇట్లాంటోల్లే మరికొందరు ఉంటరు. వాళ్ళు మనతోటే ఉంటరు మన సహకారంతోనే జీవనం కొనసాగిస్తరు. ఆఖరుకు మనకే ఎసరుపెట్టే పనులు చేస్తరు. ఇటువంటి వాళ్ళను 'తిన్నింటి వాసాలు లెక్కపెడుతడు' అని అంటరు. అంటే ఈ ఇంట్లనే అన్నం దింటడు. ఇంటి వాసాలు అంటే పైకప్పు అన్నట్టు పై కప్పులో ఎన్ని కట్టెలు ఉన్నయి ఎట్లా కన్నం వేయాలి అనే లెక్క చూస్తడు అనే అర్థంలో వాడుతరు. లేదా పై గూనకప్పు విప్పుకొని లోపలికి దునికి దొంగతనం చేసేవాళ్లు. అంటే ఆ ఇల్లు సంగతి సదరు దొంగకు పూర్తిగ తెలియ లేకుంటే కుదరదు. పగటిపూట రకరకాల వేశాలు వేసుకొని ఇంటి ముందట వాకిట్లో ఇంటి ఆవరణ చూస్తరు. అక్కడే ఆకలి అయితే అన్నం అడుక్కొని తింటరు. వచ్చిందే రాత్రి దొంగ తనంకు రెక్కి నిర్వహి స్తడు. అందుకే ఇటు వంటి వాళ్ల ను వీడు తిన్నింటి వాసాలు లెక్క పెడతడు అని వ్యవహరిస్తారు. ఇదే ఇల్లుకు సంబంధించి మరో సామెత 'ఇల్లు కాలి ఒకడు ఏడుస్తాంటే సుట్టకు అగ్గి కావాలన్నట్టు' అంటరు. సుట్టకు అగ్గి కోసం కాలిన ఇంట్లనే నిప్పులు ఏరుకుంటరు. ఇంక మరో విధంగా కూడా అంటరు. ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయి బాధలో ఇంటివాళ్లు ఏడుస్తుంటే ఇంకో ఆయన ఆ బాధలో పాలుపంచుకోకుండా అరే సుట్ట తాగేందుకు నిప్పులే దొరకతయి అని సంబరపడితే ఎట్లా ఉంటది. పూర్వం అగ్గిపెట్టెలు లేని కాలంలో చుట్టలు బీడీలు అంటుపెట్టుకునేందుకు ఎవరింటికైననా వెళ్ళి నిప్పులు తెచ్చుకునేది. ఏ సందర్భం సమయం లేకుండా తన స్వార్థమే చూసుకునేవాళ్ళను ఇల్లుకాలి ఒకడు ఏడుస్తుంటే... అంటరు.

# నీలి గోరింట...



రెక్కలు విపుకున్న కలల్ని
గుండె గూట్లో పొదవుకున్న ఆవేదనల సానువులని
ప్రేమ సంగీత శృతులని
బాధ్యతామయ గతుల్ని
ఒక్క కూర్పుతో మనకు అందించేందుకు తానై వస్తోంది
నేను నిగ్రహి
నేను సంగ్రహి
నేను ఆగ్రహి! అంటూ జరామరణ మాయలెరుగని
అక్షర లక్షతలు తీసుకుని వస్తోంది
ఓదార్పు నీలిమగా
మాధుర్య నీలిమగా
జోల పాట నీలిమగా
వేట పదును నీలిమగా
మెరుపు వర్ణ నీలిమగా
ఊరట పాదుల నీలిమగా
దారిదీప నీలిమగా
వినమ్ర వినుత నీలిమగా
నలుబది కవితల కదంబ హారముగా తాను వస్తోంది

ఎందుకిలా ఊరిస్తావని అడుగుతున్నారా!? ఎందుకింత ఉపోద్ఘాతాన్ని కురిపిస్తున్నావని ఆశ్చర్యపోతున్నారా!?

పిండాన్ని గర్భస్తం గానే విచ్ఛిన్నం చేసిన ఓ అతివ భావోద్వేగ దుఃఖంలో దేశాన్ని మునిగి చచ్చిపొమ్మనే ఆ నిర్భయ గుండెను ఇలానే కదా తలచుకోవాలి, బతకడానికి కూడా కాస్త మరణం కావాలనీ, ఎవరి అభిజాత్యాలు, అహంకారాలు, ఆధిపత్యాలు ఏ ఒక్కరి సొంతానికో కాకూడదంటూ, ప్రేమ నిప్పులా వ్యాపించాలనే పరివ్యాప్త ఆలోచనను ఇలాగే కదా స్వాగతించాలి.

"మాఖీ పిల్లా"
కాషాయ కర్కశత్వానికి
బలైపోతున్నజిజి
నీ కథ విన్నాక
నన్ను కాస్త కాస్త
నీలోకి ఒంపుకున్నాక
నా తనువంతా కన్నీటి
సముద్రమయ్యాకజిజి

అనే సహానుభూత సమాహారాన్ని ఇలా వేవేల వెలుగుల మధ్యకు రప్పించాలి, చీకటి మిగిల్చిన గాయాల్ని బహిర్గత పరచి అనుయాయపు రోజుల్లోకి పయనింపచేయాలి. అమరత్వ సిద్ధికి తనను తాను వికసింప చేసుకున్న పుష్ప విలాప సౌందర్యాన్ని ఇలానే కదా వీక్షించాలి.

అవును ఈ ఆగ్రహి అనేక భావోద్వేగాల, రసోద్వేగాల సమాహారిణి, నిత్య నూతన వేదనల ప్రవర, పాత బడని అతివల మనో వ్యధల జ్వలన అందుకే
పుట్టుకతోనే ఓ ఆయుధం కావాలని
అది అచ్చోసిన ఆంబోతు నైజాలను హతమార్చాలని మనసా వాచా కర్మణా కవనమై కన్నీరొలికిస్తింది , దుఃఖానికే దుఃఖం ముంచుకొచ్చేలా చేసిన కనిపించని శత్రువుని కడతేర్చేదెలా? అంటూ గుబులు వాకిట వాడిన పువ్వై విలపిస్తుంది.
వై మీ టూ అంటూ నూరొక్క నారీ లోకం కోసం గొంతు పగిలే పొలికేక పెడుతుంది.
ఏ స్త్రీ చరిత్ర చూసినా
ఏమున్నది గర్వకారణం
స్త్రీ జాతి చరిత్ర సమస్తం
పురుష పీడన పరాయణత్వం
అంటూ మూడంకెలు వేసుకు కూర్చున్న మూఢత్వ ముసుగును తెరచి చూపిస్తుంది.

యుద్ధపు రంకెలను ఎంత ఒడుపుగా తిప్పికొట్టిందో అంతే లాలనతో నువ్వూ నేనుల బంధాన్ని పరిమళింపచేయడం ఈ కవయిత్రి కలానికున్న బలం. బ్రాహణత్వ మేలి ముసుగు వేసుకుని విర్ర వీగుతున్న మనువాద మనుషులు అనే నానుడిలో నలిగి, బండ బారిన గుండెతో , కన్నీరుని కారడం కూడా నేరమని నసిగే సమసమాజం మీద విరక్తితో ఉన్న ఓ సదరు మహిళ, సగటు అబల వినిపించిన ఈ రాగాలాపనల నిండా ఎన్ని జగాల చరిత్రలు పునరావృతం అవుతున్నాయో, అన్నిటికి అన్నీ ఆలోచనల లావాలు వెదజల్లుతున్నాయి. ఆమెకు అందరూ ఒకటే అని, ఆమెలందరూ ఒకటే నని ఎప్పటికీ గుర్తుంచుకునే కొన్ని శబ్దాలు ఈ కవితల నిండా ప్రవహిస్తున్నాయి.

అమ్మ, ప్రేమ
నాన్న, నమ్మకం
అతడు, ఆమె
అబ్బాయిని బెగొచ్చేయమనే ఆమె బెంగ
వర్షాన్ని, వర్ష వర్ణాలను కలబోసిన మెరుపు
అన్నీ ఈ ఆగ్రహి తొలి సంతకంలో మిలమిలా మెరిసే అక్షర రవ్వలై చక్కగా కుదురుకున్నాయి, అర్ధ నిమీల హృదయాలపై మెత్తగా వాలుతున్నాయి. అన్నీ నేనే చెప్పేస్తే మీరెలా ఆస్వాదిస్తారో నాకు ఎలా తెలిసేది...

అందుకే కళ్ళల్లో ఆనందపు వత్తులు వేసుకుని ఈ 26 న ఎదురెళ్ళంది , అవ్యాజ్య ప్రేమ ఆలింగనాల నడుమ ఈ నీలిమను గుండెలకు హత్తుకోండి..